PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 303 | విజయవాడ, గురువారం 5 జూన్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 5 June 2025 | Rs



అభిమాన క్రికెటర్లను చూడ్డానికి చిన్నస్వామి స్టేడియం వద్దకు తరలివచ్చిన జనసందోహం

మోడీ సర్కారు బాటలో... కార్పొరేట్ల సేవలో...

కార్మిక హక్కులపై వేటు

పలు చట్టాలను సవరించిన రాష్ట్ర ప్రభుత్వం



మంత్రివర్గ సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

- పనిగంటల పెంపు...
- విరామం కోసం గంట అదనపు పని
- సాధికారిత పేరిట మహిళలపై నైట్ డ్యూటీ భారం
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కార్మిక హక్కులపై దాడి చేస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు బాటలో రాష్ట్రప్రభుత్వం నడిచింది. కార్మికలోకంపై పెనుదాడి చేసింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తూ కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న హక్కులను ఒక్కసారిగా దిగమింగింది. తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర ప్రజలు అధికారం కట్టబెట్టి (ఎన్నికల ఫలితాలు వెలువడి) జూన్ 4వ తేదికి సంవత్సరం అయింది. ఏడాది తరువాత సరిగ్గా అదేరోజు రాష్ట్రంలోని కార్మికుల ఆరోగ్యాన్ని, ఆనందాన్ని కబళించి, వారి మూలుగులను మరింతగా పీల్చి పిప్పి చేసే నిర్ణయాలను రాష్ట్ర మంత్రివర్గం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో కార్మికుల పని గంటలను పెంచారు. ఎనిమిది గంటల పనిదినం ఆచరణలో ఎప్పుడో తొమ్మిది గంటలకు చేరుకోగా, తాజా మంత్రివర్గ సమావేశంలో దానిని పది గంటలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కార్మికులకు ప్రతి 5 పని గంటలకు అరగంట విరామం ఉండగా, ఇప్పుడు ఆ కాసింత విశ్రాంతి కోసం మరో గంట అదనంగా రెక్కలు ముక్కలు చేసుకోవాలని రాష్ట్రప్రభుత్వం కార్మికలోకాన్ని ఆదేశించింది. ఈ నిర్ణయం ప్రకారం అరగంట విశ్రాంతి కోసం ఆరుగంటలు కార్మికులు ఇక నుండి పనిచేయాల్సి వస్తుంది. గతంలో క్వార్టర్‌కు 50 నుంచి 75 గంటలకు ఓవర్ టైమ్ (ఒటి)కి అవకాశం ఉండగా, తాజాగా దానిని 144 గంటలు వరకూ పెంచారు. వాస్తవానికి ఓవర్‌టైమ్ అన్నది కార్మికుల ఇష్ట ప్రకారం చేయాల్సిన అదనపు పని! ఆచరణలో అది యాజామాన్యాల ఇష్టంగా, కార్మికుల పాలిట నిర్బంధంగా ఎప్పుడో మారింది. తాజా నిర్ణయంతో ఓటి భారం కార్మికులపై మరింత పెరగనుంది. మహిళలకు కూడా నైట్‌షిఫ్ట్‌ల భారాన్ని తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మహిళల చేత నైట్ డ్యూటీ చేయించడానికి వీలుగా సిసి కెమెరాలు, లైట్లు, సెక్యూరిటీ వంటి సౌకర్యాలను కల్పించాలని మంత్రివర్గం కార్పొరేట్లకు సూచించింది. అయితే, పిల్లలు ఉండే మహిళలకు ఎటువంటి ఏర్పాట్లు చేస్తారన్నది చెప్పలేదు. రాత్రి పూట పని మహిళలకు తప్పనిసరా.. లేక వారి ఇష్టప్రకారం అనుమతిస్తారా అన్న విషయంలో కూడా ఎటువంటి స్పష్టతను మంత్రివర్గం ఇవ్వలేదు. మహిళా సాధికారతతో ముడిపెట్టి ఈ నైట్‌డ్యూటీ నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రకటించడం గమనార్హం. మంత్రివర్గ సమావేశం నిర్ణయాలను మీడియాకు వివరించిన సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఈ నిర్ణయాలు అమలు చేయడానికి వీలుగా పరిశ్రమల చట్టం (1948)లోని 54, 55, 56, 59, 64, 65, 66 సెక్షన్లలోని కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు, బీమా వైద్య సేవల శాఖ ప్రతిపాదించిన నిబంధనలను, ఎపి షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం (1988)లోని 9, 10, 16, 17, 73 సెక్షన్లలోని కొన్ని నిబంధనలను సవరించాలన్న ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా సవరణలు చేసినట్లు తెలిపారు. పారిశ్రామిక రంగంలో లింగ వివక్ష లేకుండా చేయడం కోసం, సాధికారతలో భాగంగా మహిళలకు నైట్‌డ్యూటీ నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెప్పారు.

17 మంది యావజ్జీవ ఖైదీల విడుదల

- రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

5

బెంగళూరులో ఘోరం



చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట

- 11మంది మృతి, 47మందికి గాయాలు
- విషాదంగా మారిన ఆర్‌సిబి విజయోత్సవ సభ
- మెజిస్టీరియల్ విచారణకు సిఎం ఆదేశం
- ఇది ఊహించలేదు : సిద్ధరామయ్య
- మోడీ, రాహుల్ సహా పలువురి దిగ్భ్రాంతి

బెంగళూరు : విజయోత్సవ సభ పెను విషాదంగా మారింది. 18ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ మంగళవారం జరిగిన ఐపిఎల్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) విజయం సాధించిన నేపథ్యంలో ఆ బృందాన్ని సన్మానించడానికి బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి వచ్చే అభిమాన ఆటగాళ్లను చూసేందుకు వేలాదిగా ప్రజలు స్టేడియానికి పోటెత్తారు. స్టేడియం గేట్లు తెరవగానే ఒక్కసారిగా లోపలకు వెళ్లడానికి ప్రయత్నించడంతో తోపులాట మొదలైంది. ప్రజలను అదుపు చేయడానికి పోలీసులు లాఠీఛార్జి చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇది తొక్కిసలాటకు దారి తీసింది. ఈ విషాద ఘటనలో ఆరేళ్ల బాలికతో సహా 11మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 47మంది గాయపడ్డారు. తొక్కిసలాట జరిగిన ప్రాంతం వద్ద హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. చెప్పులు చెల్లాచెదురుగా పడివున్నాయి. తొలుత విధాన సౌధలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ క్రీడాకారుల బృందాన్ని సన్మానించారు. అక్కడ నుండి వారు స్టేడియంకు రావాల్సి వుంది. ఈలోగా ఈ విషాదం సంభవించింది. తొక్కిసలాట కారణంగా క్రీడాకారుల సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. స్టేడియంవైపు వెళ్లే మెట్రోలు, ఇతర వాహనాలను కూడా ఆపేశారు.

ఊహించని ఘటన : సిఎం సిద్ధరామయ్య

రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా

ఇంతటి విజయోత్సవ సమయంలో ఇలాంటి విషాదాన్ని అసలు ఊహించలేదని సిఎం సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. విధానసౌధ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించారు., ప్రధాన మంత్రి మోడీతో పాటు ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తదితరులు పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- ఆగస్టు 12 వరకు సభా కార్యకలాపాలు
- షెడ్యూల్ ప్రకటించిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

7

2027 మార్చి 1కి జనగణన, కులగణన పూర్తి

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రకటన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

2027 మార్చి 1 నాటికి దేశంలో జనగణన, కులగణన పూర్తవుతుందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. ఇది దేశంలోనే మొట్టమొదటి డిజిటల్ జనాభా గణన, కులాల గణనను కూడా చేర్చిన మొదటి జనాభా గణన అవుతుంది. జనాభా గణన ఫిబ్రవరి 28, 2027 నాటికి రెండు దశల్లో నిర్వహించబడుతుంది. మార్చి 1, 2027న ఉదయం 12 గంటల వరకు ఈ గణనకు సమయం ఉంటుంది. ఈ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుందో ప్రభుత్వం స్పష్టంగా తెలియజేయలేదు. 2026 అక్టోబర్ ఒకటి నుంచి తొలి దశ ప్రారంభం కావచ్చునని పేర్కొంది. ఈ దశలో జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో నిర్వహించే అవకాశం ఉంది. మంచు ప్రభావం ఉన్న ఈ ప్రాంతంలో తొలుత ఈ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన అధికారిక గెజిట్‌ను ఈ నెల 16న కేంద్రం విడుదల చేసే అవకాశం ఉందని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ జనాభా గణనను లోక్‌సభ నియోజకవర్గాలను తిరిగి లెక్కించడానికి ప్రాతిపదికగా ఉపయోగించవచ్చు. తదుపరి సార్వత్రిక ఎన్నికలు 2029లో జరగనున్నాయి.

దేశంలో చివరి జనాభా గణన 2011లో జరిగింది. 2021లో జనగణన నిర్వహించాల్సి ఉండగా, నిరవధికంగా వాయిదాపడుతూ వస్తోంది. తొలుత కోవిడ్ కారణంగా కేంద్రం వాయిదా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 30న కేంద్ర మంత్రివర్గం తదుపరి జనాభా గణనలో భాగంగా కుల గణనను చేర్చాలని నిర్ణయించింది.

పొలాలకు వెళ్లే దారి మూసివేత

- సోలార్ గ్రీన్‌కో కంపెనీ పనులను అడ్డుకున్న రైతులు
- రెవెన్యూ అధికారుల హామీతో తాత్కాలికంగా ఆందోళన విరమణ

6

అంగన్‌వాడీలకు ఇండక్షన్ స్టౌలు

- తొలి దశలో నేడు 11,400 మందికి



(ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీలకు ఎనర్జీ ఎఫిషియంట్ ఇండక్షన్ స్టౌలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించనున్నాయి. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల జాయింట్ వెంచర్ ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఇఇఎస్‌ఎల్) సహకారంతో అమలు చేయనుంది. రాష్ట్రంలో తొలిదశలో 11,400 అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ స్టవ్‌లను పంపిణీ చేయనున్నారు. మహిళా, స్త్రీ, శిశు గిరిజన సంక్షేమశాఖల మంత్రి జి సంధ్యారాణి ఈ కార్యక్రమాన్ని విజయవాడలో ప్రారంభించనున్నారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఇఇ), ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఇఇఎస్‌ఎల్) నేతృత్వంలోని జాతీయ సమర్థవంతమైన వంట కార్యక్రమం (ఎన్‌ఇసిపి)తో కలిసి నిర్వహించనున్నాయి.



బ్రిటన్ సుప్రీం కోర్టు రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న సిజెఐ గవాయ్

న్యాయమూర్తుల అవినీతి, దుష్ప్రవర్తన వ్యవస్థపై

విశ్వాసానికి ఎదురుదెబ్బ

రిటైర్‌మెంట్ అనంతర పదవులతో నైతిక సమస్యలు

బ్రిటన్ సుప్రీం కోర్టు రౌండ్ టేబుల్ సమావేశంలో సిజెఐ గవాయ్

న్యూఢిల్లీ : న్యాయ వ్యవస్థలో అవినీతి, తప్పుడు ప్రవర్తన వంటి సంఘటనలు ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని భారత ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. మొత్తంగా వ్యవస్థ సమగ్రతపై నమ్మకం తుడిచిపెట్టుకుపోతుందని అన్నారు. "న్యాయ చట్టబద్ధతను, ప్రజా విశ్వాసాన్ని పరిరక్షించడం" అనే అంశంపై బ్రిటన్ సుప్రీం కోర్టులో బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగించారు. అవినీతికి పాల్పడిన, తప్పుడు రీతిలో వ్యవహరించిన సంఘటనలు వెలుగులోకి వచ్చినపుడు వాటిని పరిష్కరించడానికి సుప్రీం కోర్టు తక్షణమే సముచితమైన చర్యలు తీసుకుందని చెప్పారు. "పైగా, ప్రతీ వ్యవస్థ, ఎంత పటిష్టంగా వున్నా, వృత్తిపరమైన దుష్ప్రవర్తనకు లోనవుతూ వుంటుంది. న్యాయ వ్యవస్థలో కూడా అవినీతి, దుష్ప్రవర్తన వంటి సంఘటనలు చోటుచేసుకోవడం విచారకరం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కావడం వల్ల అనివార్యంగా ప్రజల విశ్వాసంపై ప్రతికూల ప్రభావం వుంటుంది. మొత్తంగా వ్యవస్థ సమగ్రతపై నమ్మకం తుడిచిపెట్టుకుపోతుంది. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ఎంత త్వరగా, నిర్ణయాత్మకంగా, పారదర్శకంగా చర్యలు తీసుకుంటామన్న దానిపై ఈ నమ్మకాన్ని తిరిగి నిలబెట్టుకునే ప్రక్రియ ఆధారపడి వుంటుంది. భారత్‌లో ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వచ్చినప్పుడు, సుప్రీంకోర్టు తక్షణమే రంగంలోకి దిగి సముచితమైన చర్యలు తీసుకుంది." అని గవాయ్ పేర్కొన్నారు. ఢిల్లీలోని అధికార నివాసంలో పెద్ద మొత్తంలో నగదు బయటపడిన తర్వాత అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో సిజెఐ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ప్రజాస్వామ్యంలో, న్యాయవ్యవస్థ అంటే కేవలం న్యాయాన్ని అందించడమే కాదు, సత్యానికి అధికారాన్ని కట్టబెట్టే సంస్థగా కూడా చూడాల్సి వుందన్నారు. జ్యుడీషియల్ చట్టబద్ధత, ప్రజా విశ్వాసం ఈ రెండు అంశాలు ఒకదానితో ఒకటి ముడిపడి వున్నాయని గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ చట్టబద్ధత, ప్రజా విశ్వాసం కేవలం ఆదేశాల ద్వారా రావని, న్యాయస్థానాలు సంపాదించుకునే విశ్వసనీయత ద్వారా వస్తాయని చెప్పారు. ఈ నమ్మకం క్రమంగా క్షీణించే పరిస్థితి తలెత్తినప్పుడు న్యాయ వ్యవస్థ పోషించే రాజ్యాంగబద్ధమైన పాత్ర బలహీనపడే ముప్పు కూడా పొంచి వుంటుందని గవాయ్ పేర్కొన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం ఈ రెండూ ప్రజాస్వామ్య గుణాలని ఆయన వ్యాఖ్యానించారు.

న్యాయమూర్తులు పదవీ విరమణ చేసిన తర్వాత చేపట్టే పోస్టులు, వాటిని నిర్వహించే సమయం ఈ రెండింటివల్ల న్యాయ వ్యవస్థ సమగ్రత పట్ల ప్రజలకు గల విశ్వాసానికి విఘాతం కలుగుతుందని అన్నారు. భవిష్యత్తులో మిగతా 7లో

నేడు ఎడ్‌సెట్

- అమలులో ఒక్క నిమిషం నిబంధన
- ఎడ్‌సెట్ కన్వీనర్ ఆచార్య ఎవివిఎస్ స్వామి

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరం బిఇడి కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎపి ఎడ్‌సెట్-2025 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పర్యావరణ విభాగం ప్రొఫెసర్, ఎపి ఎడ్‌సెట్-2025 కన్వీనర్ ఆచార్య ఎవివిఎస్ స్వామి బుధవారం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 87 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల మధ్య పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థులు తమకు కేటాయించిన సెంటర్‌లో మధ్యాహ్నం 12.30 నుండి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించటం జరుగుతుందని, ఒక నిమిషం నిబంధన అమలులో ఉంటుందని వివరించారు. హాల్‌టికెట్‌తో పాటు, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, పాస్‌పోర్టు, ఓటర్ ఐడెంటికార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఏదైనా ప్రభుత్వ గుర్తింపుకార్డు, బ్లూ లేదా బ్లాక్ పెన్ తమ వెంట కలిగి ఉండాలన్నారు. ఎపి ఎడ్‌సెట్‌ను అత్యంత సమర్థవంతంగా నిర్వహించడానికి పలు విశ్వవిద్యాలయాలకు చెందిన సీనియర్ అధ్యాపకులను కో ఆర్డినేటర్లుగా నియమించినట్లు తెలిపారు.

వైసిపి ఆధ్వర్యాన వెన్నుపోటు దినం

- గుంటూరులో అంబటి అడ్డగింత
- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గృహనిర్బంధం
- చీపురుపల్లిలో వడదెబ్బతో బొత్సకు అస్వస్థత



చీపురుపల్లిలో అస్వస్థతకు గురైన బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి- యంత్రాంగం

టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చనందుకు నిరసనగా వెన్నుపోటు దినం పేరుతో వైపిపి ఆధ్వర్యాన బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలు, ధర్నాలతో రాష్ట్రం హోరెత్తింది. వైసిపి మాజీ మంత్రులు, మాజీ ఎంఎల్‌ఎలు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కలెక్టరేట్ వద్ద ధర్నాకు వెళ్తుండగా పట్టాభిపురం సిఐ వెంకటేశ్వర్లు అడ్డుకున్నారు. దీంతో, ఇరువురి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వావాదం జరిగింది. 'నువ్వేం చేస్తావంటే... నువ్వే చేస్తావ్' అంటూ ఇద్దరూ సవాళ్లు విసురుకున్నారు. 'మర్యాదగా మాట్లాడు. నువ్వే మర్యాదగా మాట్లాడు' అంటూ ఒకరినొకరు ఏకవచన పద ప్రయోగంతో వాగ్వాదానికి దిగారు. అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో అంబటి మాట్లాడారు.

విజయనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. తొలుత ర్యాలీ పాల్గొన్న ఆయన అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోయారు. మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్, స్థానిక నాయకులు వెంటనే ఆయనను కారులో బొత్స క్యాంపు కార్యాలయానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం విశాఖ తరలించారు. మండుటెండలో సుమారు కిలోమీటరున్నర దూరం నడిచి వెళ్లడంతో వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురయ్యారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని స్థానిక నాయకులు తెలిపారు. శాంతిభద్రతల నేపథ్యంలో యాడికికి వెళ్లేందంటూ పోలీసులు మిగతా 7లో

9న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ : సిఐడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని నేర పరిశోధన విభాగం (సిఐడి) కార్యాలయంలోని 28 హోంగార్డులు (వాలంటరీ సర్వీస్), కేటగిరి-బి టెక్నికల్, ఇతర ట్రేడ్‌లకు సంబంధించిన అభ్యర్థులకు ఈ నెల 9న శారీరక కొలతలు తీసుకోవడంతోపాటు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని డిజిపి (సిఐడి) కార్యాలయం పేర్కొంది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నోటిఫికేషన్ విడుదల కాగానే 12,569 దరఖాస్తులు అందగా, ప్రాథమిక పరిశీలనలో 7,684 దరఖాస్తులు తదుపరి స్థాయి పరీక్షలకు అర్హులుగా గుర్తించారు. ఆయా అభ్యర్థులు ఈ నెల 9న జరగనున్న సర్టిఫికెట్ల వెరిఫికేషన్, శారీరక కొలతల పరీక్షలకు హాజరుకావాలని సిఐడి విభాగం పేర్కొంది. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 9న ఉదయం 6 గంటలకు గుంటూరు జిల్లా, మంగళగిరి 6వ బెటాలియన్, ఎపిఎస్‌పి పెరేడ్ గ్రౌండ్‌లో హాజరుకావాలని తెలిపారు. ఇందుకు సంబంధించిన అదనపు సమాచారం https//cid.appolice.gov.inలో అందుబాటులో ఉందన్నారు.

ఆగస్టు 15 కల్లా

15 లక్షల బంగారు కుటుంబాలు దత్తత

- రాజధాని భూ సేకరణ పి-4కు కేస్ స్టడీ
- సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జీరో పావర్టీ పి-4 లక్ష్యంలో భాగంగా ఈ ఏడాది ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా చూడాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. ఇందుకు అవసరమైన మార్గదర్శి రిజిస్ట్రేషన్, దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఉండవల్లిలో బుధవారం అధికారులతో సిఎం జీరో పావర్టీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు ఆర్థిక సంస్కరణల తర్వాత చేపట్టిన పిపిపి విధానానికి కొనసాగింపుగానే నేడు పి-4 విధానం తీసుకొచ్చామన్నారు. స్మార్ట్ ఎపి ఫౌండేషన్‌ను స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్‌గా మార్చాలని నిర్దేశించారు. రాజధాని నిర్మాణంలో 29 వేల మంది రైతులను భాగస్వాములు చేయడం ద్వారా వారికి సంపద సృష్టి జరిగేలా చేశామన్నారు. రాజధాని భూ సేకరణ పి-4కు కేస్ స్టడీగా సిఎం అభివర్ణించారు. ఇదే స్ఫూర్తితో



బంగారు కుటుంబాన్ని మార్గదర్శులు దత్తత తీసుకుని వారి ఉన్నతికి కృషి చేసేలా చూడాలన్నారు. ప్రతి 10 రోజులకోసారి పి-4 పురోగతిని సమీక్షిస్తానని సిఎం పేర్కొన్నారు.

మరోవైపు అధికారులు రూపొందించిన పి-4 లోగో డిజైన్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. పి-4 కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించేందుకు మిలాప్, ప్రాజెక్ట్ డీప్, రంగ్‌దే, బార్గో వంటి సంస్థలు భాగస్వాములుగా ముందుకొచ్చినట్లు సిఎం తెలిపారు. రాష్ట్రంలో 19,15,771 బంగారు కుటుంబాలుగా నమోదు కాగా, వీరిలో ఇప్పటి వరకు 70,272 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని వివరించారు. వీరిలో అత్యధికంగా 26,340 బిసి కుటుంబాలు, 14,024 ఎస్‌సి కుటుంబాలు, 13,115 ఎస్‌టి కుటుంబాలు ఉన్నాయని సిఎం పేర్కొన్నారు.

ప్రజా సేవకు గొప్ప అవకాశం

- సిఎం చంద్రబాబు
- తప్పులు చేసినవారింకా బయటేనా..?
- మంత్రివర్గ భేటీలో మంత్రుల అసహనం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రజలకు సేవ చేసేందుకు వారు గొప్ప అవకాశాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం సహచర మంత్రులతో ఆయన ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. అలాగే రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పాలన, మంత్రుల వ్యవహారశైలి వంటివి చర్చకు వచ్చినట్లు తెలిసింది. మంత్రులు కూడా ప్రతిపక్ష విధానాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు, ఉచిత విద్యుత్, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ వంటి వాటిని వివరిస్తూ రైతుల ముఖాలు ఆనందంతో వెలిగిపోతున్నాయని సిఎం వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, ఇవి ప్రజల భాగస్వామ్యంతోనే సాధించామని ఆయన వివరించారు.

ప్రమాదకర రాజకీయాలు

రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని పలువురు మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఒక నేరస్తుడిని కలవాలంటే రాజకీయ నాయకులు భయపడేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయి నేరస్తులనే అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. నేరస్తులకు తాము అండగా ఉంటామని నేరుగానే సందేశమిస్తున్నారని ముఖ్యమంత్రి కూడా వ్యాఖ్యానించినట్లు తెలిసింది. గత ప్రభుత్వంలో తప్పులు చేసిన వారు ఇప్పుడు కూడా బాహాటంగానే తిరుగుతుండడం ఆందోళనకరమేనని పేర్కొన్నారు. ఏ తప్పూ చేయని టిడిపి నాయకులను గత ప్రభుత్వం జైలుకు పంపించి, ఇప్పుడు తప్పుచేసిన ఆ పార్టీ నేతలు బయట తిరుగుతున్నారన్న చర్చ జరిగింది. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ.. నేరం చేసిన వారు శిక్షణ నుంచి తప్పించుకోలేరని, అయితే గత ప్రభుత్వ మాదిరి మనం ప్రతిపక్ష నేతలను అన్యాయంగా వేధించడం లేదని వ్యాఖ్యానించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుగుతోందని, నేరం రుజువైతే మాత్రం ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ తేడాను ప్రజలకు కూడా వివరించాలని ఆయన మంత్రులకు సూచించారు.

మంత్రులు మెరుగుపడాలి

జనం తీర్పు వచ్చి ఏడాదైన సందర్భంగా పాలనపై చంద్రబాబు స్పందించారు. ఇప్పటి వరకు మెరుగైన పాలన అందించామని వ్యాఖ్యానించారు. అయితే కొంతమంది మంత్రులు తమ పనితీరును ఇంకా మెరుగుపరచుకోవాలని హితవు పలికినట్లు తెలిసింది. ఆయా శాఖల పనితీరును మెరుగుపరచుకుని, ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు.

సమ్మె విరమిస్తున్నాం

- ఉపాధి, హక్కుల రక్షణకు ఆందోళన కొనసాగుతుంది
- విశాఖ ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం అక్రమంగా తొలగించిన 2500 మంది కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, భవిష్యత్తులో ఏ ఒక్కరినీ తొలగించరాదని డిమాండ్ చేస్తూ వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో గత నెల 20 నుంచి చేపట్టిన నిరవధిక సమ్మెను విరమిస్తున్నట్టు విశాఖ ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు వెల్లడించారు. ఉపాధి, హక్కుల రక్షణకు ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఐఎన్‌టియుసి) నాయకులు పి.నగేష్, కాంట్రాక్టు కార్మికుల సంఘం (హెచ్‌ఎంఎస్) నాయకులు సత్యారావు, నిర్వాసితుల కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఉమ్మడి అప్పారావు మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ రివైవల్ కోసమంటూ రూ.11,440 కోట్ల ప్యాకేజీని కేంద్రం ప్రకటించడంతో సమస్యలు పరిష్కారమవుతాయని అంతా ఆశించారని, అందుకు భిన్నంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 5,600 మంది కాంట్రాక్టు కార్మికుల తొలగింపునకు స్టీల్ యాజమాన్యం పూనుకుందని విమర్శించారు. కాంట్రాక్టర్లకు, కార్మికులకు బెదిరింపు లేఖలు రాసిందని, కొన్ని కాంట్రాక్టులు రద్దు చేసిందని, కొత్తవారిని నియమించిందని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులు చేయాల్సిన పనులను పర్మినెంట్ కార్మికులు, ఆఫీసర్లతో చేయించిందన్నారు. రోజు పనిని 12 గంటలకు పెంచిందన్నారు. పాత కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు వల్ల ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని డిపార్టుమెంట్ స్థాయి అధికారులు మొత్తుకున్నా ఖాతరు చేయలేదన్నారు. సంఘీభావం తెలిపిన పర్మినెంట్ కార్మికులు, యూనియన్ నేతలను సస్పెండ్ చేసిందని, షోకాజ్ నోటీసులిచ్చిందని చెప్పారు. కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధి, హక్కులను కాపాడాల్సిన రాష్ట్రప్రభుత్వం కూడా పోలీస్ నిర్బంధానికి పూనుకుందని, తొమ్మిది మంది నాయకులపై అక్రమ కేసులు బనాయించిందని విమర్శించారు. కూర్మన్నపాలెం కూడలిలోని దీక్షా శిబిరం వద్ద ఉంటే కేసులు పెడతామని బెదిరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉక్కు యాజమాన్యం తీవ్ర నిర్బంధం ప్రయోగించి కాంటాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మెను భగ్నం చేశాయన్నారు. డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) హైదరాబాద్ నుంచి జాయింట్ మీటింగ్‌కు హాజరై కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి చేసిన సూచనలను సైతం యాజమాన్యం పాటించకుండా ఏకపక్షంగా తొలగిస్తూనే ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎంపి శ్రీభరత్ ముఖం చాటేశారన్నారు. పైపెచ్చు ఉక్కు యాజమాన్యానికి వత్తాసుగా నిలవడం దుర్మార్గమన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్ నరసింగరావు

తొలగించిన కాంట్రాక్టు కార్మికులకు సంఘీభావంగా

9న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో నిరసనలు

- కార్మిక సంఘాల పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో తొలగించిన కాంట్రాక్టు కార్మికులకు మద్దతుగా ఈ నెల 9న జిల్లా, రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వివిధ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆ సంఘాల నేతలు మీడియాతో మాట్లాడుతూ తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి పోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ స్టీల్ ఉత్పత్తిలో 13 వేల మంది కాంట్రాక్టు కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రైవేట్ కంపెనీల ఒత్తిడితో కేంద్ర బిజెపి ప్రభుత్వం 5,400 మందిని తొలగించిందన్నారు. ఎటువంటి ముందస్తు నోటీసులివ్వకుండా, నష్టపరిహారం చెల్లించకుండా ఏకపక్ష నిర్ణయాలతో తొలగించడం చట్ట వ్యతిరేకమన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ, 40 ఏళ్ల చరిత్రలో స్టీతొలిసారిగా పోలీసులు మోహరింపు చర్యలు చేపట్టారని ఆయన విమర్శించారు. సమ్మెకు దిగితే ఉద్యోగాలు తొలగిస్తామని హెచ్చరికలు, బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇదేమీ ప్రజాస్వామ్యం అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి పోలారి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆర్సిల్లార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు అనకాపల్లిలో ఇనుప ఖనిజ గనుల కోసం కేంద్ర ప్రభుత్వంపై సిఎం చంద్రబాబు ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఎఐఎఫ్‌టియు (న్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాస్తి కిశోర్‌బాబు మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా నడుస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఎందుకు కేటాయించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం రామకృష్ణ మాట్లాడుతూ.. ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, డివిజన్ కేంద్రాల్లో నిరసనలు వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్‌బాబు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ఐఎన్‌టియుసి నాయకులు క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ప్రజా తీర్పునకు వక్ర భాష్యంలా బాబు పాలన

- పిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఏడాది కిందట ప్రజలిచ్చిన తీర్పునకు వక్ర భాష్యం చెప్పేలా చంద్రబాబు పాలన ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. పునర్నిర్మాణం పేరుతో ఏడాది కాలయాపన చేశారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి పెద్దలు వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని జనాల చెవుల్లో క్యాలీ ఫ్లవర్లు పెట్టినట్లు చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని, అప్పుల సాకు చూపి అభివృద్ధిని అటకెక్కించినట్లు విమర్శించారు. నిధులు లేమి చెప్పి సంక్షేమానికి పంగనామాలు పెట్టారన్నారు. కేంద్రం విభజన హామీలను అటకెక్కించినా, పోలవరం ఎత్తు తగ్గించినా రాష్ట్ర ప్రభుత్వం నోరు విప్పలేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 4 వేల మంది కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించారని, వక్ఫ్ బిల్లుకు మద్దతు పలికి ముస్లిములకు అన్యాయం చేశారని చెప్పారు. ఈ అంశాలన్నింటి వల్ల జూన్ 4ను 'ఆంధ్రప్రదేశ్ ప్రజా వంచన దినం'గా పేర్కొన్నారు. నమ్మకం పేరుతో మోడీ, బాబు, పవన్ రాష్ట్ర ప్రజలను వంచించిన దినంగా వెల్లడించారు.

ఎపిసిసి క్రమశిక్షణ సంఘం ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి క్రమశిక్షణ సంఘాన్ని ఎఐసిసి నియమించింది. ఈ మేరకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రతిపాదనల మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కమిటీ ఛైర్మన్‌గా లింగంశెట్టి ఈశ్వరరావు, సభ్యులుగా ఆమంచి కృష్ణమోహన్, షేక్ మస్తాన్ వలీ, ఎం సూర్యానాయక్, యు వెంకట్రావ్ యాదవ్, సయ్యద్ జావేద్ అన్వార్, అరిగెల అరుణ కుమారి ఉన్నారు.

కూటమి పాలనపై ప్రజాగ్రహం

- వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వ వైఫల్యంపై వైసిపి నిర్వహించిన వెన్నుపోటు దినం విజయవంతమైందని వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి పాలనపై ప్రజల్లో ఆగ్రహం తీవ్రంగా ఉందని తెలిపారు. అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు స్వచ్ఛంధంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారని, కొన్నిచోట్ల శాంతియుత ర్యాలీలను అడ్డుకునేందుకు ప్రభుత్వం కుట్రలు చేసి, నాయకులను హౌస్ అరెస్టులు చేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు పార్టీలను కూడగట్టి అమలు చేయలేని హామీలు ఇచ్చారని పేర్కొన్నారు. ఏడాదిపాలనలోనే తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నారని విమర్శించారు. కోవిడ్ కాలాన్ని తీసేస్తే మూడేళ్లలోనే జగన్ 15 ఏళ్ల అభివృద్ధి చేసి చూపించారని అన్నారు. మధ్యతరగతి ప్రజలు, రైతులు, విద్యార్థులు, మహిళలు ఇలా ఏ రంగంలో అయినా సమస్య ఏర్పడితే జగన్ తక్షణం స్పందించేవారని, ప్రస్తుత ప్రభుత్వం అలా చేయడం లేదని విమర్శించారు. ఇంటింటికీ వాహనాల ద్వారా రేషన్ సరఫరా చేస్తే, కూటమి ప్రభుత్వం వాటిని ఎత్తేసిందని విమర్శించారు.

పరిశ్రమలు ప్రారంభమయ్యే వరకు పర్యవేక్షణ

- 11 నెలల్లో 8.5 లక్షల ఉద్యోగాలకు ఒప్పందం
- ఉపాధి కల్పన మంత్రుల కమిటీ సమావేశంలో మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో


రాష్ట్రంలో భారీ పెట్టుబడులు, ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకొచ్చిన కంపెనీలకు ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ల (పిఎంఎయు)ను ఏర్పాటుచేసి పరిశ్రమ స్థాపించే వరకు నిరంతరం పర్యవేక్షించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. 20 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పనపై నియమించిన మంత్రుల కమిటీ సమావేశం ఆ కమిటీ ఛైర్మన్ లోకేష్ అధ్యక్షతన ఉండవల్లిలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు రూ.9.20 లక్షల కోట్ల విలువైన 78 భారీ పరిశ్రమలు, రూ.13,895 కోట్ల విలువైన 1,19,580 చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయని చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని యువతకు 8.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు, అత్యధిక ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకొచ్చిన ఎన్‌టిపిసి, బిపిసిఎల్, రిలయన్స్, టాటా పవర్ వంటి సంస్థలకు పరిశ్రమల వారీ ఇడిబిలో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ (పిఎంయు)లను ఏర్పాటు చేసి పరిశ్రమ స్థాపించే వరకు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు భూమితోపాటు ఇతర మౌలిక సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని చెప్పారు. రాష్ట్రంలో బీచ్ టూరిజం అభివృద్ధిపై దృష్టిసారించాలని కోరారు. బీచ్ శ్యాండ్, కోల్‌గ్యాసిఫికేషన్ మైనింగ్ రంగాల్లో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను అన్వేషించాలని తెలిపారు. రాష్ట్రానికి కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను సమకూర్చేందుకు యువతకు నైపుణ్య శిక్షణ అందించాలని, స్కిల్ ఎకోసిస్టమ్ కల్పించాలని అన్నారు. బిసిసిఐ సహకారంతో అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వరల్డ్ క్లాస్ స్టేడియం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని, దీని ద్వారా పెద్దయెత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేందుకు వీలుగా వాట్సాప్ గవర్నెన్స్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఇ) ద్వారా ఎక్కువ మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని, వీటి పెట్టుబడుల మద్దతు కోసం పిఎంఇజిపితో అనుసంధానం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు పి నారాయణ, కందుల దుర్గేష్, టిజి భరత్, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు

- ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా మార్చాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబును సచివాలయంలో కలిసి యూనియన్ నాయకులు వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి మాట్లాడుతూ.. ఆశా వర్కర్లతో సంబంధం లేని పనులు చేయించొద్దని, ఒప్పంద జిఓలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఆశా వర్కర్ల నియామకం ప్రభుత్వమే చేపట్టాలని, రాజకీయ జోక్యాన్ని నివారించాలని విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలికంగా పని చేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. 62 ఏళ్ల ఉద్యోగ విరమణ ఉత్తర్వులు ఇచ్చే వరకూ పని చేస్తున్న వారెవరినీ ఉద్యోగ విరమణ చేయించకూడదని కోరారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. విలేజ్ క్లినిక్, సచివాలయాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఉండాలని, ఉదయం, సాయంత్రం రెండు సార్లు రిజిస్టర్లలో సంతకాలు చేయాలని అధికారులు చేస్తున్న ఒత్తిడిని నివారించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ కార్యదర్శి కె లక్ష్మి ఉన్నారు.



ఎంఎస్ సిబ్బందికి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి

- ఎపి వెలుగు ఎంఎస్ అకౌంటెంట్స్ అండ్ కంప్యూటర్ ఆపరేటర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మండల సమాఖ్య (ఎంఎస్) అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని ఎపి వెలుగు ఎంఎస్ అకౌంటెంట్స్ అండ్ కంప్యూటర్ ఆపరేటర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సెర్ప్ అదనపు సిఇఒ శ్రీరాములు నాయక్‌ను యూనియన్ నాయకులు బుధవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి మాట్లాడుతూ.. మండల సమాఖ్య, జిల్లా సమాఖ్య సిబ్బందికి కనీస వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. గత 18 ఏళ్లుగా 662 మంది అకౌంటెంట్లు, 151 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 46 మంది జిల్లా సమాఖ్య సిబ్బంది పని చేస్తున్నట్లు చెప్పారు. 2003 అనంతరం ఉద్యోగాల్లో చేరిన వారికి హెచ్ఆర్ పాలసీని అమలు చేస్తున్నారని, అంతకు ముందు నుంచి పనిచేస్తున్న అకౌంటెంట్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందని చెప్పారు. ఒక్కో జిల్లాలో ఒక్కో రకంగా జీతాలు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో సమస్యల పరిష్కారానికి ఆదేశాలిచ్చినా ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. సియుజి సిమ్స్ ఇవ్వడం, రీఛార్జ్ చేయించడం, బీమా సౌకర్యాన్ని కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో యూనియన్ అధ్యక్షులు జి అరుణ, కార్యదర్శి ఆర్ నాగలక్ష్మి, కమిటీ సభ్యులు కె సౌజన్య, వి లక్ష్మి తదితరులు ఉన్నారు.

రేషన్‌కు నగదు బదిలీపై 6న చర్చా వేదిక

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజా పంపిణీ వ్యవస్థలో నగదు బదిలీ ప్రవేశ పెట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఉపసంహరించుకోవాలంటూ ఈ నెల 6న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన విజయవాడలో రాష్ట్ర స్థాయి చర్చా వేదిక నిర్వహించనున్నట్లు ఆ సంఘం పేర్కొంది. ఈ మేరకు బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన విడుదల చేశారు. చర్చా వేదికలో వచ్చిన అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని పేర్కొన్నారు. అత్యంత వెనుకబడిన పేద దేశాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థను అమలు చేయడం ద్వారానే ప్రజలకు కొంతైనా ఆహార భద్రత ఉంటుందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ నగదు బదిలీ వల్ల గ్యాస్ సబ్సిడీని పూర్తిగా ఎత్తివేసిందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో కూడా నగదు బదిలీ ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం సబ్సిడీలు తొలగించి ప్రజా పంపిణీని ప్రైవేట్ మార్కెట్‌కు అప్పగించాలనే ఉద్దేశం కనబడుతోందన్నారు. అదే జరిగితే పేదలు ఆకలితో జీవించాల్సి వస్తుందని పేర్కొన్నారు.

వైద్య విద్యార్థినికి ఊరట

ప్రజాశక్తి-అమరావతి

నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బిఇఎంఎస్) వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యల వల్ల నీట్ పిజి-2025 దరఖాస్తును సమర్పించలేకపోయిన ఒక వైద్య విద్యార్థినికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ నెల 15న నిర్వహించనున్న నీట్ పిజి పరీక్షకు సంబంధించిన దరఖాస్తును సమర్పించేందుకు పిటిషనర్‌కు అనుమతినివ్వాలని ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిని ఆదేశించింది. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించేందుకు వీలుగా అప్లికేషన్ విండోను తెరిచి ఉంచాలంది. దరఖాస్తు సమర్పణ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆ వైద్య విద్యార్థినికి చెప్పింది.

ఈ మేరకు జస్టిస్ నూనెపల్లి హరినాథ్, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావుతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రం భీమవరం, ఎపిహెచ్‌బి కాలనీకి చెందిన సీలం జశ్వంతి నీట్ పిజి-2025 పరీక్షకు హాజరయ్యేందుకు వీలుగా ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించేందుకు సిద్ధమయ్యారు. అయితే మే 7న తాను దరఖాస్తును సమర్పించేందుకు ప్రయత్నించగా, ఎన్‌బిఇఎంఎస్ వెబ్‌సైట్ సాంకేతిక సమస్యల వల్ల అది సాధ్యం కాలేదు. తర్వాత చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు. దీంతో ఆమె హైకోర్టుకు రావడంతో వెసులుబాటు లభించింది.

జాతీయ సంస్థలకు ప్యానల్ అడ్వకేట్‌గా నర్రా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్‌ఒ) సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ తరపున ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్, రాష్ట్ర వినియోగదారుల హక్కుల కమిషన్, అమరావతి ప్యానల్ అడ్వకేట్‌గా రాష్ట్ర హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ తరపున మూడు జ్యుడీషియల్ ఫోరంలలో కేసులను వాదించేందుకు, న్యాయ సలహాలు అందించేందుకు నర్రా శ్రీనివాసరావును తమ ప్యానల్ అడ్వకేట్‌గా మూడు సంవత్సరాల కాల పరిమితికి నియామకం చేశారు.

ఈ మేరకు ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ విజయవాడ జోన్ అధికారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నర్రా శ్రీనివాసరావు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి మాస్టర్ ఆఫ్ లా పట్టాను పొందారు. 1999లో రాష్ట్ర బార్ కౌన్సిల్ న్యాయవాదిగా నమోదయ్యారు. గత 26 సంవత్సరాలుగా న్యాయవాదిగా సేవలందిస్తున్న శ్రీనివాసరావు గుంటూరు జిల్లా కోర్టు, పలు హైకోర్టులు, సుప్రీంకోర్టులో కక్షిదారులకు సేవలందించారు.



నర్రా శ్రీనివాసరావు

ప్రస్తుతం కెఎల్ యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలకు న్యాయ సలహాదారునిగా పని చేస్తున్నారు. శ్రీనివాసరావుకు పలువురు న్యాయవాదులు అభినందించారు.

సామాజిక అవసరాలకనుగుణంగా సిలబస్ మార్పు

- ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మార్కెట్‌కు అనుగుణంగా, సామాజిక అవసరాలకనుగుణంగా గ్రాడ్యుయేట్లకు ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించేలా సిలబస్‌లో మార్పులు చేయాలని ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ వెల్లడించారు.

అన్ని యూనివర్సిటీల విసి, రిజిస్ట్రార్లతో ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉన్నత స్థాయి కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ.. ఉన్నత విద్యా సంస్థల్లో సమగ్రాభివృద్ధి నిర్ధారించేందుకు పాలిటెక్నిక్, ఐటిఐ, డిగ్రీ కళాశాలలకు మార్గదర్శకత్వం వహించాలని తెలిపారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె మధుమూర్తి మాట్లాడుతూ.. యూనివర్సిటీల్లో సిబ్బంది నియామకానికి సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించాలని చెప్పారు.

ఇంజినీరింగ్ కళాశాలల్లో ఒకే విధమైన సిలబస్ ఉండేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. విశ్వవిద్యాలయాల్లో పరిశోధన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. విదేశీ విద్యార్థులను ఆకర్షించేలా విధానాలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్, ఛైర్‌పర్సన్ కె రామ్మోహన్‌రావు, పి ఉమామహేశ్వరి దేవి, కార్యదర్శి టివి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బిటెక్ విద్యార్థిని పరీక్షలకు అనుమతించకపోవడంపై హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

అనారోగ్య కారణాలతో క్లాసులకు హాజరు కాలేకపోయిన ఓ బిటెక్ విద్యార్థిని హాజరు తక్కువగా ఉందన్న కారణంతో పరీక్షలకు అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. నాల్గవ సెమిస్టర్ పరీక్షలు రాసేందుకు అనుమతించలేదు. మూడో సెమిస్టర్ ఫలితాలను వెల్లడించలేదు. కేవలం 10 శాతమే హాజరు నుంచి మినహాయింపునకు వీలుంటుందని జిఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జిఎంఆర్‌టి) రూల్స్‌ను తప్పు పట్టింది. అనారోగ్య కారణాలతో విద్యార్థి క్లాసులకు హాజరు కాలేని సందర్భాల్లో ఎలాంటి కఠిన, నిర్దిష్ట నిబంధనలను రూపొందించడానికి వీల్లేదంది. ప్రైవేటు యూనివర్సిటీ విద్యాపరంగా తీసుకొచ్చిన నిబంధన విషయంలో జోక్యం చేసుకుంటున్నామని తెలిపింది. పిటిషనర్ బివికె కౌశిక్ మూడో సెమిస్టర్ ఫలితాలను వెల్లడించాలని జిఎంఆర్‌టిని హైకోర్టు ఆదేశించింది. అలాగే అతన్ని నాల్గవ సెమిస్టర్ క్లాసులకు హాజరయ్యేందుకు అనుమతించాలని కూడా ఆదేశించింది.

ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ తీర్పు చెప్పారు. శ్రీకాకుళం జిల్లా, మధురానగర్‌కు చెందిన బివికె కౌశిక్ రాజాంలోని జిఎంఆర్‌టిలో బిటెక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డాటా సైన్స్ కోర్సు చేస్తున్నారు. అనారోగ్య కారణాల రీత్యా కాలేజీకి హాజరుకాకపోవడంతో తగిన హాజరు లేదని కాలేజీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేయడంతో పై విధంగా తీర్పు వెలువడింది.

డిగ్రీలో ఇంటర్న్‌షిప్ భారాన్ని తగ్గించాలి

- ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉన్నత విద్యామండలి డిగ్రీలో ప్రవేశపెట్టిన డ్యూయల్ ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు తీవ్ర భారంగా మారనుందని, దీనిని తగ్గించి సమగ్రమైన విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్‌రావు, కె ప్రసన్నకుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రొయ్యల కంపెనీలు, పార్లే బిస్కెట్ కంపెనీ, స్విగ్గీ, జొమాటో, డి-మార్ట్ వంటి చిన్న చిన్న పరిశ్రమల్లో పనిచేయిస్తున్నారని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వివరించారు. నూతనంగా ప్రవేశపెట్టిన డ్యూయల్ డిగ్రీ విధానంలో మూడేళ్లలో 10 నెలలపాటు ఇంటర్న్‌షిప్ ఇవ్వడం విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. చదువుకు తగ్గట్టుగా ఇంటర్న్‌షిప్ ఇవ్వాలని, ఈ సమయంలో స్టయిఫండ్ ఇచ్చే విధంగా సంబంధిత పరిశ్రమలతో ఒప్పందం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు భద్రత ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఏజెన్సీ ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలి

- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర
- ముగిసిన జీపుజాతా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం (ఏలూరు జిల్లా)

మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులు మినహాయించి ఏజెన్సీ ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. ఏజెన్సీ డిఎస్‌సి సాధన కోసం గత నెల 31న పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో ప్రారంభమైన జీపు జాతా ఏలూరు జిల్లా కెఆర్‌పురం ఐటిడిఎ వద్ద బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సురేంద్ర మాట్లాడారు. షెడ్యూలు ఏరియాలోని నూరు శాతం ఉద్యోగాలు ఆదివాసీలకే కల్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 లక్షల మంది ఆదివాసీలు ఉన్నారని, గిరిజన ప్రాంతంలో వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేస్తేనే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు.

మెగా డిఎస్‌సిలో ఏజెన్సీ ప్రాంతంలో 766 టీచర్ పోస్టుల్లో ఆదివాసీలకు దక్కేది 42 మాత్రమేనని తెలిపారు. ఏజెన్సీలో వంద శాతం ఉన్న ఆదివాసీలకు ఆరు శాతం ఉద్యోగాలు, నాలుగు శాతం ఉన్న గిరిజనేతరులకు 94 శాతం ఉద్యోగాలు దక్కడం దారుణమన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి, రెండు తేదీల్లో రాష్ట్ర స్థాయిలో ఏజెన్సీ బంద్ నిర్వహించడంతో రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి జిఒ నెం.3 స్థానంలో ప్రత్యామ్నాయ జిఒ తీసుకొస్తామని చెప్పినా ఆచరణకు నోచుకోలేదన్నారు. జనరల్ డిఎస్‌సిలో ఏజెన్సీ ప్రాంత పోస్టులు భర్తీ చేస్తే గిరిజనులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. జనరల్ డిఎస్‌సిలో ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులు మినహాయించి ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జాతాకు సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు మొడియం నాగమణి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం కోసం, ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఇప్పటికే వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే గిరిజన యువతకు న్యాయం జరిగేలా చట్టం తీసుకురావాలని కోరారు. దీనికోసం రానున్న కాలంలో చేపట్టే పోరాటాలకు సిపిఎం పూర్తి మద్దతు ఇస్తుందని, ప్రత్యక్షంగా పాల్గొంటుందని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు నాగేశ్వరరావు, కారం భాస్కరరావు, చంద్రు బుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కిల్లో సురేంద్ర

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

- మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజల ఆలోచనలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్‌డిఎ కూటమి పాలన రాష్ట్రంలో సాగుతోందని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమతూకంగా ముందుకు తీసుకెళు తున్నామన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైసిపి అరాచకాలకు ప్రజలు చరమగీతం పాడిన రోజు జూన్ 4 అని పేర్కొన్నారు.



రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు

అనంతపురం-బెంగళూరు రైలు ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం - కెఎస్ఆర్ బెంగళూరు (రైలు నెం:66560)ను ప్రజాప్రతినిధులు, జిల్లా, రైల్వే అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతపురం రైల్వే స్టేషన్‌లో బుధవారం నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే పరిటాల సునీత, కలెక్టర్ డా॥ వినోద్ కుమార్, రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అహుడా చైర్మన్ టిసి వరుణ్ తదితరులు హాజరయ్యారు. అదే రైలులో అనంతపురం రైల్వే స్టేషన్ నుంచి ప్రసన్నాయన పల్లి రైల్వేస్టేషన్ వరకు వారు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నుంచి కెఎస్ఆర్ బెంగళూరుకు రైలు ఏర్పాటు కావడంతో ఉమ్మడి జిల్లా ప్రజల రాకపోకలకు ఎంతో మేలు జరుగుతుందని, ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు, విద్యార్థులు కేవలం రూ.50తో వెళ్లవచ్చని పేర్కొన్నారు. గతంలో ఈ రైలు శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నుంచి బెంగళూరుకు ఎనిమిది బోగిలతో నడిచేదని, ఇప్పుడు 12 బోగిలతో అనంతపురం నుంచి బెంగళూరుకు నడుస్తుందని తెలిపారు. జిల్లా నుంచి మరిన్ని రైలు సేవలను ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ అనంతపురం నుంచి సాయంత్రం సమయంలో బెంగళూరుకు వెళ్లేందుకు రైలు, అనంతపురం నుంచి విజయవాడకు వెళ్లే రైలులో ప్రత్యేక బోగీలను ఏర్పాటు చేసేలా కృషి చేయాలని ఎంపిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కేశవనాయుడు, ఎడిసిసి చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళి, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘం డైరెక్టర్ ఈశ్వర్, మెడికల్ బోర్డు మెంబర్స్ రమణ, నరసింహులు, సౌత్ సెంట్రల్ రైల్వే డిజిఎం ఉదయ్ నాథ్‌తో పాటు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

పోలీసులపై చర్యలు తీసుకోండి

- తెనాలి ఘటనపై కెవిపిఎస్, దళిత, ప్రజా సంఘాల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ

తెనాలి ఘటనలో మానవ హక్కులను ఉల్లంఘించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్, దళిత, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా తెనాలిలో ఇటీవల దళిత యువకులపై పోలీసులు బహిరంగగా థర్డ్ డిగ్రీ ప్రయోగించటాన్ని నిరసిస్తూ కెవిపిఎస్, దళిత, ప్రజా సంఘాలు, సిపిఎం ఆధ్వర్యాన విజయవాడ శిఖామణి సెంటర్లో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ.. దళిత యువకులపై పోలీసులు పాశవికంగా దాడి చేశారన్నారు.

వాస్తవాలను తెలుసుకోకుండా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో గంజాయి, మారకద్రవ్యాల విక్రయం, వాడకందారులపై నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవడం తప్పుకాదని, అటువంటి చర్యలకు పాల్పడిన వారిని అరెస్టు చేసి, కేసులు పెట్టి కోర్టులకు అప్పగించాలని తెలిపారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందాలన్న ఉద్దేశంతో విచక్షణ మరచి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కోర్టులను విస్మరించి చట్టాన్ని పోలీసులు తమ చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరించారని తెలిపారు. బాధిత కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సత్వరమే పోలీసులపై చర్యలు చేపట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, హైకోర్టు న్యాయవాది కె.సుదర్శన్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్, లోక జనశక్తి పార్టీ నాయకులు చింత వెంకటేశ్వర్లు, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండిమెడ క్రాంతి కుమార్, సిపిఎం విజయవాడ తూర్పు నగర కార్యదర్శి పి.కృష్ణ, అంబేద్కర్ సంక్షేమ సంఘం, భవన నిర్మాణ సంఘం నాయకులు పాల్గొన్నారు.



విజయవాడ శిఖామణి సెంటరులో ధర్నా చేస్తున్న కెవిపిఎస్, దళిత, ప్రజా సంఘాల నాయకులు

డిఎస్సీ ప్రత్యేకం -ఎస్ఎ/ఎస్‌జిటి



కె.ఎస్.లక్ష్మణరావు,
మాజీ శాసనమండలి సభ్యులు,
సెల్ : 8309965083

జనరల్ నాలెడ్జ్ : కరెంట్ ఎఫైర్స్

అంతర్జాతీయ సంస్థలు-ప్రశ్నలు

51. మెర్కోసర్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) బ్యూనస్ ఎయిర్స్ (అర్జెంటీనా)
(బి) మాంటెవీడియో (ఉరుగ్వే)
(సి) లాపాజ్ (బొలీవియా) (డి) బ్రసిల్లియా (బ్రెజిల్)

52. 1961లో అమ్నెస్టీ ఇంటర్నేషనల్ స్థాపించిన పీటర్‌బెన్సన్ ఏ దేశానికి చెందిన వాడు?
(ఎ) బ్రిటన్ (బి) అమెరికా (సి) బ్రెజిల్ (డి) దక్షిణాఫ్రికా

53. మానవహక్కుల కోసం కృషిచేసే ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) జెనీవా (స్విట్జర్లాండ్) (బి) లండన్ (బ్రిటన్)
(సి) వాషింగ్టన్ (అమెరికా) (డి) బీజింగ్ (చైనా)

54. 1889లో ఏర్పడిన అంతర్జాతీయ పార్లమెంటరీ యూనియన్ (ఐపీయూ) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) లండన్ (బి) న్యూయార్క్ (సి) జెనీవా (డి) కొలంబో

55. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
(ఎ). బ్రసిల్లియా (బ్రెజిల్) (బి) బ్రస్సెల్స్ (బెల్జియం)
(సి) కోపెన్‌హగన్ (డెన్మార్క్) (డి) ఒట్టావా (కెనడా)

56. అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్- ఐసీపీ) ఎప్పుడు ఆవిర్భవించింది?
(ఎ) జూన్ 1, 2001 (బి) జులై, 2001
(సి) జులై 1,2002, (డి) జూన్, 2002


57. అంతర్జాతీయ నేరన్యాయస్థానం ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) ది హేగ్ (నెదర్లాండ్స్) (బి) జెనీవా (స్విట్జర్లాండ్)
(సి) న్యూయార్క్ (అమెరికా) (డి) పారిస్ (ఫ్రాన్స్)


58. కామన్వెల్త్ దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?
(ఎ) మే 24 (బి) అక్టోబర్ 24
(సి) నవంబర్ 14 (డి) జనవరి 25

59. 1961లో అలీనోద్యమం (నామ్) మొట్టమొదటి సమావేశం ఏ నగరంలో జరిగింది?
(ఎ) లుసాకా (జాంబియా) (బి) కైరో (ఈజిప్టు)
(సి) బెల్ గ్రేడ్ (యుగోస్లావియా) (డి) న్యూఢిల్లీ (భారత్)

60. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్ సభ్యుల సంఖ్య?
(ఎ)26 (బి)21 (సి)(27 (డి)30







ప్రదేశాలు : భౌగోళిక మార్పులు-ప్రాక్టీస్ ప్రశ్నలు

1. బెంగాల్ దుఃఖదాయని అని ఏ నదిని పిలుస్తారు?
(ఎ) గంగానది (బి) రామోదర్ (సి) క్రోసి (డి) బ్రహ్మపుత్ర

2. లాండ్ ఆఫ్ వైట్స్ ఎలిఫెంట్స్ అని ఏ దేశాన్ని పిలుస్తారు ?
(ఎ) మాల్దీవులు (బి) థాయ్‌లాండ్
(సి) బెల్జియం (డి) స్కాట్లండ్

3. 'ల్యాండ్ ఆఫ్ రైజింగ్ సన్'గా ఏ దేశాన్ని పిలుస్తారు?
(ఎ) చైనా (బి) జపాన్ (సి) నార్వే (డి) కొరియా

4. వెనిజులా దేశాన్ని ఏమని పిలుస్తారు?
(ఎ) ల్యాండ్ ఆఫ్ లిల్లీస్ (బి) విండీసిటీ
(సి) ల్యాండ్ ఆఫ్ కంగారూస్ (డి) లిటిల్ వెనిస్

5. కల్లోల సముద్రం (హెర్రింగ్ పాండ్) అని ఏ సముద్రాన్ని వ్యవహరిస్తారు?
(ఎ) అట్లాంటిక్ మహాసముద్రం
(బి) పసిఫిక్ మహాసముద్రం
(సి) హిందూ మహాసముద్రం
(డి) ఆర్కిటిక్ మహాసముద్రం

6. ఫిన్లాండ్ దేశాన్ని ఏమని వ్యవహరిస్తారు?:
(ఎ) ల్యాండ్ ఆఫ్ మార్చింగ్ కామ్ (బి) ల్యాండ్ ఆఫ్ థౌజండ్ లేక్స్
(సి) ల్యాండ్ ఆఫ్ థండర్ బోల్ట్
(డి) ల్యాండ్ ఆఫ్ వైట్ ఎలిఫెంట్స్

7. చీకటి ఖండం (బార్క్ కాంటినెంట్) అని ఏ ఖండాన్ని పిలుస్తారు?
(ఎ) ఆసియా (బి) ఆఫ్రికా
(సి) ఉత్తర అమెరికా 4.అంటార్కెటికా

8. న్యూయార్క్ నగరాన్ని ఏమని పిలుస్తారు?
(ఎ) శాశ్వత నగరం (ఎటర్నల్ సిటీ)
(బి) పవిత్ర నగరం (హోలీ సిటీ)
(సి) వాయు నగరం (విండీ సిటీ)
(డి) ఆకాశహర్మ్యాల నగరం (సిటీ ఆఫ్ స్కై (స్కాపర్స్)

9. 'బంగారు ద్వారనగరం' (సిటీ ఆఫ్ గోల్డెన్ గేట్)గా ఏ నగరాన్ని వ్యవహరిస్తారు?
(ఎ) శాన్‌ఫ్రాన్సిస్కో (బి) న్యూయార్క్
(సి) అమృత్‌సర్ (డి) ఒసాకా

10. గ్రీసుల యొక్క కన్ను అని పిలువబడేది?
(ఎ) లండన్ (బి) రోమ్ (సి) ఏథెన్స్ (డి) కన్నాన్

11. 'యూరప్ ఆటస్థలం' (ప్లే గ్రౌండ్ ఆఫ్ యూరప్) అని దేనిని పిలుస్తారు?
(ఎ) బెల్జియం (బి) స్విట్జర్లాండ్ (సి) బాల్కన్స్ (డి) టర్కీ

12. భూటాన్ దేశాన్ని ఏమని వ్యవహరిస్తారు?
(ఎ) ల్యాండ్ ఆఫ్ మార్నింగ్ కామ్
(బి) ల్యాండ్ ఆఫ్ వైట్ ఎలిఫెంట్స్
(సి) ల్యాండ్ ఆఫ్ థండర్‌బోల్ట్ (డి) టర్కీ

13. 'యూరప్ జబ్బు మనిషి' (సిక్ మ్యాన్ ఆఫ్ ద యూరప్) గా ఏ దేశాన్ని వ్యవహరిస్తారు?
(ఎ) ఆస్ట్రియా (బి) బెలారస్ (సి) బల్గేరియా (డి) టర్కీ

14. కొరియా దేశాన్ని ఏమని వ్యవహరిస్తారు?
(ఎ) ల్యాండ్ ఆఫ్ మార్నింగ్ కామ్
(బి) ల్యాండ్ ఆఫ్ రైజింగ్‌సన్
(సి) ల్యాండ్ ఆఫ్ గోల్డెన్ పగోడాస్
(డి) ల్యాండ్ ఆఫ్ ఫైవ్ రివర్స్

15. నైలునది వరప్రసాదం (గిఫ్ట్ ఆఫ్ ద నైలు) గా ఏ దేశాన్ని వ్యవహరిస్తారు?
(ఎ) కెనడా (బి) న్యూజీలాండ్ (సి) ఈజిప్టు (డి) ఐర్లాండ్

16. 'క్యూబా'ను ఏమని పిలుస్తారు?
(ఎ) ప్రపంచ రొట్టెల బుట్ట (వరల్డ్ బ్రెడ్ బాస్కెట్)
(బి) ప్రపంచ పంచదార పాత్ర (సుగర్ బౌల్ ఆఫ్ ది వరల్డ్)
(సి) ఆంటిల్లీస్ ముత్యం (పెరల్ ఆఫ్ ఆంటిల్లీస్)
(డి) ల్యాండ్ ఆఫ్ గోల్డెన్ ప్లీస్

17. 'కన్నీటిద్వారం' (గేట్ వే ఆఫ్ టియర్స్) అని దేనిని వ్యవహరిస్తారు?
(ఎ) జిబ్రాల్టర్ (బి) బాబ్-ఎల్-మాండెల్
(సి) అబర్డీన్ (డి) ఆక్స్‌ఫర్డ్

18. ముంబాయిని ఏ పేరుతో వ్యవహరిస్తారు?
(ఎ) భారతదేశ సింహద్వారం (గేట్ వే ఆఫ్ ఇండియా)
(బి) పంచనదుల ప్రాంతం (ల్యాండ్ ఆఫ్ ఫైవ్ రివర్స్)
(సి) అరేబియా సముద్రరాణి (క్వీన్ ఆఫ్ ఆరేబియన్)
(డి) బంగారు నగరం (గోల్డెన్ సిటీ)

19. అర్థరాత్రి సూర్యుడు ఉదయించే ప్రదేశం (ల్యాండ్ ఆఫ్ మిడ్ నైట్ సన్) అని ఏ దేశాన్ని వ్యవహరిస్తారు?
(ఎ) ఫిలడెల్ఫియా (బి) కొరియా (3) నార్వే (డి) జపాన్

20. లేడీ ఆఫ్ పోర్ట్ (Lady of Snow) అని ఏ దేశాన్ని పిలుస్తారు?
(ఎ) కెనడా (బి) బెల్జియం (సి)కొరియా (డి) న్యూజిలాండ్

21. యూరప్ అత్తగారు (మదర్ -ఇన్-లా ఆఫ్ యూరప్) అవి ఏ దేశాన్ని వ్యవహరిస్తారు?
(ఎ) బెల్జియం (బి) స్విట్జర్లాండ్ (సి) డెన్మార్క్ (డి) గ్రీసు

22. కెనడా దేశాన్ని ఏమని వ్యవహరిస్తారు?
(ఎ) ల్యాండ్ ఆఫ్ స్నో
(బి) లిటిల్ వెనిస్
(సి) ల్యాండ్ ఆఫ్ మిల్క్ అండ్ హనీ
(డి) పిల్లర్స్ ఆఫ్ పెర్క్యులస్

23. బంగారు, ఉన్ని ప్రదేశం (ల్యాండ్ ఆఫ్ గోల్డెన్ ప్లీస్) అని ఏ దేశాన్ని వ్యవహరిస్తారు?
(ఎ) న్యూజీలాండ్ (బి) ఆస్ట్రేలియా
(సి) మయన్మార్ (డి) థాయ్‌లాండ్

24. రోమ్ నగరాన్ని ఏమని పిలుస్తారు?
(ఎ) పవిత్ర నగరం (హోలీ సిటీ)
(బి) రాజభవనాల నగరం (సిటీ ఆఫ్ ప్యాలెసెస్)
(సి) శాశ్వత నగరం (ఎటర్నల్ సిటీ)
(డి) భూకంపాల నగరం (క్యాకర్ సిటీ)

25. భారతదేశ సుగంధ ద్రవ్యాల వనం (పెప్ గార్డెన్ ఆఫ్ ఇండియా)గా దేనిని వ్యవహరిస్తారు?
(ఎ) కర్నాటక (బి) పంజాబ్
(సి) హర్యానా (డి) కేరళ

26. పసుపుపచ్చ నది (ఎల్లో రివర్) అని దేనిని పిలుస్తారు?
(ఎ) యాంగ్‌సీ కియాంగ్ (బి) హొయాంగ్‌హో
(సి) డాన్యూబ్ (డి) నైలునది

27. జైపూర్‌ను ఏమని పిలుస్తారు?
(ఎ) ఆరెంజ్ సిటీ (బి) సిటీ ఆఫ్ ప్యాలెసెస్
(సి) పింక్ సిటీ (డి) గ్రానైట్ సిటీ

28. సిటీ ఆఫ్ అరేబియన్ నైట్స్' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
(ఎ) బాగ్దాద్ (బి) టెహ్రాన్
(సి) దుబాయ్ (డి) దోహా

29. జెరూసలెంను ఏమని వ్యవహరిస్తారు?
(ఎ) హోలీ ల్యాండ్స్ (బి) హోలీసిటీ
(సి) ఫర్‌బిడెన్ సిటీ (డి) ఎటర్నల్ సిటీ

30. 'పవిత్ర పర్వతం' (హోలీ మౌంటెన్) అని ఏ పర్వతాన్ని పిలుస్తారు?
(ఎ) కోటాపాక్సీ (ఈక్వెడార్)
(బి) అస్కర్ (చిలి)
(సి) కిలిమంజారో (టాంజానియా)
(డి) ఫ్యూజియమా (జపాన్)

31. ది మదర్ కాలనీ ఆఫ్ వెస్టిండీస్ అని దేవిని పిలుస్తారు?
(ఎ) బ్యాంకాక్ (బి) కెన్నాన్
(సి) సెయింట్ కిట్స్ (డి) పోర్టారికో

32. మధ్యధరా ప్రాంతపు తాళపుచెవి (కీ టు ద మెడిటేరియన్) అని వేనిని పిలుస్తారు?
(ఎ) పనామా (బి) జిబ్రాల్టర్ (సి) మాజిలాన్ (డి) మలక్కా

33. కోస్టారికాను ఏ పేరుతో పిలుస్తారు?
(ఎ) క్వీన్ ఆఫ్ ద ఏడ్రియాటిక్
(బి) క్వీన్ ఆఫ్ ద ఆరేబియన్ సీ
(సి) రిచ్‌కోస్ట్ (డి) వైట్‌మ్యాన్స్ గ్రేవ్

34. 'పిల్లర్స్ ఆఫ్ హెర్క్యూలస్' అని ఏ జలసంధిని పిలుస్తారు?
(ఎ) .బాబ్-ఎల్-మాండబ్ (బి) జిబ్రాల్టర్
(సి) మాజిలాన్ (డి) మలక్కా

35. హాలండ్‌ను ఏమని పిలుస్తారు?
(ఎ) ల్యాండ్ ఆఫ్ విండ్‌మిల్స్
(బి) బ్రిటన్ ఆఫ్ ద సౌత్
(సి) ల్యాండ్ ఆఫ్ థౌజండ్ ఎలిఫెంట్స్
(డి) ల్యాండ్ ఆఫ్ లిల్లీస్

36. 'ప్రపంచ రొట్టెల బుట్ట' (వరల్డ్ బ్రెడ్ బాస్కెట్) అని దేనిని పిలుస్తారు?
(ఎ) (ప్రయరీలు (ఉత్తర అమెరికా)
(బి) ప్రయరీలు (ఉత్తర ఆస్ట్రేలియా)
(సి) వెల్డులు (దక్షిణాఫ్రికా) (డి) డౌనులు (ఆస్ట్రేలియా)

37. చైనా దుఃఖదాయని అని ఏ నదిని పిలుస్తారు?
(ఎ) యాంగ్ సే కియాంగ్ (బి) హోయాంగ్‌హో
(సి) నికియాంగ్ (డి) చుకియాంగ్

38. అమెరికాలోని వాషింగ్టన్ డిసి ను ఏమని పిలుస్తారు?
(ఎ) సిటీ ఆఫ్ స్కై స్క్రాపర్స్
(బి) సిటీ ఆఫ్ డ్రీమింగ్ స్ప్రైసైస్
(సి) సిటీ ఆఫ్ మాగ్నిఫిసెంట్ డిస్టెన్సెస్
(డి) సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్

39. కింది వాటిలో లోయలరాజు (వ్యాలీ ఆఫ్ కింగ్స్) అని దేనిని వ్యవహరిస్తారు?
(ఎ).థేబ్స్ (బి) డెన్మార్క్ (సి) గ్రెనెడా (డి) కన్నన్

40. ల్యాండ్ ఆఫ్ థౌజండ్ లేక్స్ అని ఏ దేశాన్ని పిలుస్తారు ?
(ఎ) స్విట్జర్లాండ్ (బి) ఫిన్లాండ్
(సి) ఇంగ్లాండ్ (డి) స్కాట్‌లాండ్

జవాబులు:

51.బి	52. ఎ	53.బి	54.సి	55.బి	56.సి
57.ఎ	58.ఎ	59.సి	60.సి		

1.బి	2. బి	3.బి	4. డి	5.ఎ	6. బి
7.బి	8.డి	9. ఎ.	10.సి	11.బి	12.సి
13.డి.	14.ఎ	15.సి	16.బి.	17.బి.	18.ఎ
19.3.	20.ఎ.	21.సి.	22.ఎ.	23.బి.	24.సి
25.డి.	26.బి.	27.సి.	28.ఎ.	29.బి.	30.డి.
31.సి	32.బి.	33.సి.	34.బి	35.ఎ.	36.ఎ.
37.బి.	38.సి.	39.ఎ.	40.బి.		

సంపాదకీయం


సందేహాస్పద బనకచర్ల

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చీ రాగానే ఆకాశమే హద్దుగా హైప్ ఇచ్చి తలకెత్తుకున్న గోదావరి-బనకచర్ల భారీ నీటి పారుదల ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై ఆదిలోనే సందేహాలు చుట్టుముట్టాయి. రూ.81 వేల కోట్ల వ్యయం కాగల ఈ 'బాహుబలి' ప్రాజెక్టును స్వీయ ఆర్థిక (సెల్ఫ్ ఫైనాన్స్) ప్రాజెక్టుగా కేంద్ర ఆర్థిక శాఖ వద్ద రెండు రోజుల క్రితం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధికారులు పేర్కొన్నట్లు వార్తలొచ్చాయి. సెల్ఫ్ ఫైనాన్స్ అంటే ఏమిటి? ఎలా అమలు చేస్తారు? ప్రజలపై ఏమైనా భారాలు మోదుతారా? అనే విషయాలను ప్రభుత్వం బహిర్గతం చేస్తేనే ఎవ్వరికైనా అవగతమవుతుంది. వెల్లడించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. గత డిసెంబర్‌లో బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తెచ్చిన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రైవేటు కంపెనీలను భాగస్వామ్యం చేస్తామన్నారు. మొన్న కేంద్రం వద్ద జరిగిన సమావేశంలో నిధుల సమీకరణపై మన అధికారులు ఇచ్చిన ప్రజంటేషన్‌లో కేంద్ర సాయం, రాష్ట్రం నిధులు, కొంత అప్పు, యాన్యుటీ నమూనాలో పని చేసే కాంట్రాక్టర్లు కొంత వెచ్చిస్తారని చూచాయగా చెప్పారు. పూర్తి నిధులు కేంద్రాన్ని అడగకుండా అప్పులు, కాంట్రాక్టర్ల నుంచి డబ్బు సమీకరిస్తామనడంతోనే ప్రైవేటు ప్రాజెక్టుగా అనిపిస్తుంది. అదే అయితే నీటి వినియోగదారులపై పన్నుల బాదుడు అనివార్యం.

పోలవరం నుంచి 200 టిఎంసి గోదావరి వరద నీటిని కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ తరలించే గోదావరి-కృష్ణా-పెన్నా నదులను అనుసంధానం చేసే ప్రాజెక్టు వలన వెనకబడిన రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని 80 లక్షల మంది తాగునీటి అవసరాలకు, కొత్తగా ఏడున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందంటోంది ప్రభుత్వం. ఆ లక్ష్యం నెరవేరితే మంచిదే. ప్రభుత్వ చిత్తశుద్ధి, ఆచరణపైనే అనుమానం. ఇప్పటికే ఉన్న పోలవరం అనుభవం ప్రభుత్వ కార్యదక్షతను వెక్కిరిస్తోంది. రాష్ట్ర విభజన చట్టంలో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనగా దశాబ్దం దాటినా అతీగతీ లేదు. ఈ కాలమంతా కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే అధికారంలో ఉంది. నిర్వాసితుల బాధ్యత తమది కాదని తప్పించుకుంటోంది. తమది కూటమి ప్రభుత్వమని, డబుల్ ఇంజన్ సర్కార్ అని అటు బిజెపి ఇటు టిడిపి, జనసేన చెప్పుకుంటున్నా పోలవరంపై అగమ్యగోచరమే. రూ.15 వేల కోట్ల అంచనాతో మొదలైన పోలవరం ఇప్పుడు 55 వేల కోట్లకు చేరుకుంది. భవిష్యత్తేమిటో తెలీదు. ఈ పూర్వరంగంలో డిపిఆర్, ప్రీ ఫీజిబిలిటీ నివేదికలు సైతం లేని బనకచర్ల పరిస్థితిని ఊహించడం కష్టం. కేంద్రాన్ని నిధులడగకుండా బనకచర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు యోచన అప్పుల కోసమే. అప్పులిచ్చే వారు ప్రాజెక్టుపై ఎంత రిటర్న్సు వస్తాయో తెలుసుకున్నాకనే రుణాలిస్తారు. ప్రజలపై పన్నులేస్తేనే ఆదాయం వస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌కు వ్యవసాయమే ఆధారం. సాగునీటి ప్రాజెక్టులతోనే సాగుకు గ్యారంటీ. రాష్ట్రంలో సాగయ్యే భూమిలో అన్ని నీటి వనరులూ కలుపుకున్నా 40 శాతం విస్తీర్ణానికే సాగునీటి వసతి ఉంది. ప్రభుత్వాలు కనబరిచిన చిన్ననీటి వనరుల నిర్లక్ష్యం వలన వాటి పరిధిలో అంతకంతకూ సాగు తగ్గుతోంది. ప్రాజెక్టులు కడుతున్నామని ఏలికలు ప్రచారం చేసుకుంటుండగా కాల్వల కింద సాగు పెరిగింది లేదు. క్రమేపి తగ్గుతోంది. రాష్ట్ర విభజన జరిగిన 2014లో కాల్వల కింద సాగు 18.82 లక్షల హెక్టార్లు కాగా నేడు 13.24 లక్షల హెక్టార్లకు క్షీణించింది. టిడిపి, వైసిపి రెండు ప్రభుత్వాల్లోనూ క్షీణత కొనసాగింది. బనకచర్ల వంటి బాహుబలి స్కీంలను చూపించి ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తారన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది. వెనుకబడ్డ రాయలసీమ, ఇతర కరువు పీడిత ప్రాంతాల్లో ప్రాధాన్యత కలిగి ఇప్పటికే చేపట్టిన తెలుగుగంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, వెలుగొండ ఇత్యాది ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి పూర్తి చేయాలన్న డిమాండ్ సహేతుకమైనది. ప్రతిపాదిత బనకచర్ల వలన ఆయా ప్రాజెక్టులకు కృష్ణా ట్రిబ్యునల్స్ ద్వారా ఉమ్మడి రాష్ట్రంలో కల్పించిన హక్కులకు భంగం వాటిల్లుతుందన్న ఆవేదనకు ప్రభుత్వం నుంచి సమాధానం లేదు. తెలంగాణ ప్రభుత్వం బనకచర్లను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ తరుణంలో కూటమి ప్రభుత్వం నేల విడిచి సాము చేసే విన్యాసాలను విడనాడి రాష్ట్ర, వెనకబడ్డ ప్రాంతాల ప్రజల ప్రయోజనాలకు కట్టుబడాలి. ఆ దిశగా ప్రజలే ప్రభుత్వాన్ని కదిలించాలి.

మంచి మాట



మన పాఠ్యగ్రంథాలు యుద్ధాల్ని కీర్తిస్తాయి. వాటి దుర్మార్గాల్ని దాచిపెడతాయి. అవి మన పిల్లల హృదయాల్ని విద్వేషమయం చేస్తాయి. నేనైతే...యుద్ధాన్ని కాదు, శాంతిని బోధిస్తాను. ద్వేషాన్ని కాదు, ప్రేమను వారిలో నింపుతాను.

- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

Albert Einstein

అమెరికన్ అణు రియాక్టర్లు - ప్రమాదంలో ప్రజా ప్రయోజనాలు

విశ్లేషణ



ప్రబీర్ పుర్కాయస్థ

అణు ఇంధన రంగంలో అమెరికన్ ప్రైవేటు పెట్టుబడులకు మార్గం సుగమం చెయ్యడానికి వీలుగా మోడీ ప్రభుత్వం మన చట్టాలను సవరించేందుకు సిద్ధపడుతున్నదని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (మే 19), తదితర వార్తా పత్రికలు వెల్లడిచేశాయి. అణు ఇంధన ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన యంత్ర సాధనాల దిగుమతులతో పాటు ప్రతిపాదిత ప్లాంట్ల యాజమాన్య హక్కుల విషయమై కూడా చట్టాలలో మార్పులు తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని వార్తా మాధ్యమాలు వివరించాయి. అణు ప్రమాదాలు సంభవిస్తే పౌర నష్టాలను భరించడానికి ఉద్దేశించిన 2010 నాటి చట్టం, అణు ఇంధన శక్తి చట్టం-1962లో సర్కారు వారు సవరణలు తీసుకు రానున్నారని ఆ వార్తా కథనాలు సూచిస్తున్నాయి. పార్లమెంట్‌ను ఉద్దేశించి నిర్మలా సీతారామన్ చేసిన బడ్జెట్ ప్రసంగంలో ఉదహరించినట్లు అణు ఇంధన రంగంలో ప్రైవేటు పెట్టుబడులు అవసరం అయ్యాయని, కొత్తగా నెలకొల్పనున్న చిన్న తరహా అణు రియాక్టర్ల కేంద్రాల (యస్.యం.ఆర్) యాజమాన్య హక్కులు ప్రైవేట్ సంస్థలకు దఖలు పరచడానికి అనువుగా 1962 నాటి అణు ఇంధన శక్తి చట్టాన్ని కూడా మోడీ సర్కారు సవరించే అవకాశం ఉన్నదని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక నివేదించింది.

అణు ఇంధనానికి సంబంధించిన రెండు చట్టాలలో తీసుకురానున్న సవరణలు ఎవరికి ప్రయోజనం కలిగిస్తాయన్న ప్రశ్నతో పాటు అణుశక్తి కేంద్రాల స్థాపనలో మన దేశానికి లేని, అమెరికా దగ్గర ఉన్న ప్రత్యేకమైన నైపుణ్యం ఏమిటని కూడా మనం ప్రశ్నించాలి. అణుశక్తి ఉత్పత్తిలో అమెరికన్ ప్రైవేటు కంపెనీలు ఈ మధ్య కాలంలో సాధించిన మనం ఎరుగని ప్రత్యేక ప్రగతి ఏమన్నా ఉన్నదా? ఉంటే తప్పకుండా మనం అలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి మన పౌర నష్టాల పరిహార చట్టాన్ని పలుచన చేస్తున్నాం అన్నా...దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఈ నాటి వరకు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అణు ఇంధన రంగాన్ని ప్రైవేటు యాజమాన్యానికి అప్పగిస్తున్నాం అన్నా అర్థం ఉండేదేమో. అలాంటి అవకాశాలు ఏమీ లేకుండానే మనం అమెరికన్ ప్రైవేటు వ్యాపార ప్రయోజనాల కోసం ఇంత ఉదారంగా మినహాయింపులు ఇవ్వడానికి దేనికి తహతహలాడుతున్నాం? ప్రజా ప్రయోజనాలకు, భద్రతకు నికరమైన రక్షణ కల్పించే చర్యలు చేపట్టకుండా హానికరమైన ఉత్పత్తుల తయారీకి ప్రైవేటు పరిశ్రమలకు అనుమతి ఇచ్చిన మూలంగా చవిచూసిన దారుణ పర్యవసానాలు ఏమిటో భోపాల్ విష వాయవుల ప్రమాదానంతరం మనం అనుభవించాం. చెర్నోబిల్ (రష్యా), ఫుకుషిమా (జపాన్) అణు కేంద్రాలలో ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆ ప్రమాద తీవ్రత భోపాల్ విష వాయు ఉదంతం మాదిరి స్థానికానికే పరిమితం కాకుండా జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా పెను ప్రభావం చూపిస్తాయి. ఆ ప్రభావాలు సుదీర్ఘ కాలంపాటు వెంటాడతాయి.

ఇప్పుడు ఒక్కో ప్రశ్నకు తగిన జవాబు ఏమిటో పరిశీలిద్దాం. ప్రస్తుతం అమెరికన్ ప్రైవేటు అణు పరిశ్రమలు మన దేశానికి ఆధునిక సాంకేతిక ఉత్పత్తి పరిజ్ఞానాన్ని అందివ్వనున్నాయా? మన దగ్గర లేని ఏ సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడానికి మనం రూపొందించుకున్న పౌర నష్ట పరిహారాల చట్టాన్ని సడలించాలనుకుంటున్నాం? మనం ఉదారంగా ఏ అమెరికన్ కంపెనీలకు ఇంత భారీ రాయితీలు ఇవ్వడానికి సిద్ధపడుతున్నాం? అమెరికా గత 25 సంవత్సరాలలో కేవలం మూడంటే మూడు, అణు కేంద్రాలను నెలకొల్పి వినియోగంలోకి తెచ్చుకున్నది. టెన్నిస్ వ్యాలీ అథారిటీ ఆధ్వర్యంలో వాట్స్ బార్ యూనిట్-2ను 2016లో వినియోగంలోకి తీసుకు వచ్చింది. తదనంతరం జార్జియాలో ఓగ్‌టెల్ యూనిట్1, యూనిట్2 పేరిట మరో రెండు అణు కేంద్రాలను వరుసగా 2023, 2024 సంవత్సరాలలో వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ మూడు అణు కేంద్రాలను 'వెస్టింగ్ హౌస్' అనే ప్రైవేటు అమెరికన్ కంపెనీ నెలకొల్పింది. 2023లో వినియోగంలోకి వచ్చిన ఓగ్ టెల్ యూనిట్ 1 నిర్మాణం పూర్తి చేయ్యడానికి 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి పదిహేనేళ్ళ సమయం పట్టింది. నిర్మాణ వ్యయం తొలి అంచనాల కన్నా రెట్టింపయి 37 బిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి వచ్చింది.



యస్.యం.ఆర్ లు నెలకొల్పే పేరిట అమెరికన్ కంపెనీలు కొత్తగా ఇవ్వజూపుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అంటూ ఏమీ లేదు. దక్షిణ కొరియా, చైనా, రష్యా, భారతదేశాలు ఇప్పుడు ఈ కంపెనీలకు కావాల్సిన మార్కెట్లు. చైనా, రష్యా దేశాలు ఆ కంపెనీలను తమ దేశంలో అడుగు పెట్టనివ్వవు. ప్రస్తుతం రాజకీయ సంక్షోభంలో ఉన్న దక్షిణ కొరియాలో ఇప్పటికిప్పుడు అవకాశాలు లేవు. కాబట్టి అమెరికన్ కంపెనీలు మన దేశం మీద కన్ను వేశాయి. దేశీయంగా అణు పరిజ్ఞానం కలిగి, అణు కేంద్రాలు స్వయంగా నెలకొల్పుకోగలిగిన సామర్థ్యంగల మన దేశం అమెరికన్ కంపెనీలకు ఆ అవకాశం ఎందుకు ఇవ్వాలి? అది కూడా ప్రమాదం సంభవిస్తే ఆ కంపెనీలకు నష్ట పరిహారం చెల్లించాల్సిన బాధ్యత లేకుండా చట్ట సవరణ చేసి మరీ ఎందుకు ఆహ్వానించాలి?

దక్షిణ కరోలినా రాష్ట్ర ఎలక్ట్రిక్ అండ్ గ్యాస్ అథారిటీ కూడా ఇదే 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి రెండు ఎ.పి 1000 యూనిట్ల అణు కేంద్రాల నిర్మాణానికి కాంట్రాక్ట్ ఇచ్చింది. ఈ రెండు కేంద్రాలు 2020 నాటికి వినియోగంలోకి రావాలి. కానీ వెస్టింగ్ హౌస్ కంపెనీ ఈ అణు కేంద్రాల నిర్మాణానికి 9 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాక ఇక తమ వల్ల కాదని చేతులు ఎత్తేసింది. ఆర్థిక సమస్యల రీత్యా దివాళా తీసి తిరిగి దివాళా చట్టం చాప్టర్ 11 కింద రక్షణ పొంది 2018లో మరలా ఉనికిలోకి వచ్చింది. అణు కేంద్రాల నిర్మాణంలో పక్కా డిజైన్లు, పటిష్టమైన ప్రణాళిక, పరిమిత వ్యయం, నిర్ధారిత సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేయడం అమెరికన్ కంపెనీలకు పెట్టింది పేరనేది కేవలం ప్రచార పటాటోపం అని వెస్టింగ్ హౌస్ రుజువు చేసింది.

అణు కేంద్రాల నిర్మాణంలో బాగా పేరు మోసిన రెండు అమెరికన్ ప్రైవేటు కంపెనీలైన జి.ఇ, వెస్టింగ్ హౌస్‌లు దివాళా తీసిన కంపెనీలే. జి.ఇ కంపెనీ అణు విభాగాన్ని జపాన్‌కు చెందిన హిటాచీ కంపెనీ స్వాధీనం చేసుకుంటే, ఉత్తర అమెరికాలో అతి పెద్ద ఇంధన వ్యాపార సంస్థ అయిన కెనడాకు చెందిన బ్రూక్‌ఫీల్డ్ కంపెనీ వెస్టింగ్ హౌస్ అణు విభాగాన్ని స్వాధీనం చేసుకున్నది. ఒకసారి దివాళా ఎత్తి జాపాన్, కెనడా దేశాల స్వాధీన పెట్టుబడులతో తిరిగి వాణిజ్య కార్యకలాపాల కోసం తెరిచిపెట్టిన ఈ రెండు కంపెనీలు అణు కేంద్రాల నిర్మాణంలో మన దేశానికి కొత్తగా ఏం ఒరగబెడతాయి?

మధ్య తరహా అణు కేంద్రాల (యస్.యం.ఆర్) గురించి అమెరికా ఊదరగొట్టుడు ప్రచారం చేస్తుంటే, మోడీ ప్రభుత్వం వంత పాడుతున్నది. సంకేతికంగా చూస్తే ఈ రియాక్టర్లు కొత్తగా ఎలాంటి ప్రధానమైన మార్పులు తీసుకొచ్చేవి కాదు. ఉత్పత్తి సామార్థ్యాన్ని తగ్గించి, భవిష్యత్తులో అవసరాలకు తగినట్లు ఇలాంటివి ఎన్ని కావాలంటే అన్ని నెలకొల్పుకోవచ్చు అంటూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సమర్థింపు వాదనలు పసలేనివి. 300-500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి నిర్దేశించిన ఈ అణు కేంద్రాలు సర్కారు వారు వాదిస్తున్నట్లు చిన్న చిన్న (అణు) విద్యుత్ కేంద్రాలు కాదు. భారీ అణు విద్యుత కేంద్రాలు నెలకొల్పడానికి భారీగా వ్యయం చెయ్యాల్సి వస్తుంది. దాని మూలంగా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు అధికంగా ఉంటుంది. అదే యస్.యం.ఆర్ ల ద్వారా అయితే ఉత్పత్తి ఖర్చు తగ్గతుంది అనే వాదన కూడా కేవలం ఊహ మాత్రమే. పైన చెప్పుకున్నట్లు అణు కేంద్రాల నిర్మాణానికి అయిన వ్యయం ప్రాథమిక అంచనాల కన్నా రెట్టింపు అయితే అప్పుడు ప్రభుత్వం చేస్తున్న లాభనీతి వాదన అంతేసంగతులు. అలాగే ముందు మధ్యతరహా కేంద్రాలను స్థాపించుకుని భవిష్యత్ అవసరాల రీత్యా కేంద్రాల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. తద్వారా నిర్మాణ, నిర్వహణా వ్యయాలు భారీగా ఆదా చేసుకోవచ్చు అనే వాదన కూడా అణు ఇంధన పరిశ్రమల వరకు చూస్తే రుజువుకి నిలబడేది కాదు.

అమెరికన్ కంపెనీలు అణు ఇంధన ప్లాంట్ల సామర్థ్యాన్ని 500 మెగావాట్ల నుండి 1600 మెగా వాట్లకు పెంచిన సందర్భంలో సంక్లిష్టమైన డిజైన్లు, మార్పులతో ఖర్చులు తడిపి మోపెడు అయ్యాయి. ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. 'త్రీ మైల్ ఐలాండ్' (అమెరికా), ఫు-కుషిమా (జపాన్) అణు కేంద్రాలలో సంభవించిన ప్రమాదాలకు దారి తీసిన పరిస్థితులు ఇవే.

అణు ప్రమాదం అంటూ జరిగితే చెల్లించుకునే మానవ మూల్యం అంతా ఇంతా కాదు. బాధితులకు పరిహారం చెల్లించడానికి కంపెనీలు దివాళా ఎత్తాల్సిందే. అయినప్పటికీ బాధితులకు నామ మాత్రపు పరిహారమే చెల్లించగలుగుతాయి.

అణు ప్రమాదం జరిగితే నష్ట పరిహారాన్ని ఆ అణు కేంద్ర యజమాన్యాలు, అలాగే నిర్మాణ సామాగ్రి సరఫరా చేసిన కంపెనీలు భరించాలని ప్రస్తుత చట్టం నిర్దేశిస్తుంది. సరఫరా కంపెనీలు, కంపెనీ యజమాన్యాలను ఈ బాధ్యత నుండి తప్పుకునే వీలు కల్పించేందుకు మోడీ ప్రభుత్వం తగిన సవరణలు తీసుకురానున్నదని సంకేతాలు అందుతున్నాయి. ఇది ప్రజా ప్రయోజనాలకు, దేశ ప్రయోజనాలకు నష్టం.

భోపాల్‌లో నెలకొల్పిన అమెరికన్ కంపెనీ 'యూనియన్ కార్బైడ్' నుండి మిథైల్ ఐసో సైనేట్ (మిక్) విష వాయువులు వెలువడి వందలాది మంది మరణించి వేలాది మంది తీవ్ర అనారోగ్యాలకు, నవజాత శిశువులు అంగ వైకల్యాలకు గురైన సంగతి మీకు గుర్తుండే ఉంటుంది. ఇంతటి తీవ్ర స్థాయి ప్రమాదం సంభవించినా యూనియన్ కార్బైడ్ చెల్లించిన నష్ట పరిహారం నామమాత్రమే. కేంద్ర ప్రభుత్వం, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలే ఎక్కువ భారాన్ని భరించాయి. ఈ నేపథ్యంలోనే అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకునేట్లయితే ప్రమాదాలు సంభవిస్తే నష్ట పరిహారాన్ని పూర్తిగా అణు కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టిన కంపెనీలు, ప్లాంట్ల నిర్మాణానికి సామాగ్రిని సరఫరా చేసిన కంపెనీలు భరించాలన్న క్లాజు ఉండాలని వామపక్ష పార్టీలు పట్టుబట్టాయి. తదనంతర కాలంలో ఈ మేరకు చట్టం రూపొందించారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం ఈ క్లాజును సవరించాలని చూడడం అమెరికన్ కంపెనీలకు లబ్ధి చేకూర్చడానికే తప్ప దేశ ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలు పరిరక్షించేందుకు కాదు. కాబట్టి ఇలాంటి దుర్మార్గమైన సవరణలను వ్యతిరేకించాలి.

ప్రమాదం అంటూ సంభవిస్తే అది నాసిరకం నిర్మాణ సామాగ్రిని సరఫరా చేసిన కంపెనీలు, నిర్మాణ-నిర్వహణ చేపట్టిన కంపెనీలే నష్ట పరిహారం చెల్లించాల్సి రావడం సహజ న్యాయ సూత్రం కదా. కానీ అమెరికన్ కంపెనీలు మీ చట్టంలో ప్రమాదానికి మమ్మల్ని బాధ్యులు చేసే క్లాజు ఎత్తివెయ్యమని మోడీ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకు వస్తున్నాయి. నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత నుండి తప్పించుకోవాలని చూస్తున్నాయి. అణు ఇంధన కేంద్రాల స్థాపనలో నిర్మాణ సామాగ్రి తయారీలో అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలకు విశిష్ట అనుభవం ఉన్నదని బలంగా ప్రచారం జరుగుతున్నది.

ఈ ప్రచారంలో వాస్తవాలు ఏమిటో ఇప్పుడు పరిశీలిద్దాం. అమెరికన్ అణు ఇంధన పరిశ్రమల విషయానికి వద్దాం. ఈ మధ్యకాలంలో అమెరికాలో నెలకొల్పిన 'ఓగ్ టెల్' ప్లాంట్ నిర్మాణానికి అయిన ఖర్చు 37 బిలియన్ డాలర్లు. అంటే ఒక కిలోవాట్ విద్యుత్ ఉత్పత్తికి పెట్టే ఖర్చు 10,784 అమెరికన్ డాలర్లు. ఈ ప్లాంట్ ఉత్పత్తి చేసే ప్రతి మెగావాట్ విద్యుత్‌కి అయ్యే వ్యయం 170 నుండి 180 అమెరికన్ డాలర్లు. అదే ఒక కిలోవాట్ పవన, సౌర విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు 1500 నుండి 2000 డాలర్లు మాత్రమే. అంటే ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు 27 నుండి 92 డాలర్లు మాత్రమే. ఇవన్నీ 'లాజార్డ్' అనే అమెరికన్ ఫైనాన్షియల్ కంపెనీ కట్టిన లెక్కలే. ఈ వివరాలను బట్టి పవన-సౌర విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు కన్నా అణు విద్యుత్ ఉత్పత్తికి రెట్టింపు ఖర్చు చెయ్యాల్సి వస్తుందని స్పష్టమవుతుంది. నిర్మాణ వ్యయంలో ఫ్రాన్స్ కూడా అమెరికాతో తీసిపోలేదు. ఇక ఇంగ్లాండ్ అయితే ఈ రంగం నుండి దాదాపు తప్పుకున్నట్లే.

భారత్, చైనా, దక్షిణ కొరియా, రష్యా దేశాలు దేశీయంగానే అణుకేంద్రాలను నెలకొల్పుకున్నాయి. ఈ నిర్మాణాలకు అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాల సహకారం కూడా ఏమీ తీసుకోలేదు. పై నాలుగు దేశాలూ ఇప్పటికీ దేశీయంగా అణు కేంద్రాలను నిర్మించుకునే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ మధ్య కాలంలోనే మన దేశం కాక్రపార్‌లో 700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంగల రెండు అణు విద్యుత్ కేంద్రాలను నెలకొల్పింది. మధ్యతరహా అణు కేంద్రాలను 500 మెగావాట్ల సామర్థ్యంతో (యస్.యం.ఆర్) నెలకొల్పడానికి అమెరికన్ కంపెనీల మీద ఆధారపడే బదులు 700 మెగావాట్ల సామర్థ్యంగల ప్లాంట్లను నెలకొల్పుకున్న మనమే 500 మెగావాట్ల సామర్థ్యానికే పరమితం అయిన ప్లాంట్లను ఎందుకు నెలకొల్పుకోకూడదు. అయినా 500 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యమే యస్.ఆర్.యం లకు ప్రామాణికమని ఎవరు నిర్ణయించారు? 700 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంగల అణు కేంద్రాలు, యస్.యం.ఆర్ లు ఎందుకూ కాకుండా పోతాయి. అది నిర్ణయించుకోవాల్సింది మనమే.

యస్.యం.ఆర్ లు నెలకొల్పే పేరిట అమెరికన్ కంపెనీలు కొత్తగా ఇవ్వజూపుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అంటూ ఏమీ లేదు. దక్షిణ కొరియా, చైనా, రష్యా, భారతదేశాలు ఇప్పుడు ఈ కంపెనీలకు కావాల్సిన మార్కెట్లు. చైనా, రష్యా దేశాలు ఆ కంపెనీలను తమ దేశంలో అడుగు పెట్టనివ్వవు. ప్రస్తుతం రాజకీయ సంక్షోభంలో ఉన్న దక్షిణ కొరియాలో ఇప్పటికిప్పుడు అవకాశాలు లేవు. కాబట్టి అమెరికన్ కంపెనీలు మన దేశం మీద కన్ను వేశాయి. దేశీయంగా అణు పరిజ్ఞానం కలిగి, అణు కేంద్రాలు స్వయంగా నెలకొల్పుకోగలిగిన సామర్థ్యంగల మన దేశం అమెరికన్ కంపెనీలకు ఆ అవకాశం ఎందుకు ఇవ్వాలి? అది కూడా ప్రమాదం సంభవిస్తే ఆ కంపెనీలకు నష్ట పరిహారం చెల్లించాల్సిన బాధ్యత లేకుండా చట్ట సవరణ చేసి మరీ ఎందుకు ఆహ్వానించాలి? ఫ్రెంచి కంపెనీ ఒక అణు ఇంధన కేంద్రాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చింది. ఈ ఒప్పందం ఇంకా కార్యరూపం దాల్చలేదు. కానీ ఫ్రెంచి కంపెనీ అమెరికన్ కంపెనీలు డిమాండ్ చేస్తున్నట్లు నష్ట పరిహార చెల్లింపు బాధ్యత నుండి తప్పించమని అడగలేదు.

ఇలాంటి నేపథ్యంలో ప్రజా ప్రయోజనాలను, దేశ ప్రయోజనాలను ఫణంగా పెట్టి మోడీ ప్రభుత్వం అమెరికన్ కంపెనీల డిమాండ్లకు తలొగ్గి మరీ అణు కేంద్రాల నిర్మాణ ఒప్పందాలు కుదుర్చుకోవాల్సిన అవసరం ఏమాత్రం లేదు. అందుకే ఇలాంటి దగాకోరు ఒప్పందాలను దేశ ప్రజానీకం ముక్త కంఠంతో వ్యతిరేకించాలి.

(వ్యాస రచయిత 'న్యూస్ క్లిక్' సంపాదకులు)

★

అమ్మవారా? వ్యాధా?

కామన్ సెన్స్

ఎం. యుగంధర్ బాబు

ప్రపంచంలో ప్రతి సంస్కృతి, నాగరికత మనిషికి సంక్రమించే వ్యాధులకు ఏదో రకమైన ముఢనమ్మకాలను ఆపాదిస్తూ ఉంటుంది. పూర్వకాలంలో ఈ వ్యాధుల గురించి శాస్త్రీయ అవగాహన లేనప్పుడు, వ్యాధులు దేవతల యొక్క కోప, ప్రకోపాలని భావించే వాళ్ళు. ఆ దేవతలను ప్రసన్నం చేసుకుంటే వ్యాధి తగ్గుతుందని భావించి అందుకోసం బలులిచ్చి, పూజలు, జాతరలు చేసేవాళ్లు (ఇప్పటికీ జాతరలు చాలా చోట్ల జరుగుతూనే ఉన్నాయి). తరం నుండి మరో తరానికి వారసత్వంగా వచ్చేసరికి నమ్మకాలు ప్రబలి కొండొకచో మూఢ నమ్మకాలుగా తయారవుతాయి. ఈ నమ్మకాలు ప్రజలలో ఒక భాగం అవుతాయి. మన భారతదేశంలో విస్తారమైన నమ్మక వ్యవస్థ నిర్మించబడి ఉంది. రకరకాల వ్యాధుల గురించి రకరకాల నమ్మకాలు ఉన్నాయి. అలాంటి నమ్మకాలలో ఇప్పటికి కూడా ప్రబలంగా, సజీవంగా ఉన్న వ్యాధి చికెన్ పాక్స్ (అమ్మవారు).

ఈ చికెన్ పాక్స్ వ్యాధిని 'అమ్మ పోయడం, అమ్మోరు పోయడం, అమ్మ తల్లి వచ్చింది, అమ్మోరు, ఆటలమ్మ, చిన్నమ్మ వారు, శీతాలమ్మ, మాత' ఇలా రకరకాల పేర్లతో అనేక ప్రాంతాలలో అమ్మవారి ప్రభావంగా భావిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక మూఢనమ్మకాలతో ఈ చికెన్ పాక్స్ ముడిపడి ఉంది. కానీ ప్రపంచంలో ఎక్కడా లేనన్ని అపోహలు మన దేశంలో ఈ చికెన్ పాక్స్ చుట్టూ అల్లుకొని ఉన్నాయి. మారెమ్మ, గంగమ్మలతో ముడివడి చికెన్ పాక్స్ ఆ మాతకు, తల్లికి వచ్చిన కోపంగా భావిస్తారు ('అమ్మోరు' సినిమాలో మీరు చూసే ఉంటారు).

ప్రకృతిని ఆరాధించడం సర్వసాధారణం. కానీ ప్రతి సమస్యని, అనారోగ్యాన్ని కూడా నమ్మిన దేవతలతో ముడిపెట్టి చూడడం సాధారణమైపోయింది. ఈ వ్యాధి వైరస్ అనే విషయం చదువుకున్న వారికి తెలిసినా చాలామంది పసుపు నీళ్లు, పత్యాలు అని పాటిస్తూ ఉంటారు (పుస్తకాల్లో, పాఠాల్లో అది వైరస్. ఇంట్లో అయితే అమ్మవారు అది సంగతి, అదీ భయం). పల్లెల్లో అమ్మవారికి కోడిని బలి ఇవ్వడం, వ్యాధి సోకిన పిల్లలకైతే తల్లిపాలు ఇవ్వకపోవడం, పోత పాలు పట్టడం, చెవుల్లో ముక్కుల్లో నూనె చుక్కలు వేయడం, తీర్థాలు పసుపు నీళ్ల పట్టడం, వేపాకు ముద్దలు తినిపించడం లాంటివి చేస్తూ ఉంటారు.

ఈ చికెన్ పాక్స్ వ్యాధిని 'అమ్మ పోయడం, అమ్మోరు పోయడం, అమ్మ తల్లి వచ్చింది, అమ్మోరు, ఆటలమ్మ, చిన్నమ్మ వారు, శీతాలమ్మ, మాత' ఇలా రకరకాల పేర్లతో అనేక ప్రాంతాలలో అమ్మవారి ప్రభావంగా భావిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక మూఢనమ్మకాలతో ఈ చికెన్ పాక్స్ ముడిపడి ఉంది. కానీ ప్రపంచంలో ఎక్కడా లేనన్ని అపోహలు మన దేశంలో ఈ చికెన్ పాక్స్ చుట్టూ అల్లుకొని ఉన్నాయి.

పూజలు, బలులు, ఉపవాసాలు, జాగారాలు, దిష్టి తీయడం ఈ తతంగంలో భాగమే. చికెన్ పాక్స్ వచ్చినప్పుడు దద్దుర్లు దురద పెడుతూ ఉంటుంది. రోగిని పచ్చి వేపాకుపై పడుకోబెడితే దురద ఇంకా ఎక్కువవుతుంది. వ్యాధి సోకిన వారికి అమ్మవారి పేరుతో రోజుల తరబడి స్నానం చేయకపోతే నీటి బుడ్డలలో బ్యాక్టీరియా చేరి మరింత ప్రమాదంగా మారుతుంది. చికెన్ పాక్స్‌ని ఆటలమ్మవారు, చిన్నమ్మవారు అంటారు కదా, ఆటలాడుతే పోతుందిలే అనుకుంటారు. మూఢనమ్మకాలతో వైద్యం చేయించకపోతే ఇతర సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు బిడ్డ మరణించే ప్రమాదం కూడా ఉంది.

చికెన్ పాక్స్ సాధారణంగా పిల్లల్లో కంటే పెద్దవాళ్లలో తీవ్రంగా ఉంటుంది. ఓ మోస్తరుగా పసుపు యాంటిసెప్టిక్‌గా ఉపయోగపడుతుంది. కానీ దురద నుండి ఉపశమనం ఇవ్వదు. ఈ వ్యాధి సోకినప్పుడు శరీరం, చర్మం, పక్క బట్టలను శుభ్రంగా ఉంచుకోవాలి. జ్వరానికి, దురదకు వైద్యులు సూచించిన మందులను వాడాలి. పిల్లల గోళ్లు కత్తిరించి, పలుచని బట్టలు చేతికి చుడితే వాళ్ళు గోకేసుకోకుండా ఉంటారు. తేలికగా అరిగే బలవర్ధకమైన ఆహారం వ్యాధి సోకిన వారికి ఇవ్వాలి. అంతేగాని ఉపవాసం ఉండకూడదు.

శాస్త్రం ఏం చెప్తుంది అంటే ఈ చికెన్ పాక్స్ 'వరిసెల్లో జోస్టర్ వైరస్' వల్ల కలిగే అంటువ్యాధి. ఈ వ్యాధి సోకినప్పుడు చిన్న దురద బొబ్బలను ఏర్పరిచే చర్మపు దద్దుర్లు ఏర్పడతాయి. అవి చర్మాన్ని కప్పివేస్తాయి. ఛాతీ, వీపు, ముఖంపై ప్రారంభమవుతుంది. తర్వాత శరీరంలోని మిగిలిన భాగాలకు వ్యాపిస్తుంది. దద్దుర్లతో పాటు జ్వరం, అలసట, తలనొప్పి వంటి ఇతర లక్షణాలు ఉంటాయి. ఐదు రోజుల నుంచి ఈ ఏడు రోజులు వరకు దీని ప్రభావం ఉంటుంది.

ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తి నోటి నుండి వెలువడే తుంపర్ల ద్వారా, శరీరంపై ఉన్న నీటి పొక్కుల స్రావాల ద్వారా పక్కనున్న వారికి ఈ వైరస్ వ్యాపిస్తుంది. ఎండిపోయి చెక్కు కట్టిన చర్మం వల్ల హాని లేదు. ఇలాగా ఈ అంటి వ్యాధి పట్ల జాగ్రత్త వహించి సరైన చికిత్స చేయించాలి. అభివృద్ధి చెందిన దేశాల లో చికెన్ పాక్స్‌కి వ్యాక్సిన్లు 1990లో వాడకంలోకి వచ్చింది. గత పదేళ్లుగా మనం దేశంలో కూడా వారిసెల్లో వ్యాక్సిన్ వాడుకలోకి వచ్చింది. ప్రభుత్వాలు ఉచిత టీకాల జాబితాలో దీనిని చేర్చకపోయినా విరివిగా అందుబాటులో ఉంది.



ఈ అమ్మవార్ల గురించి మరొక విషయం మీకు చెప్పాలి. నా చిన్నప్పుడు అంటే దాదాపు 1976 ప్రాంతంలో మా ఊర్లో గోడల పైన స్టెన్సిల్ కటింగ్ రేకు ఫ్రేములపై నీలిమందు రంగు పూసి ఓ ప్రకటనను గోడలపై రాశారు. పూర్తి ప్రకటన గుర్తు లేకపోయినా విషయం గుర్తుంది. అదేమిటంటే "పెద్దమ్మ వారు.. మసూచి ఆనవాళ్లు తెలిపిన వారికి వెయ్యి రూపాయల బహుమతి" అని. అదేదో ఆనవాళ్లు కనిపెట్టేసి, చెప్పేసి ఆ బహుమతి ఏదో నాకే వస్తే బాగుండునని ఆశ నాకు కలిగింది. కొన్నాళ్ళకి ఆ బహుమతిని పది వేల రూపాయలు దాకా పెంచారు (ఎంత పొగరు వీళ్లకు?! అనుకున్నా. అది పొగరు కాదని, సైన్స్ ఇచ్చిన భరోసా అని తర్వాత అవగాహన కలిగింది). అప్పట్లో "ఆ పెద్దమ్మ వారు ఎవరో, మాకు ఎవరికి కనిపించకుండా ఎక్కడ దాక్కున్నారో?? 'ఏదో నాకు గాని నా స్నేహితులకు గాని ఆ మాటకొస్తే మా ఊరిలో ఎవరికీ దొరకలేదు. బహుమతి కూడా అందలేదు. అది వేరే సంగతి అనుకోండి.

తర్వాత తర్వాత తెలిసింది. పెద్ద అమ్మవారు అంటే అతి భయంకరమైన అంటు వ్యాధి అయిన "మసూచి" అని (పెద్దమ్మవారు, స్ఫోటకం, స్మాల్ పాక్స్ అని కూడా అంటారు). ఆ "పెద్ద అమ్మవారిని" ఈ భూమండలం నుండి తొలగించారని, నిర్మూలించారని, ఇకపై ఆ వ్యాధి ఎవరిని బాధించదని తెలిసింది.

దాదాపు మూడు వేల సంవత్సరాలుగా ప్రపంచాన్ని గడగడలాడించి, కోట్ల మందిని పొట్టను పెట్టుకున్న "మసూచి" (స్మాల్ పాక్స్) అంటువ్యాధి నిరోధించడానికి డాక్టర్ ఎడ్వర్డ్ జెన్నర్ 1796లో వ్యాక్సిన్‌ను కనుగొన్నారు. ఆ వ్యాక్సిన్ గురించి పూర్తిగా ప్రజలకు అర్థమై, అవగాహన చేసుకొని, నమ్మకం పెంచుకొని, వ్యాక్సిన్ అందుబాటులో వచ్చి, అందరూ వ్యాక్సిన్ తీసుకొని ఆ వ్యాధిని పూర్తిగా తొలగించడానికి దాదాపు 200 ఏళ్లు పట్టింది. అంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత 1980లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) భూమిపై మసూచి వ్యాధి పూర్తిగా తొలగి పోయిందని ప్రకటించింది. అంటే ఇకపై భూమిపై ఎవరికి మసూచి వచ్చే అవకాశం లేదన్నమాట.

ఇలాగే రానున్న కాలంలో చికెన్ పాక్స్‌ను కూడా ఈ భూమిపై నుండి పంపించవచ్చు. కాబట్టి ఇవన్నీ వ్యాధులే తప్ప అమ్మవారి కోపతాపాలు, ఆటలు కాదని ప్రజలు గ్రహించాలి.

మతాధిపతులైనా, పీఠాధిపతులైనా, బాబాలైనా జబ్బు వస్తే డాక్టర్ని సంప్రదించాలి తప్ప మంత్రాలు, తాయెత్తులు, పూజలతో, పవిత్ర జలాలతో, ప్రార్థనలతో, యజ్ఞ యాగాదులతో ఎవరూ నయం చేయలేరని చరిత్ర నిరూపించింది. 'కరోనా' దాన్ని మరొకసారి బల్లగుద్ది ప్రపంచానికి చాటి చెప్పింది.

/'జనవిజ్ఞానం' సౌజన్యంతో/

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

17 మంది యావజ్జీవ ఖైదీల విడుదల

- రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీల విడుదలకు క్షమాభిక్ష పెట్టాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించినట్లు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిబంధనలు అనుసరించి ప్రత్యేక క్షమాభిక్ష మంజూరు చేయాలన్న హోం శాఖ ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. విడుదలైన తరువాత మళ్లీ ఏవైనా క్రిమినల్ చర్యలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే క్షమాభిక్షను రద్దు చేస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో, ఆదివాసీ ప్రాంతాలకు ఆర్‌ఓ ప్లాంట్‌లతో సురక్షిత తాగునీటిని సరఫరా కోసం రూ.5.75 కోట్లు, చిత్తూరు జిల్లా కుప్పంలో 533 ఆవాసాలకు నీటిని అందిస్తున్న 15 వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లకు రూ.8.22 కోట్లు చెల్లించనున్నట్లు చెప్పారు. హోం శాఖ పరిధిలోని 248 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుల్ ఉద్యోగోన్నతులు కలిపించినట్లు చెప్పారు. కడప జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపామన్నారు. ఎపి పోలీస్ అకాడమీ ఏర్పాటుకు ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలోని పిన్నమరెడ్డిపల్లి, న్యూగొండపల్లి గ్రామాల్లో 94.49 ఎకరాలు ప్రభుత్వ భూమిని హోం శాఖకు కేటాయించినట్లు చెప్పారు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం వంగూరులో మాజీ ఐఎఎస్ అధికారి కసరనేని దమయంతి 10.88 ఎకరాలను హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్‌కు దానంగా ఇవ్వనుండటంతో స్టాంపు డ్యూటీ 10.54 లక్షలు, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి మినహాయింపు ఇచ్చినట్లు చెప్పారు. విశాఖలో చేపట్టిన హరిత హోటల్ యాత్రీ నివాస్ ఆధునీకరణ పనులకు ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం బిల్లుల చెల్లింపులకు ఆమోదం తెలిపామన్నారు. అమరావతిలో క్యాంటం వ్యాలీని స్థాపించి, క్యాంటం కంప్యూటింగ్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో పరిశోధనలను ముందుకు తీసుకువెళ్లేందుకు ఐఐటి మద్రాసు, టిసిఎస్, ఐబిఎం వంటి సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు. ఇందుకు 50 ఎకరాల భూమి కేటాయించనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర నిర్వహణలో ప్రపంచ రికార్డు సాధించేందుకు ఎపిఎంఎస్ఐడిసి, జిల్లా స్థాయి కమిటీలు, ఇతర విభాగాలు పిలిచే షార్ట్ టెండర్లను ధృవీకరించేందుకు వైద్య ఆరోగ్య శాఖ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఎపిఐడిసిఐ ఎన్టీఆర్ జిల్లా వేమవరంలో జెఐటి సిటి వద్ద అసంపూర్తిగా నిలిచిన ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ పనులను పూర్తి చేయడానికి పరిశ్రమలు, మౌలిక సదుపాయాల శాఖ ప్రతిపాదనలను ఆమోదించామన్నారు.

కౌలు రైతులకు అన్నదాతా సుఖీభవ

- ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు డిమాండ్



విజయవాడ రూరల్ తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న కౌలు రైతు, రైతు సంఘాల నేతలు ఎం.హరిబాబు, పి.వి.ఆంజనేయులు, కోట కళ్యాణ్ తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్నదాతా సుఖీభవ విధి విధానాలను ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. కౌలు రైతులందరికీ భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, అన్నదాతా సుఖీభవ పథకం కింద రూ.20 వేల చొప్పున ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు అన్నదాతా సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని కోరుతూ బుధవారం కౌలు రైతు సంఘం ఆధ్వర్యాన ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండల తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో హరిబాబు మాట్లాడుతూ.. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి కౌలు రైతుకూ పెట్టుబడి సాయం ఇవ్వకపోతే ప్రయివేటు వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లో చిక్కుకుపోయి తీవ్రంగా నష్టపోతారన్నారు. కౌలు రైతుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన టిడిపి కూటమి నాయకులు...అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. కౌలు చట్టం మారుస్తామని, కౌలు రైతులందరికీ అన్నదాతా సుఖీభవ ఇస్తామని రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించారని, కానీ వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నా దీనిని అమలు చేయలేదన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా సొంత భూమి కలిగిన రైతుల వివరాలను సేకరిస్తున్నారని, దీంతో ఈ పథకాన్ని కౌలు రైతులకు అమలు చేయబోరనే అనుమానం కలుగుతోందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో అమలైన కౌలు చట్టాన్నే టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శించారు. రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి.ఆంజనేయులు మాట్లాడుతూ.. అకాల వర్షాలతో నష్టపోయిన వేలాది మంది రైతులను ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. ముఖ్యంగా మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అనంతరం తహశీల్దారు కార్యాలయ సూపరింటెండెంట్‌కు నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కౌలు, రైతు సంఘాల నాయకులు ఎం.ఆంజనేయులు, జి.వెంకట రెడ్డి, జివి.రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

equitas Small Finance Bank

సమోదిత కార్యాలయం : నం.769, స్పెన్సార్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నా సలై, చెన్నై, టిఎన్-600 002, ఫోన్ : 044-4299 5000/044-4299 5050

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9 తో చదువుతూ సర్ఫాసీ యాక్ట్ 2002 క్రింద

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన క్రింద వివరించబడిన స్థిరాస్తులను ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడిందని రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులకు మరియు ముఖ్యంగా సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. దిగువ వివరించబడిన రుణగ్రహీత నుండి క్రింద పేర్కొన్న మొత్తం రికవరీ కొరకు **"ఏది ఉంటే అది", "ఉన్నది ఉన్నట్లుగా షరతు"** పై 12.07.2025న విక్రయం జరుగుతుంది. **రుణగ్రహీత :వంశీ కాటన్, అకౌంట్ నం.: 200001079573 మరియు 085TL31202110001** క్రింద **1. మెసెర్స్.వంశీ కాటన్, దీని మేనేజింగ్ పాట్నర్. శ్రీ.రమేష్‌బాబు అమిరినేని ద్వారా ప్రాతినిధ్యం, 2. శ్రీ.రమేష్‌బాబు అమిరినేని, తండ్రి. శ్రీ.నరసింహారావు,** ఫ్లాట్ నం.104, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సత్య సాయి ఎన్‌క్లేవ్, డో.నం.4-5-18/1, 1వ లేన్, విద్యానగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **3. శ్రీ.పోతూరి రాజేంద్ర నాయుడు,** తండ్రి. శ్రీ.పొట్టూరి ముని రెడ్డి, ఫ్లాట్ నం.డి2, సాయి వెంకట రెసిడెన్సీ, 2వ లైన్ ఎక్స్‌టెన్షన్, జెకెసి నగర్, జెకెసి కాలేజి వెనుకవైపు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 006. **4. శ్రీ.నలం హైమవతి, భర్త. శ్రీ.రామ్ ప్రసాద్, 5. శ్రీ.రామ్ ప్రసాద్ నలం, తండ్రి. శ్రీ.కోటేశ్వరరావు నలం, ఇరువురి నివాసం :** నం.13-2-73, 2వ లైన్, గుంటూరు వారి తోట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 001, నుండి ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు ఉన్న బకాయి **02.06.2025 నాటికి రూ.4,51,85,611/- (నాలుగు కోట్ల యాభై ఒక్క లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల పదకొండు రూపాయలు మాత్రమే) 03.06.2025** నుండి తదుపరి వడ్డీతో.

స్వాధీనతా స్థితి	ఆస్తి నం.1 : (రెసిడెన్షియల్ ఆస్తి) నిర్మాణాత్మక స్వాధీనత ఆస్తి నం.2 : (ఖాళీ స్థలాలు) భౌతిక స్వాధీనత
రిజర్వు ధర	ఆస్తి నం.1 - రూ.94,00,000/- (తొంభై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే) ఆస్తి నం.2 : రూ.3,30,00,000/- (మూడు కోట్ల ముప్పై లక్షల రూపాయలు మాత్రమే).
బయానా మొత్తం	ఆస్తి నం.1 : రూ.9,40,000/- (తొమ్మిది లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే) ఆస్తి నం.2 : 33,00,000/- (ముప్పై మూడు లక్షల రూపాయలు మాత్రమే)
గుణాంక మొత్తం	: రూ.10,000/- (బిడ్ ఆఫర్‌ను మెరుగుపరచడానికి)
తనిఖీ తేది మరియు సమయం :	09.06.2025 నుండి 10.07.2025- ఉ.10.00 గం. నుండి సా.04.00 గం. (సంప్రదించాల్సిన నం.: 1) శ్రీ.ఎ.శివశంకర్- మొ.నం.9884655547 2) శ్రీ.సింహాద్రి వీర రాఘవేంద్ర రావు- మొ.నం.9032612007)
ఇఎమ్‌డి తో పాటు అవసరమైన పత్రాల సమర్పణ కొరకు చివరి తేది మరియు సమయం :	11/07/2025 – 1 PM
ఇ వేలం విక్రయ తేది మరియు సమయం :	ఆస్తి నం..1: 12/07/2025 - 02.00 PM to 03.00 PM ఆస్తి నం..2: 12/07/2025 - 03.00 PM to 04.00 PM
ఇ వేలం పోర్టల్ పేరు	https://www.bankeauctions.com
ఆస్తి చిరునామా	1. ఫ్లాట్ నం.104, 'సత్యసాయి ఎన్‌క్లేవ్' లో గ్రౌండ్ ఫ్లోర్, కొరిటేపాడు యొక్క డో.నం.17/బి వద్ద ఉన్న రెసిడెన్షియల్ ఆస్తి-495 చ.అ.లు. డో.నం.4-5-18/1 మూల్యాంకనం నం.5881/25, డాన్ బాస్కో కాలేజి వద్ద, విద్యా నగర్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు. 2. డో.నం.918/1, మైనేని కేఫ్ వద్ద, పొన్నూరు రోడ్డు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్- ఖాళీ స్థలం 23085 చ.అ.లు.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ : ఆస్తి-1 : రెసిడెన్షియల్ ఆస్తి యజమాని శ్రీ.అమిరినేని రమేష్‌బాబు సేల్ డీడ్ నం.1015/2010 ప్రకారం **షెడ్యూల్ :** గుంటూరు జిల్లా, (పాత) గుంటూరు ఉపజిల్లా, ప్రస్తుత కొరిటేపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ పరిధిలోని మూల్యాంకనం నం.5881/25, అపార్టుమెంట్ కాంప్లెక్స్ బేరింగ్ డో.నం.4-5-18/1 తో పాటు కొరిటేపాడు గ్రామం యొక్క డో.నం.17బి, విద్యానగర్ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్కలు మరియు పార్శిళ్లు బేరింగ్ పరిధి 1110 చ.గ.లు. లేదా 928.07 చ.మీ.లు. హద్దులు : ఆస్తి నాలుగు మూలలు : ఉత్తరం : మండూరి వెంకటేశ్వర్లు మరియు ఎడ్లపాటి వసుంధరాదేవికి చెందిన ఆస్తి, దక్షిణం : డా॥ పి.లక్ష్మణరావుకు చెందిన ఆస్తి, తూర్పు : మున్సిపల్ రోడ్డు, పడమర: కంతేటి స్వర్ణ కుమారికి చెందిన ఆస్తి.
ఫ్లాట్ నం.104 షెడ్యూల్ : గుంటూరు జిల్లా, (పాత) గుంటూరు ఉపజిల్లా, ప్రస్తుత కొరిటేపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ పరిధిలోని కొరిటేపాడు గ్రామం వద్ద ఉన్న "సత్య సాయి ఎన్‌క్లేవ్" గ్రౌండ్ ఫ్లోర్ 3 పడకగదుల ఫ్లాట్ (స్కెలిటెన్ విత్ ఔట్ ఇంటీరియర్ వార్డు) బేరింగ్ ఫ్లాట్ నం.104 ఆస్తి మొత్తం ఆ ముక్కలు మరియు పార్శిళ్లు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కొలిచే పరిధి 55 చ.గ.లు. లేదా 45.99 చ.మీ.లు. బయట 1110 చ.గ.లు. (లేదా) 928.07 చ.మీ.లు.తో కలిపి కొలత 1900 చ.అ.లు.తో పాటు సాధారణ ఏరియా తో స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ తో దానిపై అన్నీ ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలు. ఆస్తి నాలుగు మూలలు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కారిడార్.
ఆస్తి నం.2 : అంశం నం.1 రెసిడెన్షియల్ ఖాళీ సైట్ యజమాని శ్రీ.నలం రామ్ ప్రసాద్ : గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, పాత గుంటూరు గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్కలు మరియు పార్శిల్లు బేరింగ్ డో.నం.918/1 కవర్ చేయబడిన పరిధి 4.56 ఎ.లు. మరియు దీని బయట కవర్ చేయబడిన పరిధి 2904 చ.గ.లు. మరియు ఖాళీ సైట్ బయట పరిధి 517.3 చ.గ.లు. లేదా 446.42 చ.మీ.లు. (ల్యాండ్ మార్క్ : కరెంటు ఆఫీస్, పొన్నూరు రోడ్డు) : ఆస్తి నాలుగు మూలలు : (3454/1998) : ఉత్తరం : దామర్ల సత్యనారాయణ ద్వారా ఇతరులకు అమ్మబడిన స్థలం, దక్షిణం : కేసంశెట్టి వెంకయ్య స్థలం, తూర్పు : విక్రేత ద్వారా హైమవతికి అమ్మబడిన ఆస్తి, పడమర : రవి సుబ్బయ్య స్థలం.
అంశం నం.2 : రెసిడెన్షియల్ ఖాళీ సైట్ యజమాని శ్రీమతి. నలం హైమవతి : గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, పాత గుంటూరు గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్కలు మరియు పార్శిల్లు బేరింగ్ డో.నం.918/1 కవర్ చేయబడిన పరిధి 4.56 ఎ.లు., బయట కవర్ చేయబడిన పరిధి 2904 చ.గ.లు. మరియు తూర్పు వైపు కవర్‌చేయబడిన పరిధి 2386.6 చ.గ.లు. లేదా 2052.47 చ.మీ.లు. ఖాళీ సైట్. (ల్యాండ్ మార్క్ : కరెంటు ఆఫీస్, పొన్నూరు రోడ్డు) : ఆస్తి నాలుగు మూలలు : (3453/1998) : ఉత్తరం : దామర్ల సత్యనారాయణ ద్వారా ఇతరులకు అమ్మబడిన స్థలం, దక్షిణం : కేసంశెట్టి వెంకయ్య స్థలం, తూర్పు : బైపాస్ రోడ్డు సైట్, పడమర : విక్రేత ద్వారా రామ ప్రసాద్‌కు అమ్మబడిన స్థలం, ఈ రెండు షెడ్యూళ్లు కలిపి అందులో ఒక సింగిల్ ఫ్లాట్ కవర్‌చేయబడిన పరిధి 2904 చ.గ.లు. ఖాళీ సైట్ మాత్రమే.
గమనిక : ఆస్తి నం.2- అంశం నం.1 మరియు 2 : నేషనల్ హైవే రోడ్డు విస్తరణ సమయంలో సేకరించిన స్థలం పరిధి 338.46 చ.గ.లు. తో కలిపి దానిపై ఇప్పటికే ఉన్న అన్నీ నిర్మాణాల తో కలిపి అన్నీ భవనములు మరియు నిర్మాణాలు అందులో ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్నీ ప్లాంట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిష్యత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి/ మరియు అన్నీ సౌలభ్య/ దాని అనుబంధ మామూలు హక్కులు.

షరతులు మరియు నిబంధనలు : 1. వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు బ్యాంక్ వెబ్‌సైట్ **www.equitasbank.com** ని సందర్శించమని ఆసక్తిగల కొనుగోలుదారులు సూచించబడ్డారు. ప్రస్తుత నోటీసు బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ **www.equltasbank.com/notices** లో కూడా అప్‌లోడ్ చేయబడింది.
2. పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న విధంగా లేదా అంతకు ముందు ఆన్‌లైన్‌లో బిడ్‌లను సమర్పించే ముందు బయానా (ఇఎమ్‌డి) ను ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ పేరుతో ఎలక్ట్రానిక్ మోడ్ (ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి) ద్వారా ఖాతా నెం. 200000702553, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, టి. నగర్ శాఖ, భాగ్యం గల్లేరియా, న్యూ నం. 18, బజుల్లా రోడ్, టి. నగర్, చెన్నై - 600 017, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : **ESFB0001001** కు జమ చేయాలి.
3. వేలం అమ్మకం వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా 'ఆన్‌లైన్ ఇ-వేలం' బిడ్డింగ్‌లో ఉంటుంది.
గమనిక :
i. విజయవంతమైన బిడ్డర్ కొనుగోలు మొత్తంలో 25% (ఇప్పటికే చెల్లించిన బయానాతో సహా) అమ్మకపు ప్రక్రియ ముగిసిన వెంటనే అదే రోజు లేదా అమ్మకం జరిగిన మరుసటి పని దినాన పైన పేర్కొన్న విధంగా చెల్లించాలి.
ii. ఇప్పటికే తిరిగి చెల్లించిన ఇఎమ్‌డి మొత్తంతో సహా పైన పేర్కొన్న 25% చెల్లింపు చేయడంలో విఫలమైతే, బిడ్ ఫారంతో పాటు పంపిన ఇఎమ్‌డి మొత్తంలో 50% తగ్గించుకునే హక్కు బ్యాంకుకు ఉంటుంది మరియు హక్కు దాని వద్ద ఉంటుంది.
4. బిడ్డరుదారులు తమ బిడ్లను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలో పాల్గొనే ముందు వేలం అమ్మకాల నిబంధనలు మరియు షరతుల కోసం వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ను సందర్శించాలని సూచించబడ్డారు.

రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులకు విక్రయ నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద)

ఆస్తుల అమ్మకానికి నిర్ణయించిన తేదీ మరియు సర్ఫాసీ యాక్ట్, 2002 ప్రకారం విక్రయించబడుతుందని మీకు నోటీసు ఇవ్వబడుతోంది. బయానా డిపాజిట్ చేయడంతో సహా నిబంధనలు మరియు షరతులపై జరిగే అమ్మకంలో పాల్గొనడానికి లేదా తగిన కొనుగోలుదారులను తీసుకురావడానికి కూడా మీకు స్వేచ్ఛ ఉంది.

కమ్యూనికేషన్ చిరునామా : అధీకృత అధికారి (ఎమ్ఎస్ఎమ్ఇ-లీగల్), ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్., 4వ అంతస్తు, ఫేజ్-II, నం.769, స్పెన్సార్ ప్లాజా, అన్న సలై, చెన్నై-600 002.

ప్రదేశం : చెన్నై
తేది : 03.06.2025

అధీకృత అధికారి
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

ICICI Bank | **బ్రాంచ్ ఆఫీసు:** ఐసిఐసిఐబ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమన్నహల్లి హుసూర్, మెయిన్‌రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	దూడ శ్రీ నరేష్ చంద్ర శేఖర్/ రేలంగి జోషి సరోజిని/ BELU00006221625/ 20- 1-19 టిటి16, టెలిఫోన్ ఎక్స్చేంజ్ దగ్గర, పశ్చిమ గోదావరి, జంగారెడ్డిగూడెం-534447	రుణ పత్రం/ఆస్తి పత్రంలో వివరించిన విధంగా నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట (ఎస్.డి), నరసరావుపేట మండలం, కేసానుపల్లి గ్రామ ఆస్తి. కేసానుపల్లి గ్రామం, డి.నెం.324-సి2, విస్తీర్ణం ఎక .1-62 సెంట్ల భూమి "ఎస్ఎన్ఆర్ లగ్జరీ హోమ్స్" అనే పేరు మరియు శీర్షికతో ప్లాట్లుగా విభజించబడిన అందులోని ప్లాట్ నెం.2 సైట్ మరియు సెమీ-ఫినిష్డ్ ఇల్లు సరిహద్దులు: ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు-74 అ.లు, దక్షిణం: ప్లాట్ నెం.1 ఖాళీ స్థలం 74 అ.లు, తూర్పు: 25 అ.ల వెడల్పు రోడ్డు-24 అ.ల 6 అంగుళాలు, పడమర: ప్లాట్ నెం.14 ఖాళీ స్థలం 24 అ.ల, 6 అంగుళాలు.	21.04.2025 Rs. 60,01,696.30/-	03-02-2025
2.	కొండపల్లి శ్రీధర్/ కొండపల్లి శ్రీ లక్ష్మి/ LBVJW00005369681/ నెం.36ఏ, 2వ అంతస్తు, షాలోమ్-3 10వ ఏ కాస్, మారుతీ లేఅవుట్, హెచ్ఆర్‌బిఆర్, 4వ బ్లాక్, బెంగళూరు-560043.	పైన పేర్కొన్న మొదటి షెడ్యూల్‌లో ఇవి ఉన్నాయి: (సదరు ఆస్తి యొక్క వివరణ) ఏ షెడ్యూల్: కృష్ణ జిల్లా, విజయవాడ (తూర్పు) జిల్లా రిజిస్ట్రార్ లిమిట్స్, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ ప్రాంతం, పెనమలూరు మండలం, పోరంకి గ్రామ పంచాయతీ ప్రాంతం, పోరంకి గ్రామం, ఆర్ఎస్ నెం.2-4బి దీని విస్తీర్ణం 0.48.2/3 సెంట్ల భూమిని ఎల్‌పి నెం.10/ 2004 ఆధారంగా వి.జి.టి.ఎం.ఉడా ద్వారా ఆమోదించబడిన ప్లాన్ ప్రకారం ప్లాట్లుగా విభజించబడింది, ఇందులో ప్లాట్ నెం.92ఏ మరియు 93 ప్రకారం 300-0 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం. సరిహద్దులు: తూర్పు: బలుసు సుబ్బారావు స్థలం 46-0 అడుగులు, దక్షిణం: ప్లాట్ నం.92 యొక్కఆస్తి 60-0 అ.లు, పడమర: 40-0 అ.ల వెడల్పు రోడ్డు 43-9 అ.లు, ఉత్తరం: గోగం భద్రాచలం భూమి 60-6 అ.లు. ఈ సరిహద్దుల మధ్య 300-0 చ.గ.లు లేదా 250.83 చ.మీ.ల స్థలం యుడిఎస్ 40.0 చదరపు గజాలు లేదా 33.44 చదరపు మీటర్ల స్థలం మరియు బి షెడ్యూల్: పైన షెడ్యూల్ నెంబర్లలో మొత్తం సైట్ డోర్ నెం.1-13/7, అసెస్‌మెంట్ నెం.8462 కలిగిన గ్రూప్ హౌస్ శ్రీ మణికంఠ ఎన్‌క్లేవ్-1 పేరు & శైలిలో గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నెం.జిఎఫ్2లో నిర్మించబడింది, 997-55 చ.అ.ల ప్లింత్ ఏరియా, ఉమ్మడి ఏరియా 125 చ.అ.లు, కార్ పార్కింగ్ 108 చ.అ.ల విస్తీర్ణం. ఫ్లాట్‌తో పాటు అన్ని సౌకర్యాలు మరియు సౌలభ్య హక్కులు ఉన్నాయి. సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: లిఫ్ట్ మరియు ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.	15.04.2025 Rs. 29,25,886.42/-	27-02-2025
3.	తాడిబోయిన నాగేంద్రబాబు/ తాడిబోయిన కృష్ణ కుమారి/ LBGTR00006618342/ TBGT R0000 6370626/ రింగ్ రోడ్, ఫ్లాట్ నెం.2, 2వ అంతస్తు, ఐషాని ఎన్‌క్లేవ్, స్వామి అవెన్యూ, విజయనగరం - 535002.	అనుబంధం "ఏ" (సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు): గుంటూరు డివిజన్, తెనాలి సబ్‌డివిజన్ ఆఫీస్, తెనాలి మున్సిపల్ టౌన్ సర్వే, వార్డ్ నెం.10 బ్లాక్: 6, టిఎస్ నెం: 514/2 లోని ఎక 0-92 సెంట్లు, సంపూర్ణ హక్కులు కలిగి డోర్ నెం: 2-33-42గల ఆస్తి మీకు విక్రయించబడినది మరియు ఈ ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు సరిహద్దు 20 అ.లు- 02 అంగుళాలు, దక్షిణం: తుమ్మలపెంట జగన్మోహన్ రావు ఆస్తి సరిహద్దు 42 అ.లు- 05 అంగుళాలు, పడమర: జూటూరి వెంకటేశ్వర్లు ఇంటి గోడ సరిహద్దు 19 అ.లు- 08 అంగుళాలు, ఉత్తరం: లోయా సాంబశివరావు ఆస్తి సరిహద్దు 42 అ.లు- 05 అంగుళాలు. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 94-0 చ.గ.లు లేదా 78-59 చ.మీ.ల స్థలం దీనిలో 548 చ.అ.ల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ స్టోరీస్ హౌస్, 171 చ.అ.ల ఆర్‌సిసి మొదటి అంతస్తు, 323 చ.అ.ల మొదటి అంతస్తు ఏసిసి షీట్, కరెంట్ సర్వీస్ కనెక్షన్ నెం: 37598, 14312, 61289, 54090 మీటర్లు, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.1028005076. ఈ ఆస్తి అసైన్డ్ లేదా ప్రభుత్వ భూమి కాదు.	21.04.2025 Rs. 26,75,047.18/-	02-03-2025
4.	ఉప్పల సాంబశివ రావు/ ఉప్పల నాగరజని/ LBBAP00005193878/ డి.నెం.4-17, నందిరాజు తోట, బాపట్ల, గుంటూరు-522101.	గుంటూరు డివిజన్, నరసరావుపేట రిజిస్టర్డ్ డివిజన్, బాపట్ల సబ్ డివిజన్, బాపట్ల మున్సిపాలిటీ, వార్డ్ నెం.5, లొకాలిటీ నెం: 1, రైలుపేట, ఉప్పలవారి వీధి, పశ్చిమ బాపట్లగ్రామ తాలూకా, డి.నెం.588/1 కలిగిక ఎక 1.24 సెంట్ల ఎకరాల్లో, వీలునామా ద్వారా నాకు 0.11 సెంట్లు, డోర్ నెం: 1-11 -6సి వద్ద 405.38 చ.గ.ల భూమి, అసెస్‌మెంట్ నెం: 1019008409, ఆర్‌సిసి 4 గ్రేన్ స్టోరేజ్ ట్యాంకుతో సహా మీకు పూర్తి హక్కులతో అమ్మబడింది, గోడౌన్లతో సహా ఆస్తి. సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తి కాంపౌండ్ వాల్ వెలుపల, మున్సిపల్ రోడ్డు సరిహద్దు 46.2 అ.లు, దక్షిణం: ఈ ఆస్తి కాంపౌండ్ వాల్ వెలుపల, షేక్స్ కరీముల్లా ఆస్తి సరిహద్దు 78.4 అ.లు, పడమర: ఈ ఆస్తి కాంపౌండ్ వాల్ వెలుపల తడిబోయిన పానకలరావు మరియు ఇతరులు ఆస్తి సరిహద్దు 45.7 అ.లు, ఉత్తరం: ఈ ఆస్తి కాంపౌండ్ వాల్ వెలుపల శాంతిప్రకాష్ ఇల్లు మరియు భూమి సరిహద్దు 80.9 అ.లు. ఈ సరిహద్దుల మధ్య భూమి 405.38 చదరపు అడుగులు లేదా 340.51 చదరపు మీటర్లు మరియు ఆర్‌సిసి 2021 చ.అ.ల ఆర్‌సిసి 4 గ్రేన్ స్టోరేజ్ ట్యాంకులు, ఈ భూమిలో సుమారు 36 సంవత్సరాల క్రితం నిర్మించబడ్డాయి.	03-04-2025 Rs. 27,02,498.00/-	03-02-2025
5.	నాగిడి శివకుమార్/ నాగిడి నాగలక్ష్మి/ LBVJW00005904911/ LBVJW00006044595/ 11-431, ఫ్లాట్ నెం.201, లాకులు యనమలకుదురు శ్రీనివాస అవెన్యూ దగ్గర, పులిపాక రోడ్, విజయవాడ-520007.	"ఏ" షెడ్యూలు: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, శ్రీ గుణదల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా విజయవాడ, గుణదలలోని ఆస్తి రీ సర్వే నెం: 143/4, 144/5, డోర్ నెం: 49-4-12 దగ్గరలోని 968.88 చ.గ.లు. ఆస్తి సరిహద్దులు: తూర్పు: గట్టి శకుంతల ఆస్తి 80.0 అ.లు, దక్షిణం: 33 అ.ల వెడల్పు రోడ్డు 109.0 అ.లు, పడమర: దీప నివాస్ కాంపౌండ్ వాల్ 80.0 అ.లు, ఉత్తరం: కలపల ప్రసాద్ రావు ఆస్తి 109.0 అ.లు & కలపల అంబేద్కర్ ఆస్తి. ఈ సరిహద్దుల మధ్య స్థలం 968.88 చ.గ.లు లేదా 810.1 చ.మీ.లు ఇందులో పేర్కొనబడని ఉమ్మడి హక్కులు 50.22 చ.గ.లు లేదా 41.99 చ.మీ.ల ఆస్తి స్థలం. "బి" షెడ్యూల్: శ్రీ కనకదుర్గ కన్‌స్ట్రక్షన్స్ అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్న మొత్తం భూమిపై పైన పేర్కొన్న 'ఏ' షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా, గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నెం.102 మరియు దాని సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దుల మధ్య 924 చ.అ.ల ప్లింత్ ఏరియా ఫ్లాట్, ఇందులో 277 చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 100 చ.అ.ల పార్కింగ్ ఏరియా ఉన్నాయి.	04-04-2025 Rs. 36,29,255.00/-	03-02-2025
6.	దర్శి యోహోషువా/ LBGTR00006390452/ TBGTR00006377701/ నెం.11-6-30, వెంగల్ రెడ్డినగర్, వడ్డవల్లి, 10 వార్డు, సత్తెనపల్లె, గుంటూరు- 522403.	షెడ్యూల్: పల్నాడు డివిజన్, నరసరావుపేట రిజిస్టర్ డివిజన్, సత్తెనపల్లి సబ్ డివిజన్ ఆఫీస్, సత్తెనపల్లి మునిసిపల్ ఏరియా, వందవల్లి గ్రామం, నేను వడ్డవల్లి గ్రామంలోని భూమి యొక్క ఏకైక మరియు సంపూర్ణ యజమానిని డి.నెం.129-బి మార్కింగ్ ఎక 0-77 మొత్తం భూమి, డి.నెం.130-బి మార్కింగ్ మొత్తం భూమిలో ఎక 0-23, ఈ రెండు సంఖ్యల మొత్తం ఎక 1- 00 సెంట్లు వ్యవసాయేతర భూమిగా మార్చబడి మరియు జిఎస్‌కె దెవలపర్ల పేరుగా విభజించబడింది, ఎపి సిఆర్‌డిఏ విజయవాడ ఎల్‌పి నెం.30/2020/2017/ఎపి. సిఆర్‌డిఏ, డిపిఎంఎస్, రెవెన్యూ 9వ వార్డు, వడ్డవల్లి డొంక దక్షిణం వైపు, రఘురాంనగర్ ఎక్స్‌టెన్షన్ ఏరియా కొత్తగా జాయిన్ చేయబడిన డోర్ నెం: 11-5-51 సమీపంలోని ప్లాట్ నెం: 47, ఇది సెమీఫినిష్డ్ ఆర్‌సిసి అంతస్తుల ఇలు మీకు అమ్మబడింది: సరిహద్దులు: తూర్పు: ముద్దినేని అరుణ మరియు ముద్దినేని సుబ్బయ్య మరియు ఇతరుల సరిహద్దు అ.లు 26-03 అంగుళాలు, దక్షిణం: గూడవల్లి సతీష్ కుమార్ ఆస్తి మరియు తలుపుల శ్రీనివాసరావు భూమి సరిహద్దు 48 అ.లు, పడమర: 40 అ.ల వెడల్పు రోడ్డు అ.లు 26-03 అంగుళాలు, ఉత్తరం: ప్లాట్ నెం.48 భూమి సరిహద్దు 48 అంగుళాలు. ఈ సరిహద్దుల మధ్య 140 చ.గ.లు (నూట నలభై చదరపు అడుగులు) లేదా 117.6 చ.మీ.ల స్థలం, 1250 చ.అ.ల ఆర్‌సిసి సెమీ-ఫినిష్డ్ ఆర్‌సిసి అంతస్తుల ఇల్లు.	07-04-2025 Rs. 34,11,143.00/-	08-02-2025
7.	జయ కృష్ణ ధనిసెట్టి/ జయలక్ష్మి ధనిసెట్టి/ LBVJW00006015523/ LBVJW00006015527/ నెం.8 101, ఫ్లాట్ నెం.301, శ్రీ సాయి నిలయం, గాయత్రి విహార్‌రోడ్, బైపాస్ దగ్గర, ప్రొద్దుటూరు, ఏడుపుగల్లు- 521151.	"ఏ" షెడ్యూల్: కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, కంకిపాడు మండలం, ప్రొద్దుటూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, ప్రొద్దుటూరు గ్రామం రీ-సర్వే నెం: 60/6 విజిటిఎం వుడా ఎల్‌పి నెం: 24/2011/విజెఏ ఆమోదించబడిన లేఅవుట్ ప్లాన్ ప్లాట్ నెం: 99, దక్షిణం వైపు 251.91 చ.అ.ల ప్లాట్ నెం: 100, తూర్పు వైపు 260.17 చ.అ.లు, మొత్తం సైట్‌గా 512.8 చ.గ.ల భూమి మరియు దాని సరిహద్దులు: తూర్పు: 18 మీటర్ల వెడల్పు రోడ్డు అ.లు 75-0 అంగుళాలు, దక్షిణం: ప్లాట్ నెం: 100యొక్క 61-7లో మిగిలిన భూమి, పడమర: పాలడుగు గీత మరియు ఇతరుల ఆస్తి 75-0, ఉత్తరం: ప్లాట్ నెం: 99 61-2లో మిగిలిన భూమి, ఈ సరిహద్దుల మధ్య 512.08 చదరపు అడుగుల పేర్కొనబడని ఉమ్మడి హక్కు 42.67 చ.గ.లు లేదా 35.67 చ.మీ.ల స్థలం. "బి" షెడ్యూల్:: "ఏ" షెడ్యూల్‌లో నిర్మించిన అపార్ట్‌మెంట్ "శ్రీ సాయి నిలయం"లో పేర్కొన్న మొత్తం భూమిలో మరియు రెండవ అంతస్తు ఫ్లాట్ నెం: 301: ఈ ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్ మరియు లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లు మరియు ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి కారిడార్. ఈ నాలుగు సరిహద్దుల మధ్య ఫ్లాట్ 930 చ.అ.ల ప్లింత్ ఏరియా, 130 చ.అ.ల ఉమ్మడి ఏరియా, 90 చ.అ.ల పార్కింగ్ ఏరియా డోర్ నెం: 301 అసెస్‌మెంట్ నెం: 675.	08-04-2025 Rs. 25,65,890.00/-	03-02-2025
8.	వేల్పుల సంగీత రావు/ వేల్పుల ప్రతిప/ LBJAP00005374237/ LBJAP00005604794/ వేల్పుల సంగీతరావు, ఇ.నెం. 17-22, బంగారపు కాలనీ, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట- 521175.	షెడ్యూల్: కృష్ణా జిల్లా, జగయ్యపేట సబ్ డివిజన్, జగయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామ పంచాయతీ లిమిట్స్, తొర్రగుంటపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం.33/2లోని ఎక 7.82 సెంట్లకుగాను ఎక 0.53 సెంట్లు 107 చదరపు లింకులు పైన పేర్కొన్న సేల్ డీడ్‌లో పేర్కొన్న విధంగా, ప్లాట్ నెం.15 భాగం (తూర్పు భాగం) 0.02 సెంట్లు 407 చదరపు లింకులు లేదా 116.51 చ.గ.ల ఖాళీ స్థలం. సరిహద్దులు: తూర్పు: అ.లు 42.9 అంగుళాలు, బనవతు బాలాజీ ఇల్లు మరియు ఇతరుల భూమి, దక్షిణం: అ.లు 24.6 అంగుళాలు ప్లాట్ నెం: 16 భూమి, పడమర: అ.లు 42.9 అంగుళాలు ప్లాట్ నెం: 15 భాగం, మీసాల గణేష్ బాబు భూమి, ఉత్తరం: అ.లు 24.6 అంగుళాలు, 20 చ.అ.ల వెడల్పు రోడ్డు దారి కోసం వదిలివేయబడినది. ఈ సరిహద్దుల మధ్య ఎక0.02 సెంట్లు 407 చ.లింకులు లేదా 116.51 చదరపు గజాల ఖాళీ భూమి.	08-04-2025 Rs. 19,87,667.00/-	08-02-2025
9.	బెల్లంకొండ శిరీష/ ప్రసాద్ పాటిబండ్ల/ LBVJW00004948460/ LBVJW00004950202/ నెం.4-12/1, బెల్లంకొండ బజార్, గండేపల్లె, కంచికచెర్ల, విజయవాడ- 521180	షెడ్యూల్: కృష్ణా జిల్లా, శ్రీ నందిగామ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, నందిగామ మండలం, నందిగామ నగర పంచాయతీ ఏరియా, నందిగామ గ్రామం తాలూకా, ఆర్ఎస్ నెం.830/3, ఎక 9-54 సెంట్లలో ప్లాట్ నెం.57, ఎక 0-08 సెంట్లు 100 చదరపు లింకులు లేదా 392 చ.గ.ల స్థలం మరియు దాని సరిహద్దులు: తూర్పు: బజార్, దక్షిణం: బజార్, పడమర: ప్లాట్ నెం.56 భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.72 భూమి, ఈ సరిహద్దుల మధ్య ఎక 0-08 సెంట్లు 100 చదరపు లింకులు లేదా 392 చ.గ.ల స్థలం (అక్షరాల్లో ఎనిమిది సెంట్లు & ఒక వంద చ.లింకులు) లేదా మూడు వందల తొంభై రెండు చ.గ.ల స్థలం. ఈ పేర్కొనబడని ఉమ్మడి హక్కుల నుండి 39 చ.గ.లు (అక్షరాల్లో ముప్పై తొమ్మిది చ.గ.లస్థలం) ఉమ్మడి హక్కులు మరియు "బి" షెడ్యూల్: పేర్కొన్న 'ఏ' షెడ్యూల్ భూమిలో "రాణా టవర్స్" భవనాన్ని నిర్మిస్తున్నారు, మొదటి అంతస్తు ఫ్లాట్ నెం: 102 మరియు దాని సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్, లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: జాయింట్ కారిడార్. ఈ సరిహద్దుల మధ్య మొదటి అంతస్తు ఫ్లాట్ నెం: 102, ప్లింత్ ఏరియా మరియు బాల్కనీ 1081.31 చ.అ.లు, ఉమ్మడి ఏరియా 217.69 చ.అ.లు, కార్ పార్కింగ్ 81చ.అ.లు, డోర్ నెం: 9-1-6/102, అసెస్‌మెంట్ నెం. 1145011868.	16-04-2025 Rs. 21,02,590.22/-	05-03-2025
10.	దిల్షాద్ ఖాన్/ ఫిర్దోస్ ఖాన్/ LBGTR000 06367992/ 61 11 853, మసీదు ఎదురుగా, అలీ నగర్, పాత గుంటూరు, గుంటూరు-522001.	గుంటూరు డివిజన్, గుంటూరు సబ్ డివిజన్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, (గుంటూరు సిటీ), పాత గుంటూరు, గోలుసు కొండలరావు నగర్ దక్షిణ దిశ వైపు, పొన్నూరు రోడ్డు ఉత్తర దిశ ప్రాంతం) గుంటూరు గ్రామ తాలూకా డి.నెం: 988/బి7, ప్లాట్ నెం: 5లోని 194 -1/2 చ.గ.ల భూమి, ఉత్తరం వైపున 94-1/2 చ.గ.ల స్థలం, 13-42 చ.గ.ల స్థలం, హక్కులను కలిగి ఉంది గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు 80- 8 చ.గ.లు భూమిని ఇచ్చారు, మిగిలి ఉన్న భూమి ఆర్‌సిసి అంతస్తుల ఇల్లు మీకు అమ్ముతారు మరియు దాని సరిహద్దులు (ఈ 17-17-21 దగ్గర తలుపు నెం.), తూర్పు: రోడ్డు సరిహద్దు 24-3 అ.లు, దక్షిణం: ప్లాట్ నెం: 5 సరిహద్దు 30 అ.లు, పడమర: ప్లాట్ నెం: 6 భూమి సరిహద్దు 24-3 అ.లు, ఉత్తరం: ప్లాట్ నెం: 4 భూమి సరిహద్దు 30 అ.లు. ఈ సరిహద్దుల మధ్య 80-8 చ.గ.లు లేదా 67-55 చ.మీ.ల స్థలం, ఆర్‌సిసి అంతస్తుల ఇల్లు ఎస్‌సి సెం.1111500189052.	25-04-2025 Rs. 30,90,890.74/-	06-03-2025
11.	కొలిశెట్టి కరుణాకర్/ కుతాడి జమలరావు/ LBGTR00007045454/ డి.నెం.77-25/1-8, జిఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, జె. కె.రెసిడెన్సీ, వాటర్ ట్యాంక్ దగ్గర, శాంతి నగర్, పాయకపురం, విజయవాడ- 520015.	ఏషెడ్యూల్: కృష్ణ జిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ ఆఫీసు, మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, విజయవాడ-15, శాంతినగర్, పాయకపురం ప్రాంతం, వాటర్ ట్యాంక్ వీధి, రీసర్వే నెం.89/2ఏ,1బి డోర్ నెం.77-25/1-8 కలిగిన 323-67 చ.గ.ల ఏరియా. ఈ భూమి సరిహద్దులు: తూర్పు: పడాల కిరణ్‌కుమార్ ఆస్తి 38 అ.ల4 అంగుళాలు, దక్షిణం: అడగర్ల బాబాజీ ఆస్తి అ.లు 76-0 అంగుళాలు, పడమర: మున్సిపల్ రోడ్ 38 అ.ల 4 అంగుళాలు, ఉత్తరం: రామచంద్రరావు ఆస్తి 76-0 అంగుళాలు. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 323.67 చ.గ.లు లేదా 272.30 చ.మీ.ల విస్తీర్ణం, 1/13 వాటా 24.89 చ.గ.ల ప్లాట్ కోసం పేర్కొనబడని అవిభక్త హక్కులను కలిగియుంది. బి-షెడ్యూల్: పైన పేర్కొన్న షెడ్యూల్ "ఎ"లోని మొత్తం విస్తీర్ణంలో 2వ పార్టీ జె.కె. రెసిడెన్సీ నిర్మాణంలోని గ్రౌండ్ ఫ్లోర్, మొదటి మరియు రెండవ అంతస్తు నివాస ఫ్లాట్‌లతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని జిఎఫ్ నెం.2 అసంపూర్ణమైన ఫ్లాట్ మరియు ఈ ఫ్లాట్ యొక్క సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.జి.ఎఫ్-1 ఆస్తి, దక్షిణం: ఓపెన్ స్పేస్, పడమర : కారిడార్ మరియు మెట్ల కేసు, ఉత్తరం: పార్కింగ్ స్థలం. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 600 చ.అ.ల ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ జి.ఎఫ్ -2 అసంపూర్ణమైన ఫ్లాట్.	28-04-2025 Rs. 4,68,332.00/-	27-02-2025
12.	మేరీ సుచరిత తెనాలి/ పుల్లారావు లంక/ LBVJW00004276497/ 4వ క్రాస్ మెయిన్ రోడ్, డోర్ నెం.20-6-118, రామలింగేశ్వర్‌పేట్, శ్రీ విజయలక్ష్మి నిలయం, జిఎన్ఆర్ వాటర్ ప్లాంట్ దగ్గర, విజయవాడ- 520003	ఆస్తి షెడ్యూల్: "వెంకట సాయి నిలయం" యొక్క 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.402, ఇది ఆర్ఎస్ నెం.58/1, ప్లాట్‌నెం.14, కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ ఏరియా, విజయవాడ మండలం, విజయవాడ మునిపాల్ కార్పొరేషన్ ఏరియా, ఇందిరా నాయక్ నగర్ పరిధిలో కలదు. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.13 ఆస్తి, దక్షిణం: "33" అడుగుల రోడ్డు, పడమర: ఇతరుల ఆస్తి, ఉత్తరం: ఇతరుల ఆస్తి. 1044 చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో పాటు 325 చ.గ.లలోని 40 చ.గ.ల విభజించని వాటాతో కూడిన ప్లింత్ ఏరియా మరియు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి కారిడార్, మెట్లు.	09-04-2025 Rs. 31,49,307.24/-	03-02-2025

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: 05 జూన్, 2025, ప్రదేశం: గుంటూరు & విజయవాడ

అధికృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

కార్పొరేట్ కార్యాలయం: "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
శాఖా కార్యాలయం : డో.నం.59-14-2ఎ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ-520008.
సంప్రదించాల్సిన నెం.: శ్రీ.చైతన్య కుమార్ పగడాల, మహమ్మద్ రహీస్ మొ.నం. 8124000030 / 6374845616.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తాకట్టు పెట్టిన వారు (లు)కి నోటీసు ఇవ్వబడింది, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి లాంఛనప్రాయంగా స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా ఇక్కడ సూచించబడుతుంది. తాకట్టు ఆస్తులు "ఏది ఉంటే అదే" "ఏమి ఉన్నాయో వాటినే" మరియు "ఎక్కడ ఉన్నాయో అక్కడే" పద్దతిలో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి.
పబ్లిక్ ఈ-వేలం ను మేము వెబ్‌సైట్ https://bankauctions.in/ ద్వారా నిర్వహించబోతున్నామని దీని ద్వారా సాధారణ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

ఖాతా సంఖ్య మరియు రుణ గ్రహీత, సహ రుణ గ్రహీతల పేరు	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం మరియు తేది	ఆస్తి వివరణలు	రిజర్వు ధర / బయానా మొత్తం / బిడ్ పెంపుదల మొత్తం
HE01GUN00000050381 1. హరి శంకర్ డీకొండ, 2. ఉమ డీకొండ, 3. భార్గవ్ సాయి బుక్స్ అండ్ ఫ్యాన్సీ స్టోర్, అందరి నివాసం : డో.నం.2, లలిత కాంప్లెక్స్, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616.	16/01/2025 & Rs. 94,77,398/- as on 16/01/2025	శ్రీ.డీకొండ హరి శంకర్ కు చెందిన ఆస్తి : నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉపజిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, బ్లాక్ నం.5, పురుషోత్తపట్నం, సర్వే డో.నం.104/ఎ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.5-595, మూల్యాంకనం నం.1020019379, విస్తీర్ణం 250 చ.గ.లు. 1089 చ.అ.లు. ఆర్‌సిసి డాబా తో అన్నీ సౌలభ్య హక్కులు. హద్దులు : ఉత్తరం : పెద్ది సుబ్బారావు, తూర్పు : 6 గ.లు. వెడల్పు పాత్‌వే, దక్షిణం : షేక్ కరీముల్లా, పడమర : కళ్యాణమండపం సైట్. (లాంఛనప్రాయ స్వాధీనత)	Rs.99,00,000/- Rs.9,90,000/- Rs.1,00,000/-

ఇ వేలం తేది మరియు సమయం : 11.07.2025, ఉ.11.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు (ఒక్కొక్కటి 3 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
ఇఎమ్‌డి సమర్పణ చివరి తేది : 10.07.2025 (సా.5.30గం.ల వరకు) తనిఖీ తేది : 07.07.2025 మరియు 08.07.2025 (ఉ.10.00 గం. నుండి మ. 1.00 గం.)

1.ఆసక్తిగల పాల్గొనేవారు/ బిడ్డర్లు అందరూ వెబ్‌సైట్ https://bankauctions.in & www.cholamandalam.com/news/auction-notices ను సందర్శించవలసిందిగా అభ్యర్థించబడ్డారు. ఇ-వేలం వివరాలు, సహాయం, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు సంప్రదించవచ్చు శ్రీ. మహమ్మద్ రహీస్-8124000030 / 6374845616, మెసెర్స్. 4 క్లోజర్.; రేఖ, ఫోన్ నెం.8142000062, ఇ మెయిల్ : CholaAuctionLAP@chola.murugappa.com
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం ఇ-వేలంలో పాల్గొనడానికి https://bankauctions.in & www.cholamandalam.com/news/auction-notices ని దయచేసి సందర్శించండి.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) కింద ఇది చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు కూడా

తేది : 04.06.2025
ప్రదేశం : గుంటూరు

సం /- అధీకృత అధికారి
మెసెర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

తొక్కిసలాటపై మెజిస్టీరియల్ విచారణ


క్షతగాత్రులను పరామర్శిస్తున్న సిద్దరామయ్య


గాయపడ్డవారిని ఆసుపత్రులకు తరలిస్తున్న స్థానికులు

కర్ణాటక సిఎం సిద్ధరామయ్య ఆదేశం

ప్రజాశక్తి-బెంగళూరు: బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు కర్ణాటక సిఎం సిద్ధరామయ్య ఆదేశించారు. విధానసౌధ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ విజయోత్సవ సమయంలో ఇలాంటి విషాదాన్ని అసలు ఊహించలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించారు. క్షతగాత్రులకు ప్రభుత్వమే పూర్తిస్థాయిలో ఉచితంగా వైద్యసేవలందిస్తుందని తెలిపారు. భద్రతా యంత్రాంగం వైఫల్యమా లేక మరేదైనా వుందా అనే విషయం తెల్చుకునేందుకు మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. 15రోజుల్లో నివేదిక వస్తుందని చెప్పారు. ప్రభుత్వ అంచనాలకు మించి జనాలు స్టేడియానికి పోటెత్తారని అన్నారు. విధానసౌధ వెలుపల దాదాపు లక్ష మంది అభిమానులు గుమిగూడారన్నారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు. చిన్నస్వామి స్టేడియంలో దాదాపు 30వేలమంది పడతారు, కానీ గేట్ల వద్ద దాదాపు రెండు మూడు లక్షలమంది వున్నారు, తోపులాట వుంటుందని ఊహించలేదు. రాత్రే ఫైనల్ జరిగింది, ఉదయానికి మేం సన్నద్ధం కావాల్సి వచ్చింది. కాకపోతే ఇంత జనాన్ని ఊహించలేదని ముఖ్యమంత్రి చెప్పారు. అయినా చేయగలిగినంత వరకు ఏర్పాట్లు చేశామన్నారు. మృతి చెందిన వారిలో ఎక్కువమంది యువతేనని విచారం వ్యక్తం చేశారు. అనూహ్యంగా వచ్చిన జనాల కారణంగా ఈ సంఘటన జరిగినా బిజెపి దీనిపై రాజకీయాలు చేస్తోందని, తాను అలా చేయాలనుకోవడం లేదని సిద్ధరామయ్య అన్నారు.

పోలీసులను నిందించొద్దు : డిప్యూటీ సిఎం

పరిస్థితిని చూసి దానికి తగినట్లుగా కార్యక్రమాన్ని, ప్రణాళికలను కూడా మార్చాం, చేయగలిగినంతా చేశాం. అయినా ఆ జనాలను నియంత్రించడం ఎవరి వల్లా కాలేదు. ఇందుకు పోలీసులను నిందించరాదని డిప్యూటీ సిఎం శివకుమార్ అన్నారు.

వ్యవధి లేదు

ఈ వేడుకలను తర్వాత నిర్వహించి వుంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదని ఇంత తక్కువ వ్యవధిలో ఎందుకు నిర్వహించారని ప్రశ్నించగా, క్రీడాకారుల్లో చాలామంది ఈ రాత్రికే దేశాన్ని వీడాల్సి వుంది. వారికి వున్న ఇతర కార్యక్రమాల రద్దీని దృష్టిలో వుంచుకుని ఈ సన్మాన సభను ఇంత తక్కువ వ్యవధిలో ఏర్పాటు చేయాల్సి వచ్చిందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శి నసీర్ అహ్మద్ చెప్పారు.

ప్రధాని, రాహుల్, ఖర్గే ప్రభృతుల దిగ్భ్రాంతి

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా ఆందోళన చెందారు. మనిషి జీవితం కంటే ఏ వేడుక ఎక్కువ కాదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. హృదయ విదారకంగా మారిన పరిస్థితుల పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయాన్ని కర్ణాటక ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. గాయపడి, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి పరామర్శించారు. కర్ణాటక గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలన్నారు. మాజీ సిఎం, ఎంపి బొమ్మై ఈ ఘటనపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. సరైన ప్రణాళిక లేకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, ఇందుకు ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు

మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు అందజేస్తామని కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది.

పొలాలకు వెళ్లే దారి మూసివేత

- సోలార్ గ్రీన్‌కో కంపెనీ పనులను అడ్డుకున్న రైతులు
- రెవెన్యూ అధికారుల హామీతో తాత్కాలికంగా ఆందోళన విరమణ


ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు, పిన్నాపురం రైతులు

ప్రజాశక్తి- పాణ్యం (నంద్యాల జిల్లా)

నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం గ్రామం వద్ద గ్రీన్‌కో సోలార్ కంపెనీ యాజమాన్యం పిన్నాపురం గ్రామ రైతులు పంట పొలాలకు వెళ్లే దారిని ఆక్రమించుకొని అడ్డంగా కంచె వేసింది. దీంతో, గ్రామ రైతులు, వ్యవసాయ కార్మికులు ఆగ్రహించారు. ఎపి రైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఎనిమిది గంటల నుండి సోలార్ కంపెనీ పనులను, వాహనాలను అడ్డుకున్నారు. రోడ్డుకు అడ్డంగా బైఠాయించి ధర్నా చేశారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు మండుటెండలోనూ ఆందోళన కొనసాగించారు. కంపెనీ యాజమాన్య ప్రతినిధులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకొని వారితో చర్చించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు, రైతు సంఘాల నాయకులు, స్థానికులు మాట్లాడుతూ పంట పొలాలకు వెళ్లడానికి ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న దారిని ఆక్రమించుకోవడమేంటని ప్రశ్నించారు. ఇది చాలా అన్యాయమన్నారు. అడ్డుగా వేసిన కంచెను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. 212 సర్వే నంబరులో అనేక సంవత్సరాలుగా అనుభవంలో ఉన్న పేదలకు పట్టాలు, నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని కోరారు. గ్రీన్‌కో సోలార్ కంపెనీ యాజమాన్యం చేపడుతున్న బ్లాస్టింగ్‌ల వల్ల ఇళ్లుదెబ్బతిన్న వారికి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు చెందిన కంది పంటను కంపెనీ యాజమాన్యం దౌర్జన్యంగా దున్ని వేసిందని, రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని మొత్తం భూమిని కంపెనీ ఆక్రమించుకొని ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలకు మేత స్థలాలు లేకుండా చేయడం అన్యాయమన్నారు. వీటిపై ప్రశ్నించిన వారిపై నిర్బంధాలు ప్రయోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా పోలీసులు బనాయించిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించే వరకూ ఆందోళన కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. ఈ విషయాలను తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డికి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాము, విఆర్ఒ జ్ఞానేంద్ర ఫోన్లో వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల ఆరున తహశీల్దారు సమక్షంలో గ్రీన్‌కో కంపెనీ ప్రతినిధులు, పిన్నాపురం గ్రామ ప్రజలు, రైతు సంఘాల నాయకులతో చర్చించి రహదారి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అప్పటివరకు అడ్డు కంచే పనులు నిలిపివేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. మిగిలిన డిమాండ్లపైనే అదే రోజు చర్చించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో, రైతులు తాత్కాలికంగా ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శులు టి.రామచంద్రుడు, టి.వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాయక్, సిపిఎం జిల్లా నాయకులు పి.నరసింహ, వెన్నబాల వెంకట్, లక్ష్మణ్, ఎ.పిన్నాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా తీర్పును అవమానిస్తున్న జగన్: కాల్వ శ్రీనివాసులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో: ప్రజా తీర్పును అవహేళన చేసేలా, అవమానించేలా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆగ్రహించారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశ రాజకీయ చరిత్రలో ఎవరికీ ఇవ్వని విధంగా టిడిపి కూటమికి ప్రజలు అఖండ విజయాన్ని అందించారని చెప్పారు. ఈ ప్రజాతీర్పు వెలువడిన రోజు వైసిపి వెన్నుపోటు దినమని ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతుందని పేర్కొన్నారు. ప్రజలిచ్చిన తీర్పును వెన్నుపోటు దినమనే జగన్‌ను ఏమనాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఏడాది కాలంలో రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాదులు వేయగలిగారని తెలిపారు.

పంజాబ్‌లో యూట్యూబర్ అరెస్టు

చండీగఢ్ : పాకిస్తాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ)కు గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలతో పంజాబ్‌కు చెందిన జస్బీర్ సింగ్ అలియాస్ జాన్ మహల్ (41)ను పోలీసులు అరెస్టు చేశారు. జస్బీర్ సింగ్ 'జాన్ మహల్' అనే యూట్యూబ్‌ను నిర్వహిస్తున్నాడు. దీనికి పదిలక్షలమం దికిపైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. జస్బీర్ సింగ్ 2024లోనే పాకిస్తాన్‌కు మూడుసార్లు వెళ్లాడని అధికారులు వెల్లడించారు. పాకిస్తాన్‌లోని వివిధ సిక్కు పవిత్ర స్థలాలకు తీసుకెళ్లే జాతాలో భాగంగా పాకిస్తాన్‌కి వెళ్లిన సింగ్ ఆ పర్యటనకు సంబంధించిన వీడియోలు షేర్ చేశారు. పోలీసులతో కొద్దిసేపు మాట్లాడిన తర్వాత ప్లాట్‌ఫారమ్‌పై ఉన్న మరో పాకిస్తానీ అధికారిని జస్బీర్ సింగ్ పలకరించడానికి ప్రయత్నించాడు ఈ వీడియోకు 'పాకిస్తానీ పోలీస్ డా పియార్ (పాకిస్తానీ పోలీసుల ప్రేమ(అని క్యాప్షన్ పెట్టారు. ఈ వీడియోల ఆధారంగా జస్బిందర్‌సింగ్‌ను అరెస్టు చేసినట్లు తెలుస్తుంది. పాకిస్తాన్‌కు గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలతో గతంలో అరెస్టు చేసిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో, పాకిస్తాన్ హైకమిషన్ అధికారిగా బహిష్కరించబడిన పాకిస్తాన్ జాతీయుడు ఎహ్సాన్, ఉర్- రహీం అలియాస్ డానిష్‌తో సంబంధాలున్నట్లు డిజిపి గౌరవ్ యాదవ్ తెలిపారు.

తగ్గిన రూపాయి విలువ

ముంబయి : వరుసగా రెండో సెషన్‌లోనూ రూపాయి విలువ పడిపోయింది. బుధవారం అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ 29 పైసలు పతనమై 85.90కి దిగజారింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య ఆందోళనల నేపథ్యంలో చమురు ధరలు పెరగొచ్చనే అంచనాల్లో ఫారెక్స్ ట్రేడర్లు డాలర్లను ఎక్కువ కొనుగోలు చేయడంతో రూపాయిపై ఒత్తిడి చోటు చేసుకుంది. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో 85.69 వద్ద తెరుచుకున్న రూపాయి విలువ.. ఇంట్రాడేలో ఏకంగా 86.05- 85.69 కదలాడింది. దీంతో రెండు రోజుల్లో 51 పైసలు విలువ కోల్పోయినట్లయ్యింది.

స్టీల్ 50 శాతం టారిఫ్‌లపై ట్రంప్ సంతకం

- అల్యూమినియంపైనా రెట్టింపు సుంకాలు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పినంత పని చేస్తున్నారు. తన వాణిజ్య యుద్ధంతో ప్రపంచ దేశాలను బెంబేలెత్తిస్తున్నారు. ఇందులో భాగంగానే స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ఇటీవలే ప్రకటించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులపై ట్రంప్ బుధవారం సంతకాలు చేశారు. ఇవి తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. బ్రిటన్‌తో వాణిజ్య ఒప్పందం అమలులో ఉన్న నేపథ్యంలో ఆ దేశానికి మాత్రం 25 శాతం సుంకాలు వర్తిస్తాయని అక్కడి అధికార వర్గాలు తెలిపాయి. స్వదేశీ స్టీల్ పరిశ్రమను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు గత వారం ట్రంప్ ప్రకటించారు. తమ ప్రభుత్వం నిర్ణయం వల్ల స్థానిక స్టీల్ పరిశ్రమకు మద్దతు లభించనుందన్నారు. అమెరికా స్టీల్ పరిశ్రమ అభివృద్ధి కోసం 14 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు చెప్పారు. జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. స్టీల్ పరిశ్రమలో ఇక నుంచి ఉద్యోగులు తీసివేత ఉండదని, ఔట్ సోర్సింగ్ ఉండదన్నారు. ప్రస్తుతం అమెరికాకు ఏడాదికి 5 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.40వేల కోట్ల పైగా) విలువ చేసే స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేస్తోంది. అమెరికా చర్యలు భారత ఉత్పత్తిదారులు, ఎగుమతిదారుల లాభదాయకతను దెబ్బతీస్తుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్ఐ) వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ ఇంతక్రితం ఆందోళన వ్యక్తం చేశారు. స్టీల్, ఆల్యూమినియంపై ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు ఈ రంగాన్ని దెబ్బతీయనున్నాయని ఇంజనీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఇఇపిసి) తెలిపింది. బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, స్టీల్‌పై ఉన్న 25 శాతం సుంకాన్ని అమెరికా మినహాయించిన విషయాన్ని ఇఇపిసి అధ్యక్షుడు చద్దా గుర్తు చేశారు. భారత్ కూడా ద్వైపాక్షిక చర్చల ద్వారా ఇలాంటి సానుకూల మినహాయింపును కోరాలని సూచించారు.

'ఇథనాల్'పై కన్నెర్ర

- ఫ్యాక్టరీ పరిసరాల్లో ఉద్రిక్తత.. అట్టుడికిన పెద్ద ధన్వాడ
- ఫ్యాక్టరీ నిర్మించొద్దంటూ పది గ్రామాల ప్రజల ఆందోళన
- లాఠీలు ఝుళిపించిన పోలీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా బుధవారం సుమారు పది గ్రామాల ప్రజలు పెద్దఎత్తున ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఫ్యాక్టరీ నిర్మించొద్దంటూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కర్రలు పట్టుకుని భారీగా తరలివచ్చి.. వాహనాలను ధ్వంసం చేశారు. ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఒప్పుకునేది లేదంటూ తెగేసి చెప్పారు. ఫ్యాక్టరీ నిర్వాహకులు నిర్మించిన కంటైనర్లను తగలబెట్టారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా 12 నెలలుగా ఆ ప్రాంతంలోని 10 గ్రామాల ప్రజలు ఆందోళన చేస్తున్నారు. గతంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు కొంతకాలం వివాదం సద్దుమణిగింది. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించి గాయత్రి కంపెనీ యజమాన్యం మంగళవారం అర్ధరాత్రి కార్మికులను తీసుకొచ్చింది. గుట్టుచప్పుడు కాకుండా మళ్లీ పనులు ప్రారంభించేందుకు సిద్ధమైంది. విషయం తెలుసుకున్న ప్రజలు బుధవారం పెద్దఎత్తున కర్రలు చేతబట్టుకుని అక్కడకు చేరుకున్నారు. పచ్చని పంట పొలాలపై విషం చిమ్మే ఫ్యాక్టరీలను నిర్మించడం సరికాదని, ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఒప్పుకోబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా పనులు మొదలు పెడితే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ క్రమంలో పోలీసులు కూడా భారీగా మోహరించారు. అయినా రైతులు, మహిళలు పరిశ్రమ ఏర్పాటు చేసే ప్రాంతానికి వెళ్లి టెంట్లను తొలగించి సామగ్రిని ధ్వంసం చేశారు. ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే ధన్వాడ చుట్టుపక్కల ఉన్న పది గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకుంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణానది తీరంలో ఇలాంటి ఫ్యాక్టరీలు పర్యావరణానికి తీరని నష్టం అన్నారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు లాఠీచార్జి చేశారు. పలువురిపై అక్రమ కేసులు బనాయించారు.

రెవెన్యూ డే నిర్వహణకు నిధులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతి ఏడాది జూన్ 20న జరిగే రెవెన్యూ డే సందర్భంగా రెవెన్యూ అవగాహన కార్యక్రమాలు, ఈవెంట్స్, ప్రోగ్రామ్స్ నిర్వహించేందుకు ప్రభుత్వం రూ.52 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం జిఓఆర్‌టి నెంబరు 532ను విడుదల చేసింది. నిధులు విడుదల చేయడం పట్ల ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రామిశెట్టి వెంకట రాజేష్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్‌బిఐ ఎంపిసి భేటీ ప్రారంభం..

ముంబయి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశం బుధవారం ప్రారంభమైంది. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన మూడు రోజుల పాటు సాగనున్న ఈ మానిటరింగ్ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీ నిర్ణయాలను శుక్రవారం మీడియాకు వెల్లడించనున్నారు. ఈ దఫా కూడా కీలక వడ్డీ రేట్లలో కోత ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం 4 శాతం దిగువన కొనసాగుతోన్న నేపథ్యంలో దేశ వృద్ధికి మద్దతిచ్చేందుకు ఆర్‌బిఐ సానుకూల నిర్ణయం ఉంటుందని భావిస్తున్నారు. ఇంతక్రితం రెండు భేటీల్లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున రెపోరేటుకు కోత పెట్టింది.

చైనా అధ్యక్షుడితో వ్యవహారం కష్టమే ! : ట్రంప్ వ్యాఖ్యలు

వాషింగ్టన్ : చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో వ్యవహారం చాలా కష్టమని, ఆయనతో ఒప్పందాన్ని చేసుకోవడమంటే మరింత సంక్లిష్టమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్‌లో బుధవారం ఒక పోస్టు పెట్టారు. చైనా అధ్యక్షుడంటే నాకు ఇష్టం, కానీ ఆయనతో చాలా కష్టమని ఆయన ఆ పోస్టులో వ్యాఖ్యానించారు. ఈ వారంలో జిన్‌పింగ్‌తో ట్రంప్ మాట్లాడతారని వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి కరోలిన్ లెవిట్ చెప్పారు. జెనీవాలో గత నెల్లో కుదిరిన టారిఫ్ ఒప్పందంపై నెలకొన్న అభిప్రాయభేదాలను పరిష్కరించుకోవాలని ఇరువురు నేతలు భావిస్తున్నారని చెప్పారు. ట్రంప్ తన అధికారాలను అతిక్రమించి, అత్యవసర అధికారాల చట్టం కింద చైనా, ఇతర దేశాల నుండి వచ్చే దిగుమతులపై పెద్ద మొత్తంలో టారిఫ్‌లు విధించారని గత వారం అమెరికా వాణిజ్య న్యాయస్థానం రూలింగ్ ఇచ్చింది. ఆ రూలింగ్ వచ్చిన 24గంటల్లోగా ఫెడరల్ అప్పీల్స్ కోర్ట్ టారిఫ్‌లను పునరుద్ధరించింది. ప్రభుత్వం అప్పీల్ చేసే విషయాన్ని పరిశీలించేందుకు వాణిజ్య న్యాయస్థానం రూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని పేర్కొంది.

బ్రిక్స్ సమావేశానికి మోడీ హాజరు!

న్యూఢిల్లీ : వచ్చే నెలలో బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరుకానున్నారు. ఈ సమావేశానికి రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షులు జిన్‌పింగ్‌లతో పాటు సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇరాన్, ఈజిప్టు, ఇండోనేషియా నాయకులు హాజరవుతారని భావిస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల కూటమి జి-7కు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్‌ను అమెరికా భావిస్తోంది. ఆపరేషన్ సిందూర్ తరువాత జరుగుతున్న ఈ కార్యక్రమానికి మోడీ హాజరుకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ బ్రిక్స్ సమావేశంలో సీమాంతర ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఉమ్మడి ప్రకటన భారత్‌కు కీలకమైనదిగా అధికారులు భావిస్తున్నారు. బ్రిక్స్ సమావేశంలో వాణిజ్యం, ప్రత్యామ్నాయ కరెన్సీ వినియోగంపై జరిగే చర్చలపై కూడా అందరి దృష్టి ఉంది. బ్రిక్స్ 'డి-డాలరైజేషన్' ప్రణాళికలకు వ్యతిరేకంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. బ్రిక్స్ సమావేశం నోట్ ప్రకారం అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్), ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటిఓ) వంటి సంస్థల్లో సంస్కరణలు, 'నాయకత్వ స్థానాల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యాన్ని పెంచడం', ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గ్లోబల్ సౌత్ సహకారం.. వంటి అంశాలపైనా ఈ శిఖరాగ్ర సమావేశం చర్చిస్తుంది.

కెనడాలో జి-7 శిఖరాగ్ర సమావేశం జరిగిన రెండు వారాల తర్వాత అంటే జూలై 6, 7 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరుగుతుంది. కెనడాలో కొత్తగా ఎన్నికైన ప్రధాన మంత్రి మైక్ కార్నీ జి-7 సమావేశానికి భారత ప్రధాని మోడీని ఇప్పటి వరకూ ప్రత్యేక ఆహ్వానితుడిగా ఆహ్వానించలేదు. బ్రెజిల్, దక్షిణాఫ్రికా, మెక్సికో వంటి ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలను కూడా ఆహ్వానించారు. గత రెండు దశాబ్దాలలో భారతదేశం అనేక జి-7, జి-8 కార్యక్రమాలకు ఆహ్వానించబడింది. 2019 నుండి ప్రతి జి-7 శిఖరాగ్ర సమావేశానికి మోడీ హాజరయ్యారు. బ్రిక్స్ కూటమిలో బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా సభ్య దేశాలు. ఈ కూటమిలోకి కొత్తగా సౌదీ అరేబియా, యుఎఇ, ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, ఇండోనేషియా ప్రవేశించాయి. ఈ దేశాలు ప్రపంచ జనాభాలో సగం, ప్రపంచ జిడిపిలో 39 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

జస్టిస్ యశ్వంత్‌వర్మపై అభిశంసన

- తీర్మానంపై అన్ని పార్టీలతో చర్చలు ప్రారంభించాం : కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు

న్యూఢిల్లీ : వచ్చే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెడతామని, ఈ తీర్మానంపై అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకే కేంద్రప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఈ విషయంపై పార్టీలతో చర్చలు ప్రారంభించినట్లు చెప్పారు. న్యాయవ్యవస్థలో అవినీతిని నిర్మూలించడానికి రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని అన్నారు. జులై 21 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానాన్ని అన్ని పార్టీలు సమిష్టిగా ప్రతిపాదించాలని ప్రభుత్వం కోరుకుంటోందని చెప్పారు.

ఈ తీర్మానం ప్రణాళిక గురించి అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు ఇప్పటికే సమాచారం అందించామని, మిగిలిన చిన్న పార్టీలను సంప్రదిస్తామని రిజిజు చెప్పారు. 'అవినీతికి సంబంధించిన అంశం ఒక రాజకీయ పార్టీ ఎజెండా కాదని ప్రభుత్వం భావిస్తోంది. అవినీతి ముప్పునకు వ్యతిరేకంగా పోరాడటం అన్ని పార్టీల వైఖరి.. అది న్యాయవ్యవస్థ అయినా లేదా మరే ఇతర రంగం అయినా' అని మంత్రి చెప్పారు. న్యాయవ్యవస్థలో అవినీతిని నిర్మూలించే అంశంలోకి ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని తీసుకోవాలని కోరుకుంటుందని తెలిపారు.

1968 న్యాయమూర్తుల (విచారణ) చట్టం ప్రకారం.. లోక్‌సభ, రాజ్యసభల్లో ఏదైనా ఒక సభలో న్యాయమూర్తిని తొలగించాలనే ప్రతిపాదనను ఆమోదించిన తరువాత దీనిపై విచారణకు ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) లేదా సుప్రీంకోర్టు జడ్జి, 25 హైకోర్టులలో ఒక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రముఖ న్యాయ నిపుణుడు ఉంటారు. ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ యశ్వంత్ వర్మ ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో ఆయన నివాసంలో జరిగిన అగ్ని ప్రమాదం సందర్భంగా భారీ సంఖ్యలో నోట్ల కట్టలు వెలుగు చూడటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీనిపై విచారణకు అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఏర్పాటు చేసిన అంతర్గత కమిటీ తన విచారణలో జస్టిస్ వర్మను దోషిగా పేర్కొంటూ నివేదిక సమర్పించింది. రాజీనామా చేయాలని సిజెఐ చేసిన విజ్ఞప్తిని జస్టిస్ వర్మ తిరస్కరించారు. దీంతో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానాన్ని సిఫార్సు చేస్తూ జస్టిస్ సంజీవ్ ఖన్నా రాష్ట్రపతి, ప్రధానమంత్రికి లేఖ రాశారు.

త్రివిధ దళాలకు విశిష్ట సేవా పతకాలు



న్యూ ఢిల్లీ : త్రివిధ దళాలకు ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిం చిన విశిష్ట సేవా పతకాలను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అందజేశారు. రక్షణశాఖ ఆధ్వర్యాన బుధవారం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 30 మంది అధికారులకు పరమ విశిష్ట సేవా పతకాలు, ఐదుగురికి ఉత్తమ యుద్ధ సేవా పతకాలు, 57 మందికి అతి విశిష్ట సేవా పతకాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. పరమ విశిష్ట సేవా పతకం, నౌ సేనా మెడల్ పొందిన వారిలో ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలికి చెందిన వైస్ అడ్మిరల్ శ్రీనివాస్ వెన్నం ఉన్నారు. కొచ్చి కేంద్రంగా ఉన్న సదరన్ కమాండ్‌లో నౌకాదళానికి చెందిన అన్ని రకాల శిక్షణ పర్యవేక్షణలో ఉన్నారు. 38 ఏళ్లుగా వివిధ హోదాల్లో నౌకాదళంలో సేవలందిస్తూ వైస్ అడ్మిరల్ స్థాయికి చేరుకున్నారు. 2021లో అతి విశిష్ట సేవా పతకాన్ని పొందారు.

జలాంతర్గామి యుద్ధతంత్రంలో నిష్ణాతుడిగా నౌకాదళంలో పేరొందారు. ఐఎన్ఎస్ విజయ్ దుర్గ్ సహా పలు జలాంతర్గాముల కీలక ఆపరేషన్స్‌లో పని చేసిన శ్రీనివాస్, ప్రస్తుతం వాటి గురించి శిక్షణ ఇస్తున్నారు.

దక్షిణ కొరియా అధ్యక్షుడిగా లీ జే ప్రమాణస్వీకారం

- అవినీతి, అసమానతలపై పోరు సల్పుతామని ప్రతిన

సియోల్ : దక్షిణ కొరియా నూతన అధ్యక్షుడిగా లీ జే మయంగ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. బాల్యంలో దుర్భర దారిద్ర్యం నుండి దేశ అత్యున్నత పదవికి ఎదిగిన లీ అసమానతలపై, అవినీతిపై పోరు సల్పుతానని ప్రతిన చేశారు. నేషనల్ అసెంబ్లీలో తొలిసారిగా ప్రసంగిస్తూ ఆయన, చర్చలు, సహకారం ద్వారా కొరియా ద్వీపకల్పంలో శాంతిని నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. ఉత్తర కొరియాతో చర్చలు జరుపుతామన్నారు. అమెరికా, జపాన్‌లతో కలిసి త్రైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందిస్తామని చెప్పారు. అమెరికాతో గల వాణిజ్య సమస్యల గురించి లీ నేరుగా ప్రస్తావించలేదు. మందగమనంతో సాగుతున్న దేశీయ ఆర్థిక వ్యవస్థకు పునరుత్తేజం కలిగించడం తన ప్రథమ ప్రాధాన్యత అని చెప్పారు. మాంద్యం ముప్పులకు వ్యతిరేకంగా ఎమర్జన్సీ టాస్క్‌ఫోర్స్‌ను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇరుగు, పొరుగు దేశాలతో ఆచరణాత్మక దౌత్యాన్ని అనుసరిస్తామని చెప్పారు. లీ ఎన్నికతో దేశ విదేశాంగ విధానంలో తక్షణమే ప్రధానమైన మార్పు ఏదైనా వస్తుందా లేదా అన్నది వెంటనే తెలియరాలేదు.

ఒకవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్ విధానం, మరో వైపు ఉత్తర కొరియా అణు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం, ఈ రెండూ కొత్త అధ్యక్షుడి ముందు కఠినమైన సవాళ్లుగా నిలిచివున్నాయి. పార్లమెంట్‌లో ప్రసంగించిన అనంతరం అధ్యక్షుడు అమరవీరులకు నివాళులర్పించారు.

వైసిపి ఆధ్వర్యాన వెన్నుపోటు దినం

(మొదటి పేజీ తరువాయి)

అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు యల్లనూరు మండలం తిమ్మంపల్లిలో గృహ నిర్బంధం చేశారు. బయటకు వెళ్లనీయకుండా ఆయన ఇంటికి అడ్డంగా పోలీసు వాహనం ఉంచారు. తాను తాడిపత్రి నియోజకవర్గంలో పర్యటించేందుకు కోర్టు అనుమతి ఉన్నా ఎందుకు పదేపదే అడ్డుకుంటున్నారని పోలీసులను పెద్దారెడ్డి ప్రశ్నించారు. విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యానికి గరవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకే జిల్లా ఎస్‌పి నడుచుకుంటున్నారని విమర్శించారు. తాడిపత్రి ఎవరి జాగీరు కాదన్న విషయాన్ని కొందరు గుర్తుంచుకోవాలన్నారు. రాజమహేంద్రవరంలో మాజీ ఎంపి భరత్ ఆధ్వర్యంలో నల్ల కండువాలు ధరించి, నల్ల బెలూన్లు, ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. దీనిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో, పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. పోలీసుల తీరుకు నిరసనగా నాయకులు రోడ్డుపైనే బైఠాయించారు. దీంతో పోలీసులు ర్యాలీకి అనుమతించారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలతోపాటు, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను టిడిపి కూటమి ప్రభుత్వం ఉల్లంఘించిందన్నారు. ఎస్‌సి. ఎస్‌టి, బిసి, మైనార్టీలకు 50 ఏళ్ల నిండితే పింఛన్లు ఇస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పి ఏడాదిలో ఒక్కరికీ కొత్త ఫించన్లు ఇవ్వలేదన్నారు. అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం, ప్రతి మహిళకు నెలకు రూ.1,500, నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఊసేలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

న్యాయమూర్తుల అవినీతి, దుష్ప్రవర్తన వ్యవస్థపై విశ్వాసానికి ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)


రాబోయే ప్రభుత్వ నియామకాలు లేదా రాజకీయ అవకాశాల వల్ల జ్యుడీషియల్ నిర్ణయాలు ప్రభావితమవుతున్నాయనే ఒక భావన తలెత్తుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయమూర్తి రాజకీయ పదవిని చేపట్టడానికి పోటీ చేస్తే అది న్యాయవ్యవస్థ నిష్పాక్షికత, స్వేచ్ఛలపై సందేహాలు రావడానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ఈ కారణాల వల్లనే తాను, తన సహచరులు చాలామంది రిటైర్ అయిన తర్వాత ప్రభుత్వం నుండి ఎలాంటి పదవులు తీసుకోరాదని బహిరంగంగా ప్రతిన చేశామని గవాయ్ చెప్పారు. న్యాయవ్యవస్థ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, విశ్వసనీయతను పరిరక్షించే చర్యే తమ ఈ నిబద్ధత అని ఆయన పేర్కొన్నారు.

ఈ డిజిటల్ శకంలో సమాచారం చాలా వేగంగా, స్వేచ్ఛగా పయనిస్తోందని, అందువల్ల ప్రజల్లో అభిప్రాయాలు కూడా చాలా త్వరగా రూపుదిద్దుకుంటున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను తట్టుకునేలా న్యాయవ్యవస్థ వుండాలని అన్నారు. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. సుప్రీంకోర్టు న్యాయమూ ర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను వెల్లడించడం, నైతిక నాయకత్వానికి ఉదాహర ణగా నిలవడం, జవాబుదారీతనాన్ని పెంపొందిం చడం వంటి చర్యల వల్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడానికి కృషిచేశామని చెప్పారు.

జులై 21 నుంచి ఆగస్టు 12 వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాల జరగనున్నాయి. ఆగస్టు 12 వరకు 23 రోజులపాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు పార్లమెంట్ సమావేశాల షెడ్యూల్‌ను బుధవారం ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రవాద దాడిపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కీలకమైన బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. జాతీయ భద్రత, ఆర్థిక స్థితిగతులపైనా చర్చించే అవకాశం ఉంది. బీమా రంగంలో ఎఫ్‌డిఐ పరిమితిని 100 శాతానికి పెంచుతూ సవరణ బిల్లు ప్రవేశపెట్టే అవకాశమున్నట్టు తెలుస్తోంది. మీడియా నివేదికల ప్రకారం, బిల్లు ముసాయిదా సిద్ధంగా ఉంది. త్వరలో ఆమోదం కోసం కేబినెట్ ముందుకు రానుంది. కేబినెట్ ఆమోదం తరువాత ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టే ప్రక్రియను ప్రారంభిస్తుంది. ఈ సమావేశాల్లో పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై చర్చించనున్నట్లు తెలిసింది. గతంలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రెండు భాగాలుగా జరిగాయి. మొదటి సమావేశం జనవరి 31న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకూ కొనసాగింది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల రెండో భాగం మార్చి 10న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగిసింది.

బొమ్మల కొలువు





తోటకూర యశశ్రీ,
7వ తరగతి,
ఆంధ్రా హైస్కూలు,
ఒంగోలు.










కుందూరు కావ్య,
5వ తరగతి,
ఆంధ్రాహైస్కూలు.



సహాయం

ఒక గ్రామంలో వెంకయ్య అనే రైతు ఉన్నాడు. అతనికి కొన్ని గేదెలు, ఆవులు ఉండేవి. వాటిలో రాము అనే లేగదూడ అంటే వెంకయ్యకు ఎంతో ఇష్టం. ఎందుకంటే అది వెంకయ్య చెప్పినట్టు నడుచుకుంటుంది. అన్ని మంచిపనులు చేసేది. రాము అంటే ఊరిలో వారందరికీ చాలా ఇష్టం. దానిని ఎవరైనా సులభంగా గుర్తు పట్టేవారు.

ఒకరోజు రాము గడ్డి మేస్తుంటే ఎవరో ఏడుస్తున్న శబ్దం వినపడింది. పొదల్లో నుండి శబ్దం వస్తుందని గమనించి తన ముందు కాలితో ఆ పొదను అటు ఇటూ అంది. ఆ పొదల్లో ఒక జింక పిల్ల ఏడుస్తూ కనిపించింది. వెంటనే రాము 'ఏయ్, ఎవరు నువ్వు? ఎందుకు ఏడుస్తున్నావు? అని అడిగింది. అప్పుడు జింకపిల్ల 'నేను ఈ పక్కనే ఉన్న అడవిలో ఉంటాను. నా పేరు కృష్ణ. నేను అడవిలో మేత మేసుకుంటూ తప్పిపోయాను. నాకు మా ఇల్లు గుర్తురావడం లేదు. మా అమ్మ నా కొరకు ఎదురుచూస్తు ఉంటుంది' అని ఏడుస్తూ చెప్పింది జింకపిల్ల కృష్ణ.


అప్పుడు రాము కృష్ణను తీసుకొని అడవిలో వాళ్ళ అమ్మకు అప్పజెప్పింది. అలా రాము, కృష్ణ మంచి స్నేహితులు అయ్యాయి. అప్పుడప్పుడు అవి రెండూ కలుసుకునేవి. ఒకరోజు రాము, కృష్ణను కలిసి తిరిగి వస్తుండగా ఒక గుంటనక్క చూసింది. అది రామును చంపడానికి చూస్తుంది.

అది గమనించిన కృష్ణ వెంటనే అటుగా మామిడి తోటలో వనభోజనాలకు వచ్చిన పిల్లల వైపు పరుగెత్తింది. కృష్ణను చూసిన పిల్లలు దానిని పట్టుకుందామని పరుగెట్టారు. అప్పుడు కృష్ణ గుంటనక్క వైపు పరుగెత్తి పొదలో దాక్కుంది. అక్కడ రాముని తన గోళ్లతో గట్టిగా పటుకున్న నక్కని చూసి పిల్లలు దాన్ని కొట్టి తరిమేశారు. ఆపదలో ఉన్న తనను రక్షించడానికే కృష్ణ అలా చేసిందని గ్రహించిన రాము దానికి కృతజ్ఞతలు చెప్పింది.



- ఎం.డి. ఆస్మిన్,
ఇంటర్మీడియట్





దాసరి క్రాంతి, 3వ తరగతి, గుణదల, విజయవాడ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com 83329 25496

జీవన సౌరభం
గెలవాలనే స్ఫూర్తితో
పోరాడితే ఓడినా తట్టుకోగలరు.

ఐఐటీయన్ల ఊరు ...

పిల్లలను ఐఐటి లాంటి ఉన్నత చదువులు చదివించడం కష్టమైన కుటుంబాలు వారివి. మగ్గం ఆడితేనే వాళ్ల కుటుంబం గడుస్తుంది. ప్రతి ఇల్లూ 'గమ్‌చాస్' (టవల్స్) తయారు చేయడంలో నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది. జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌కి ఎగుమతి చేసేందుకు టవళ్లను తయారుచేయడం, ప్యాకింగ్ చేయడం ఆ గ్రామంలోని ప్రతి ఒక్కరి దినచర్య. చాలామందికి 'మాంచెస్టర్ ఆఫ్ బీహార్'గా తెలిసిన ఆ ఊరు బీహార్ గయ జిల్లాలోని పట్వాటోలీ. ప్రతి ఐదు ఇళ్లల్లో ఒకటి టన్నులకొద్దీ టవళ్లని తయారుచేస్తుంది. ఏడాదికి సుమారు రూ.100 కోట్ల వ్యాపారం ఒక్క పట్వాటోలీ నుండే అవుతుంది. అయితే ఇప్పుడు మనం ఆ వ్యాపారం, ఆ టవళ్ల తయారీ గురించి కాదు చెప్పుకుంటోంది. ఆ ఊరికి ఉన్న మరో పేరు 'ఐఐటి గ్రామం'.. దశాబ్దకాలంలో ఆ గ్రామం నుండి 125 మందికి పైగా విద్యార్థులు దేశ నలుమూలల్లోని ఐఐటి కాలేజీలో విద్యనభ్యసిస్తున్నారు. గడిచిన మూడేళ్లల్లోనే 30 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఈ కృషి వెనుక ఎంతోమంది మేధావుల ప్రతిభ దాగుంది. తమ ఊరి బాగు కోసం తపనపడే వ్యక్తులందరూ ఏకమై ఈ విజయం సాధించారు.

ఊరివాడైన చంద్రకాంత్ పటేశ్వర్ 'వృక్ష్ బి ద చేంజ్' పేరుతో గ్రామంలో ఓ ఇన్‌స్టిట్యూట్‌ని ఏర్పాటుచేశారు. వృత్తిరీత్యా ఇంజినీర్ అయిన చంద్రకాంత్ ఈ బృహత్తర కార్యక్రమం తలపెట్టడం వెనుక ఓ కన్నీటి వ్యథ ఉంది. చంద్రకాంత్ చదువుకునే రోజుల్లో ఆయన ఇద్దరు స్నేహితులు, ఫీజులు కట్టలేక చదువు మధ్యలోనే ఆపేశారు. భవిష్యత్తుపై ఎన్నో కలలు కన్న ఆ ఇద్దరూ అలా ఉండిపోయేసరికి చంద్రకాంత్ తీవ్రంగా కలతచెందారు. అప్పుడే ఆయన ఒక నిర్ణయం తీసుకున్నారు. 'డబ్బు లేని కారణంగా ఎవరూ చదువును దూరం చేసుకోకూడద'ని ఓ లక్ష్యం పెట్టుకున్నారు. బెంగళూరులో కొన్నేళ్లు పనిచేసిన చంద్రకాంత్ 2013లో గ్రామానికి తిరిగివచ్చారు. అప్పుడే 'వృక్ష్‌'కి బీజం పడింది. ప్రస్తుతం ఇక్కడ 120 మంది విద్యార్థులకు ఐఐటి శిక్షణ ఉచితంగా ఇస్తున్నారు.

శిక్షణ గురించి చంద్రకాంత్ ఇలా అంటున్నారు. 'ప్రతిభావంత విద్యార్థులు మాత్రమే నా లక్ష్యం కాదు. చదువులో వెనుకబడిన వారు కూడా భవిష్యత్తులో ఏదైనా సాధించాలని పట్టుదలగా ఉంటారు. అలాంటి వారికి కూడా 'వృక్ష్' స్వాగతం పలుకుతుంది. కేవలం వారి కోసమే ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లోని పిల్లల కోసం 24/7 మేము సిద్ధంగా ఉంటాం'. అని చెబుతున్నారు.

ఇక్కడ శిక్షణ తీసుకుంటున్న గ్రామ విద్యార్థులు, కుటుంబం గడవడానికి విద్యతో పాటు టవళ్ల తయారీ కూడా చేస్తున్నారు. ఆ విద్యార్థుల్లో 19 ఏళ్ల సాగర్ కుమార్ ఉన్నాడు. సాగర్ చిన్నప్పుడే తండ్రి చనిపోయాడు. ఇద్దరు తమ్ముళ్లు, ఒక చెల్లికి పెద్దన్నయ్యగా ఉన్న సాగర్ ఉన్నత చదువు చదివే స్థోమత లేదు. ఈ పరిస్థితుల్లో అమ్మకి సాయంగా టవళ్ల తయారీకి పూనుకున్నాడు. అప్పుడే 'వృక్ష్' ప్రతినిధుల బృందం సాగర్‌ని కలిసింది. 12వ తరగతి వరకు అతని చదువుకు సాయం చేసింది. ట్యూషన్ ఫీజులు కట్టింది. ఈ సాయం గురించి సాగర్ ఇలా చెబుతున్నాడు. 'వృక్ష్' లేకపోతే నేను లేను. నా చదువు లేదు' అంటున్న సాగర్ ఐఐటి జెఇఇ మెయిన్స్‌లో 94.8 శాతం మార్కులు సాధించాడు. 'వృక్ష్' నుండి ఐఐటి సాధించిన వందలమంది లాగే తాను కూడా సాధిస్తానని గట్టి నమ్మకంతో ఉన్నాడు. ఈ ఇనిస్టిట్యూట్ నుండి ఈ ఏడాది ఐఐటిజెఇఇ అడ్వాన్స్‌కి 28 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఇంతమంది విజయం కోసం ఇక్కడ ఇంజినీర్లు, టీచర్లు, ఐఐటియన్స్ ప్రతి రోజూ ఆన్‌లైన్లో క్లాసులు తీసుకుంటారు. వీరంతా పట్వాటోలీ గ్రామంవారే కావడం విశేషం.




అర్హత సాధించిన 28 మందిలో 17 ఏళ్ల అంజలి కుమారి కూడా ఉంది. తను 10వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివింది. 'వృక్ష్' శిక్షణలో అంజలి 90.8 శాతం మార్కులతో అర్హత సాధించింది. దీని గురించి తను ఇలా చెబుతోంది. '11వ తరగతిలో ఉన్నప్పుడు ఈ ఇనిస్టిట్యూట్ గురించి తెలిసింది. ప్రైవేటు జాబ్ చేసే నాన్న నా ఉన్నత చదువులకు ఖర్చు పెట్టే స్థోమత లేదు. అటువంటి పరిస్థితుల్లో 'వృక్ష్' నాకు అండగా నిలిచింది. సీనియర్ల సహకారం అమోఘం. అర్ధరాత్రి సమయం లో అడిగినా ఎంతో ఓపికగా మా ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు' అంటోంది.

ఈ కృషి కొన్ని దశాబ్దాలుగా సాగుతున్న ఫలితంగా ఇప్పుడు ఆ గ్రామంలో ప్రతి ఇంట్లో ఓ ఇంజినీరు ఉన్నారు. ఐఐటియన్లు ఉన్నారు. ఢిల్లీలో ఐఐటి విద్యనభ్యసిస్తున్న గ్రామవాసి సునీల్ కుమార్ దీని గురించి ఏం చెప్పారంటే.. 'మా గ్రామం ఒకప్పటిలా ఇప్పుడు లేదు. 'ఐఐటి గ్రామం'గా పిలిచే స్థాయికి వెళ్లింది. 'వృక్ష్' కృషిని ఎంత ప్రశంసించినా తక్కువే. ఆ కృతజ్ఞతతోనే నేను ఇక్కడ విద్యార్థులకు ఉచితంగా క్లాసులు చెబుతున్నాను' అంటున్నారు.

వరదలా ఇంతమంది ఇంజినీర్లు ఈ గ్రామం నుండి రావడానికి చాలా కాలం క్రితమే అంటే సుమారు 35 ఏళ్ల క్రితమే జితేంద్రకుమార్ ఈ ఘనత సాధించారు. 1991లో బిహెచ్‌యులో ఐఐటి సాధించి, గ్రామంలోని మొట్టమొదటి ఐఐటియన్‌గా ఆయన గుర్తింపుపొందారు. ఈ ఇనిస్టిట్యూట్ గురించి ఆయన ఏమంటున్నారంటే.. 'నేను ప్రతి ఏడాది సెలవులకు ఇక్కడికి వచ్చినప్పుడు గ్రామంలోని విద్యార్థుల్లో ఐఐటి కలని సజీవంగా ఉంచేవాడ్ని. వాళ్లతో చర్చలు జరిపేవాడ్ని. 1997లో అమెరికా కంపెనీలో నాకు ఉద్యోగం వచ్చింది. అప్పుడు ఈ గ్రామం నాకు ఎంతో స్వాగత సత్కారాలు చేసింది. నాపేరు ముందు, అమెరికా అని, ఐఐటియన్ అని నిక్‌నేమ్ పెట్టి పిలిచింది. ఆ సంతోషం నా ఒక్కడితోనే ఆగిపోకూడదని అనుకునేవాడ్ని. నా తరువాత 1999లో గ్రామం నుండి ఏడుగురు విద్యార్థులు ఐఐటికి అర్హత సాధించారు. వారు ఓ ఇనిస్టిట్యూట్‌ని పెట్టి గ్రామంలోని విద్యార్థుల కోసం శిక్షణ ఇచ్చారు. అయితే అది మధ్యలోనే ఆగిపోయింది. కానీ 'వృక్ష్' ఐఐటి కలని నిజం చేస్తోంది' అంటున్నారు.

ఐఐటి ఖరగ్‌పూర్‌లో మైనింగ్ ఇంజినీరింగ్ చేస్తున్న శిల్పకుమారి ఇలా చెబుతున్నారు. 'నేను చదువులో బాగా ఉండేదాన్ని. కానీ మా కుటుంబానికి ఉన్నత చదువుల కోసం ఆడపిల్లని దూరప్రాంతాలకు పంపడం ఇష్టం లేదు. అలాంటి పరిస్థితుల్లో 'వృక్ష్' నా లక్ష్యాన్ని అందుకునేలా చేసింది' అంటోంది. ఇలా ఒక్కొక్కరిది ఒక్కో విజయగాథ. దేశంలోని ప్రముఖ ఐఐటిలో చదువుతోన్న విద్యార్థుల్లో ఈ ఇనిస్టిట్యూట్ నుండి వెళ్లిన వారు ఉన్నారు. 'అక్కడికి వచ్చిన విద్యార్థులకు కూడా 'వృక్ష్' గురించి తెలుసు' అని ముంబయి ఐఐటిలో చదువుతున్న పట్వాటోలీ విద్యార్థి ప్రియంషు కుమార్ గర్వంగా చెబుతున్నాడు. చదువు సమాజాన్ని ఎంతలా ప్రభావితం చేస్తుందో అనడానికి ఈ గ్రామం సజీవ ఉదాహరణ.

27న 'ఉమ్రావ్ జాన్' రీ రిలీజ్



జాతీయ ఉత్తమనటిగా రేఖ కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేసిన సినిమా 'ఉమ్రావ్ జాన్'. ముజాఫర్ అలీ దర్శకత్వం వహించిన ఈ క్లాసిక్ మూవీ మరోసారి విడుదల కానుంది. 1981 జనవరి 2న విడుదలైన ఈ సినిమా అప్పట్లో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. 1905లో వచ్చిన నవల ఆధారంగా ఈ సినిమా రూపుదిద్దుకుంది. లక్నోకు చెందిన వేశ్య నేపథ్యంలో సాగే ఈ సినిమాలో ఫరూఖ్ షేక్, నసీరుద్దీన్ షా, రాజ్ బబ్బర్, షౌకత్ ఆజ్మీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాలో నటనకు రేఖకు ఉత్తమ నటిగా జాతీయ అవార్డును తెచ్చిపెట్టింది. అలానే ఉత్తమ సంగీత దర్శకుడిగా ముహమ్మద్ జహూర్ ఖయ్యాం, ఉత్తమ నేపథ్య గాయనిగా ఆశా భోస్లే, జాతీయ ఉత్తమ కళా దర్శకుడిగా మంజూర్ అవార్డులు అందుకున్నారు. ఉత్తమ దర్శకుడిగా ముజఫర్ అలీ, సంగీత దర్శకుడు ముహ్మద్ జహూర్ ఖయ్యంతో కలిసి ఫిల్మ్ ఫేర్ అవార్డు పొందారు. 4 కె వర్షన్‌లో ఈనెల 27న ఈ సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్టు పీవీఆర్, ఐనాక్స్ సంస్థ తెలిపింది.

6న 'బద్మాషులు' చిత్రం విడుదల




మహేశ్ చింతల, విద్యాసాగర్ కారంపురి, బలగం సుధాకర్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్, కవితా శ్రీరంగం, దీక్షా కోటేశ్వర్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'బద్మాషులు'. శంకర్ చేగూరి దర్శకత్వంలో బి.బాలకృష్ణ, ఇ.రామ శంకర్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 6న విడుదల కానుంది. ఇటీవల జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో నటుడు, డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడారు. వినోద ప్రధానంగా రూపొందిన 'బద్మాషులు' చిత్రం మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ మాలిక్ రామ్ మాట్లాడుతూ మంచి సందేశాత్మకంగా తీసిన ఈ సినిమా భవిష్యత్తులో ఒక పెద్ద చిత్రానికి నాంది పలకబోతోందన్నారు.

'వానరన్'గా నగేష్ మనవడి ఎంట్రీ



హాస్య నటుడు నగేష్ మనవడు బిజేష్ నాగేష్ హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన 'వానరన్' చిత్రం ఆడియో ట్రైలర్ రిలీజ్ వేడుక ఇటీవల చెన్నైలో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ముఖ్య అతిథిగా హాజరై ఆడియో, ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో బిజేష్ నాగేష్, అక్షయ లొల్లుసభ జీవ, దీప శంకర్, ఆదేశ్ బాలా, నాంజిల్ వినయ్, బేబీ వర్ష తదితరులు నటించారు.



జులై 4న 'సోలో బాయ్'

బుల్లితెర నటుడు గౌతమ్ కృష్ణ 'సోలో బాయ్' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. నవీన్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్వేతా అవస్తి, రమ్య పసుపులేటి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్‌పై సతీష్ కుమార్ నిర్మిస్తున్నారు. పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, అరుణ్ కుమార్, ఆర్కే మామ, షఫీ, డాక్టర్ భద్రం కీలక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా, 'సోలో బాయ్' విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా జులై 4న థియేటర్స్‌లోకి రాబోతున్నట్లు ప్రకటించారు.

బివి వర్క్స్‌లో కొత్త సినిమా

బన్నీ వాస్ సొంత నిర్మాణ సంస్థ బివి వర్క్స్‌లో ఓ సినిమా తెరకెక్కుతోంది. సప్త అశ్వ క్రియేటివ్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంస్థలతో కలిసి ఆయన సినిమాలు నిర్మిస్తున్నారు. తాజాగా వీరు సంయుక్తంగా నిర్మిస్తున్న సినిమాకు సంబంధించిన ప్రీ-లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఎరుపు రంగు టోపీలు, నీలిరంగు ముసుగులు ధరించి వరుసగా నిల్చొని ఉన్న కొందరు వ్యక్తులతో కూడిన ఈ పోస్టర్.. ఫన్, మిస్టరీ, జానర్ సినిమా అని తెలుస్తోంది. జూన్ 6న ఫస్ట్ లుక్‌ని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. సరికొత్త వినోదాత్మక చిత్రాన్ని అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ చిత్రంతో విజయేంద్ర ఎస్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ సినిమాకి సోమరాజు పెన్మెత్స సహ నిర్మాత. ఆర్.ఆర్. ధ్రువన్ సంగీతం అందిస్తున్నారు.







బెంగళూరు చేరుకున్న విరాట్ కోహ్లికి జ్ఞాపికను అందజేస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య; టాప్‌లెస్ బస్‌లో ట్రోఫీతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లు

బెంగళూరు క్రీడాకారులకు ఘన స్వాగతం

- లక్షలాదిగా తరలి వచ్చిన అభిమానులు
- 'ఈ సాలా కప్ నమ్దే' నినాదంతో మార్మోగిన చినస్వామి స్టేడియం
- తొక్కిసలాట ఘటనతో 'విక్టరీ పరేడ్' వాయిదా

బెంగళూరు: 18ఏళ్ల తర్వాత ఐపిఎల్ ట్రోఫీని తొలిసారి కైవసం చేసుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు క్రీడాకారులకు ఘన స్వాగతం లభించింది. ఐపిఎల్ ట్రోఫీతో బుధవారం రాష్ట్రానికి చేరిన బెంగళూరు జట్టుకు విమానాశ్రయంలో తొలుత ఘన స్వాగతం లభించగా.. ఆ తర్వాత ఐపిఎల్ ట్రోఫీని ప్రదర్శిస్తూ క్రీడాకారులు టాప్‌లెస్ బస్‌లో ఊరేగింపుగా చిన్నస్వామి స్టేడియంకు బయల్దేరి వెళ్లారు. అక్కడ కిక్కిరిసిన అభిమానుల మధ్య తమ కలల కప్ గెలిచిన క్రీడాకారులకు ప్రత్యక్షంగా చూసేందుకు లక్షలాదిగా అభిమానులు విచ్చేశారు. 'ఈ సల నమ్దే'(ఈసారి కప్ మనదే) నినాదంతో చిన్నస్వామి స్టేడియం మొత్తం మార్మోగగా.. ఈ కార్యక్రమానికి ఉచిత ప్రవేశం కల్పించడంతో స్టేడియం లోపలికి అభిమానులు వెళ్లే క్రమంలో భారీ తొక్కిసలాట జరిగింది. స్టేడియం సామర్థ్యం 35వేలు కాగా.. సుమారు 2 నుంచి 3లక్షల మంది అభిమానులు విచ్చేసినట్లు సమాచారం. దీంతో త్రొక్కిసలాట జరిగిన సుమారు 11మంది మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ.. విజయోత్సవ వేడుకకు ఇంత పెద్ద సంఖ్యలో జనం వస్తారని ఊహించలేదని, 'విక్టరీ పరేడ్'లో త్రొక్కిసలాట జరగడం కొందరు మృతిచెందడం దురదృష్టకరమని అన్నారు. దీంతో ఈ కార్యక్రమాన్ని అర్ధాంతరంగా వాయిదా వస్తున్నట్లు ఆర్సీబీ ఫ్రాంచైజీ మరో ప్రకటనలో వెల్లడించింది.

అభిమానులు చనిపోవడం దురదృష్టకరం: బిసిసిఐ


'విక్టరీ పరేడ్' సందర్భంగా అభిమానులు మరణించడంపై బిసిసిఐ సెక్రటరీ దేవజిత్ సైకియా విచారం వ్యక్తం చేశాడు. విజయోత్సవ యాత్రను పక్కాగా నిర్వహించాల్సిందని అభిప్రాయపడ్డాడు. 'ఫ్యాన్స్ తమ అభిమాన క్రికెటర్లను పిచ్చిగా ఆరాధిస్తారు. అందుకే.. ఇలాంటి విక్టరీ పరేడ్‌లు జరిపే సమయంలో నిర్వాహకులు ప్రణాళికాబద్ధంగా ఉండాలి. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా..' అని సైకియా తెలిపాడు.

సెమీస్‌కు అల్కరాజ్, సిన్నర్

- నేడు మహిళల సింగిల్స్ సెమీఫైనల్స్



స్వైటెక్ x సబలెంక



బోయ్‌సన్ x కోకా గాఫ్

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ సెమీఫైనల్లోకి స్పెయిన్ యువ సంచలనం, డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్‌తోపాటు, టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్ సెమీస్‌కు చేరారు. అలాగే అమెరికా సంచలన క్రీడాకారిణి కోకా గాఫ్ సెమీఫైనల్లోకి ప్రవేశించారు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో 2వ సీడ్ వరుససెట్లలో 12వ సీడ్, అమెరికాకు చెందిన టామీ పాల్‌ను చిత్తుచేశారు. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ 6-0, 6-1, 6-4తో టామీ పాల్‌పై విజయం సాధించాడు. మరో పోటీలో సిన్నర్ 6-1, 7-5, 6-0తో కజకిస్తాన్‌కు చెందిన అన్‌సీడెడ్ బబ్లిక్‌ను చిత్తుచేశాడు. శుక్రవారం జరిగే సెమీఫైనల్లో అల్కరాజ్ 8వ సీడ్, ఇటలీకి చెందిన మసెట్టితో తలపడనున్నాడు. ఇక మహిళల సింగిల్స్‌లో 2వ సీడ్, అమెరికాకు చెందిన కోకా గాఫ్ మూడు సెట్ల హోరాహోరీ పోరులో సహచర క్రీడాకారిణి మాడీసన్ కీస్‌పై విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన ఈ పోటీలో గాఫ్ 6-7(6-8), 6-4, 6-1తో కీస్‌ను చిత్తుచేసింది. టాప్‌సీడ్ జెన్నిక్ సిన్నర్(ఇటలీ), కజకిస్తాన్‌కు చెందిన బబ్లిక్, జర్మనీకి చెందిన 3వ సీడ్ జ్వెరేవ్, 6వ సీడ్ నొవాక్ జకోవిచ్‌ల మధ్య ఇతర క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

థాయ్‌లాండ్‌తో భారత్ తొలిపోరు

- చైనా వేదికగా మహిళల హాకీ ఆసియా కప్
- ట్రోఫీ విజేతకు ప్రపంచకప్ బెర్తు



హాంగ్జౌ: ఆసియా కప్ మహిళల హాకీ టోర్నమెంట్ షెడ్యూల్ విడుదలైంది. చైనాలోని హాంగ్జౌ వేదికగా సెప్టెంబర్ 5 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. 10 రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. గ్రూప్-బిలో ఉన్న భారత మహిళల హాకీ జట్టు తన తొలి లీగ్ మ్యాచ్‌ను థాయ్‌లాండ్‌తో తలపడనున్నట్లు హాకీ ఇండియా(హెచ్ఐ) బుధవారం వెల్లడించింది. గత ఎడిషన్‌లో కాంస్యం సాధించిన టీమిండియా ఈసారి స్వర్ణ పతకంపై గురి పెట్టింది. ఈ టోర్నీ విజేత 2026 మహిళల ఎఫ్ఐహెచ్ ప్రపంచకప్ నేరుగా అర్హత సాధించనుంది. ఈ టోర్నీలో ఆడే 8జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. పూల్-ఏలో చైనా, కొరియా, మలేషియా, చైనీస్ తైపీ ఉండగా.. పూల్-బిలో భారత్, జపాన్, సింగపూర్, థాయ్‌లాండ్ జట్లు ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో భారత జట్టు థాయ్‌లాండ్‌తో సెప్టెంబర్ 5న తలపడనుండగా.. 6న డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్, 8న సింగపూర్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టోర్నీకి భారతజట్టు కెప్టెన్‌గా సలీమా టెటే ఎంపికైన విషయం తెలిసిందే. 2017లో చివరిసారిగా భారత జట్టు ఆసియా కప్ విజేతగా నిలిచింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68